జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 28 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## బీసీలకు ఉచిత సివిల్స్ కోచింగ్

ఎస్సీ, ఎస్టీలకూ అవకాశం

బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో 14 నుంచి ఉచిత శిక్షణతో పాటు వసతి

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి**

బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించాలన్న లక్ష్యంతో, బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వచ్చే నెల 14వ తేదీ నుంచి ఉచిత సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ అందజేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉచిత సివిల్ సర్వీసెస్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ కోసం తీసుకుంటున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, బీసీ బిడ్డల ఉన్నత స్థానాల్లో నిలవాలన్నదే సీఎం చంద్రబాబు - మిగతా3లో



### ప్రపంచానికే ఆదర్శం మన యువత

- వారి వల్లే స్టార్టప్ విప్లవం సాధ్యమైంది: ప్రధాని మోదీ
- భారత జెన్-జెడ్ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- వారి ఆత్మవిశ్వాసం ప్రపంచానికే ఆదర్శమన్న ప్రధాని
- అంతరిక్ష రంగంలో 300కు పైగా స్టార్టప్‌ల ఏర్పాటు
- దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌లతో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- యాప్‌ల నుంచి డీప్-టెక్ వైపు యువత అడుగులు

## అమరావతిలో వెంకన్న స్వామి

తిరుమల తరహాలో అమరావతి వేంకటేశ్వరుని ఆలయం

2 దశల్లో రూ.260 కోట్లతో విస్తరణ పనులు

విస్తరణ పనులకు శంకుస్థాపన

గత ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధికి అడ్డంకులు

ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి**


రాజధాని అమరావతిలో రూ.260 కోట్లతో చేపట్టిన వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనులను రెండున్నరేళ్లలో పూర్తి చేయాలని టీటీడీని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. తిరుమల తరహాలోనే ఈ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. రాజధానిలోని వెంకటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ పనులు రెండు దశల్లో పూర్తి కానున్నాయి. మొదటి దశలో రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారం, రూ.48 కోట్లతో ఏడంతస్తుల మహా రాజగోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి, - మిగతా3లో

### ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే



- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- ఆన్‌లైన్ కంటెంట్‌కు జవాబుదారీతనం తప్పనిసరి అన్న సుప్రీంకోర్టు
- సొంత ఛానల్ ఉందని బాధ్యతారాహిత్యంగా ఉండటం సరికాదని కీలక వ్యాఖ్యలు
- యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా వివాదంపై విచారణ
- వినియోగదారుల కంటెంట్ నియంత్రణపై కేంద్రానికి ఆదేశాలు
- నిబంధనల రూపకల్పనకు నాలుగు వారాల గడువు

### సిద్ధూ, డీకేలతో మాట్లాడతాం



- “త్వరలోనే కర్ణాటకలో జరుగుతున్న వివాదానికి ముగింపు పలుకుతాం
- ఈ విషయమై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇతర నాయకులతో కలిసి సమావేశం నిర్వహిస్తాం
- ఆ మీటింగ్ కు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీ.కే శివకుమార్‌ను కూడా పిలిచి వారితో చర్చిస్తాం
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

### అంతర్గత భద్రతపై కేంద్రం దృష్టి



- 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం..
- అభివృద్ధి అంటే ప్రతి రంగంలోనూ ముందండటం..
- ఇందుకోసం దేశ అంతర్గత భద్రతను బలోపేతం చేయడంపై పోలీస్ ఉన్నతాధికారుల వార్షిక సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనుంది కేంద్రం


## శ్రీవారి సేవకులుగా వైద్య నిపుణులు

- టీటీడీపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నలుదిశలా తిరుమల ఆధ్యాత్మిక వైభవాన్ని చాటాలని సీఎం చంద్రబాబు ఆదేశం
- రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో తిరుమల తరహా విధానాలు అమలు చేయాలని సూచన
- వైద్య నిపుణులను శ్రీవారి సేవకులుగా ఆహ్వానించి సేవలు వినియోగించుకోవాలని దిశానిర్దేశం
- వైకుంఠ ఏకాదశికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని టీటీడీకి స్పష్టం
- పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ, కొత్త ఆలయాల నిర్మాణంపై ప్రత్యేక ప్రణాళిక



**అమరావతి**

ప్రపంచం నలుచెరగులా తిరుమల శ్రీవారి ఆధ్యాత్మిక వైభవాన్ని చాటేలా కార్యక్రమాలు చేపట్టాలని, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్యాత్మికత, అన్నదానం, విద్య, వైద్యానికి చిరునామాగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గురువారం సచివాలయంలో దేవాదాయశాఖ, టీటీడీపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. తిరుమల ఆలయంలో పాటిస్తున్న అత్యుత్తమ విధానాలను రాష్ట్రంలోని అన్ని ప్రధాన దేవాలయాల్లోనూ అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రసాదాల - మిగతా3లో




### ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు

- ‘ఆధార్ సామాజిక సంక్షేమ ప్రయోజనాలు అందరికీ చేరేలా చూసుకోవడానికి ఏర్పాటుచేసింది మాత్రమే.
- సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుంది
- వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారు
- ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుంది


### జగన్‌కు మంచి పేరు వస్తుందనే ఇలా చేస్తున్నారు

- ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడుతున్నాం
- చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కాలేజీలను పెట్టాలని చూస్తున్నారు
- ఐదు కాలేజీలు మా హయాంలో పూర్తయ్యాయి
- మిగతావి క్రమబద్ధంగా పనులు జరుగుతున్నాయి
- జగన్‌కు మంచి పేరు రాకూడదనే ప్రైవేటీకరణకు వెళ్తున్నారు.



**తాడేపల్లి**

ప్రజా ఆరోగ్యం కోసం వైఎస్ జగన్ ఎంతో తపించి మెడికల్ కాలేజీల తీసుకొస్తే.. వాటిని చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బొత్స నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ బృందం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం తాడేపల్లి పార్టీ కేంద్రకార్యాలయంలో బొత్స ఈ అంశంపై మాట్లాడారు. కోవిడ్ సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. జిల్లాకో మెడికల్ కాలేజీ ఉండాలనే ఆలోచనతో ముందుకు వెళ్లాం. పేదలకు మేలు జరగాలనే వైఎస్ జగన్ - మిగతా3లో



### అమెరికాలో కాల్పుల కలకలం

- ఆఫ్ఘన్ వలసదారులపై వేటు
- వైట్‌హౌస్ సమీపంలో ఇద్దరు సైనికులపై కాల్పులు
- నిందితుడు ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన రెహ్మనుల్లాగా గుర్తింపు
- ఆఫ్ఘన్ జాతీయుల వలస దరఖాస్తులను నిలిపివేస్తున్నట్టు ప్రకటన

# సిద్ధూ, డీకేలతో మాట్లాడతాం

**బెంగళూరు:** కర్ణాటక సీఎం వివాదంపై ఎట్టకేలకు కాంగ్రెస్ అధిష్ఠానం స్పందించింది. త్వరలోనే ఈ ప్రతిష్ఠంభనకు ముగింపు పలకబోతున్నట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు. త్వరలోనే పార్టీ అగ్రనేతలతో కలిసి సమావేశం నిర్వహిస్తామని ఆ మీటింగ్‌లో ఈ వివాదానికి ముగింపు పలుకుతామని ఖర్గే పేర్కొన్నారు. కర్ణాటకలో ప్రస్తుతం రాజకీయాలు వేడెక్కాయి. ముఖ్యమంత్రి పదవి కాపాడడం కోసం సిద్ధరామయ్య, ఎలాగైనా సీఎం పదవి చేపట్టాలని డీకే శివకుమార్ ఇద్దరు నేతలు భీష్మించుకు కూర్చొన్నారు. అంతేకాకుండా ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటూ ఇటీవల వ్యాఖ్యానించడంతో కేంద్రం ఆయనను సీఎం చేస్తానని హామి ఇచ్చిందని దానికోసమే అలా మాట్లాడారని అంతా అనుకున్నారు. ఈ వరుస ఘటనలతో ఆ రాష్ట్ర రాజకీయాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారాయి. అయితే తాజాగా ఆ రాష్ట్ర వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. ఆయన మాట్లాడుతూ "త్వరలోనే కర్ణాటకలో జరుగుతున్న వివాదానికి ముగింపు పలుకుతాం. ఈ



విషయమై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇతర నాయకులతో కలిసి సమావేశం నిర్వహిస్తాం. ఆ మీటింగ్ కు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీ.కే శివకుమార్‌ను కూడా పిలిచి వారితో చర్చిస్తాం" అని ఖర్గే తెలిపారు. ఇటీవల ఒక కార్యక్రమంలో శివకుమార్ మాట్లాడుతూ మాటకున్న శక్తి ప్రపంచంలోనే అత్యంత గొప్పదని, వాగ్దానం నిలబెట్టుకోవడం అనేది అతిపెద్ద చర్య అని అన్నారు. దీంతో సీఎం పదవినుద్దేశించే తాను మాట్లాడారని చర్చ జరిగింది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా 'అంతిమంగా నిర్ణయం తీసుకునేది హైకమాండ్ఈ గందరగోళానికి పూర్తి ముగింపు పలకడానికి, హైకమాండ్ నిర్ణయం తీసుకోవాలి అని అన్నారు

**పవర్ షేరింగ్ ఏంటంటే..**

2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఆ సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీ.కే శివకుమార్ చెరో రెండున్నరేళ్లు సీఎంగా ఉండనున్నట్లు అధిష్ఠానం నిర్ణయించిందని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో ఈ నెల 20 తారీఖుతో రెండున్నరేళ్ల కాలం ముగిసింది. దీంతో సీఎం మార్పు వ్యవహారం మళ్లీ తెరమీదకొచ్చింది.

# ప్రపంచానికే ఆదర్శం మన యువత

భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-%×%'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు.

దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు



ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# అంతర్గత భద్రతపై కేంద్రం దృష్టి


**న్యూఢిల్లీ :** ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ లక్ష్యం వికసిత భారత్.. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడం.. అభివృద్ధి అంటే ప్రతి రంగంలోనూ ముందడటం..అందులో కీలకమైన దేశ అంతర్గత భద్రతపై దృష్టి సారించింది కేంద్రం.. ఇందుకోసం దేశ అంతర్గత భద్రతను బలోపేతం చేయడం పై పోలీస్ ఉన్నతాధికారుల వార్షిక సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోనుంది కేంద్రం. నవంబర్ 28- 30 మూడు రోజులపాటు రాయ్ పూర్ లో 60వ అఖిల భారత డీజీపీ-ఐజీపీల అత్యున్నత భద్రతా అధికారుల సమావేశాలు వేదిక కానున్నాయి. ఐఐఎం నయా రాయ్‌పూర్ క్యాంపస్‌లో జరగనున్న సమావేశాలలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ వివిధ రాష్ట్రాల పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొంటారు. వికసిత భారత్ ? భద్రతా ప్రమాణాలు థీమ్ తో జరగనున్న అఖిల భారత డీజీపీ-ఐజీపీ సమావేశాల్లో పోలీసింగ్ సవాళ్లను పరిష్కరించడంలో సాధించిన పురోగతి పై సమీక్ష జరగనుంది..సురక్షిత భారత్ నిర్మాణం కోసం భవిష్యత్తు లక్ష్యాలపై రోడ్‌మ్యాప్‌ను రూపొందించనున్నారు. వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాద నిరోధం, విపత్తు నిర్వహణ, మహిళల భద్రత, పోలీసింగ్‌లో ఫోరెన్సిక్ సైన్స్, ౦ఎ వాడకం పై చర్చలు జరగనున్నాయిఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో జరిగే 60వ అఖిల భారత డైరెక్టర్ జనరల్స్/ఇన్‌స్పెక్టర్ జనరల్స్ ఆఫ్ పోలీస్ సమావేశంలో పాల్గొననున్నారు ప్రధాని మోదీ..నవంబర్ 28 నుండి 30 వరకు మూడు రోజుల పాటు జరిగే సమావేశంలో ఇప్పటివరకు ఎదురవుతున్న కీలకమైన పోలీసింగ్ సవాళ్లను పరిష్కరించడంలో సాధించిన పురోగతిని సమీక్షిస్తారు.. వికసిత భారత్ జాతీయ దృక్పథానికి అనుగుణంగా సురక్షిత భారత్ ను నిర్మించడానికి భవిష్యత్తును



దృష్టిలో ఉంచుకుని ఒక రోడ్‌మ్యాప్‌ను రూపొందించడం లక్ష్యంగా ఈ సమావేశాలు జరుగుతున్నాయి..వికసిత భారత్ ? భద్రతా ప్రమాణాలు అనే ప్రధాన ఇతివృత్తంతో జరిగే ఈ సమావేశంలో, వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాద నిరోధం, విపత్తు నిర్వహణ, మహిళల భద్రత, పోలీసింగ్‌లో ఫోరెన్సిక్ సైన్స్, కృత్రిమ మేధస్సు వాడకం వంటి కీలక భద్రతా అంశాలపై వివరణాత్మక చర్చలు విధినిర్వహణలో విశిష్ట సేవలందించిన పోలీసులకు రాష్ట్రపతి పోలీసు పతకాలను ప్రధానమంత్రి అందజేస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న సీనియర్ పోలీసు అధికారులు.. భద్రతా నిర్వాహకులు విస్తృత శ్రేణి జాతీయ భద్రతా సమస్యలపై బహిరంగ, అర్థవంతమైన చర్చల్లో పాల్గొనడానికి ఈ సమావేశం ఒక కీలకమైన ఇంటరాక్టివ్ వేదికను అందిస్తుంది. నేరాలను పరిష్కరించడంలో, శాంతిభద్రతలను కాపాడుకోవడంలో, అంతర్గత భద్రతా ముప్పులకు ప్రతిస్పందించడంలో వృత్తిపరమైన పద్ధతులను రూపొందించడం, పరస్పర సహకారం అందించుకోవడంతో పాటు, పోలీసు దళాలు ఎదుర్కొంటున్న సమస్యలు,కార్యాచరణ, మౌలిక సదుపాయాలు సంక్షేమ సంబంధిత సవాళ్ల పై ఈ సమావేశాల్లో చర్చలు జరగనున్నాయి.2014 నుండి, ప్రధానమంత్రి మార్గదర్శకత్వంలో పోలీసు ఉన్నతాధికారుల సమావేశం యొక్క ఫార్మాట్ నిరంతరం అప్‌గ్రేడ్ చేయబడుతుంది.., అందులో భాగంగా దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాలలో అఖిల భారత డీజీపీ-ఐజీపీల వార్షిక సమావేశాలు జరుగుతున్నాయి.ఈ సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటూ దేశ అంతర్గత భద్రతను ముమ్మరం చేస్తున్నాయి గతంలో గౌహతి (అస్సాం), రాన్ ఆఫ్ కచ్ (గుజరాత్), హైదరాబాద్ (తెలంగాణ), టెకన్‌పూర్ (గ్వాలియర్, మధ్యప్రదేశ్), స్టాట్యూ ఆఫ్ యూనిటీ (కెవాడియా, గుజరాత్), పూణే (మహారాష్ట్ర), లక్నో (ఉత్తరప్రదేశ్), న్యూఢిల్లీ, జైపూర్ (రాజస్థాన్) , భువనేశ్వర్ (ఒడిశా)లలో డిజిపి, ఐజిపి సమావేశాలు జరిగాయి? ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈ సంవత్సరం 60వ ఆఉబఖ/ఎఉబఖ సమావేశం ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జరగనుందిప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ వార్షిక సమావేశాల్లో నిరంతరం ఆసక్తి కనబరుస్తూ, అర్థవంతమైన చర్చలను ప్రోత్సహిస్తూ, పోలీసింగ్ పై కొత్త ఆలోచనలు వెలువడే వాతావరణాన్ని పెంపొందిస్తున్నారు? అంతర్గత భద్రత విధాన విషయాలపై ప్రధానమంత్రితో కొందరు పోలీసులు నేరుగా తమ దృక్పథాలను, అభిప్రాయాలను పంచుకునే అవకాశం ఉంటుంది..మూడు రోజులపాటు జరిగే సమావేశంలో కేంద్ర హోం మంత్రి, జాతీయ భద్రతా సలహాదారు, సహాయ మంత్రులు (హోం వ్యవహారాలు), రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల డీజీపీలు, కేంద్ర పోలీసు సంస్థల అధిపతులు పాల్గొంటారు. రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల హోం శాఖ అధిపతులు , ఆఎఉ, ూఖ హోదాల్లోని కొంతమంది ఎంపిక చేసిన అత్యాధునిక స్థాయి పోలీసు అధికారులు కూడా ఈ సంవత్సరం సమావేశంలో ప్రత్యక్షంగా పాల్గొంటారు

# అమెరికాలో కాల్పుల కలకలం

వాషింగ్టన్ డీసీలో వైట్‌హౌస్‌కు అత్యంత సమీపంలో జరిగిన కాల్పుల ఘటన తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటన నేపథ్యం లో అమెరికా ప్రభుత్వం ఆఫ్ఘనిస్థాన్ జాతీయులకు సంబంధిం చి కీలక నిర్ణయం తీసుకుంది. ఆ దేశ పౌరుల వలస దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను తక్షణమే నిరవధికంగా నిలిపివేస్తు న్నట్టు ప్రకటించింది. రెహ్మానుల్లా లకన్‌వాల్ అనే 29 ఏళ్ల ఆఫ్ఘన్ జాతీయుడు ఇద్దరు నేషనల్ గార్డ్ సైనికులపై బుధవా రం కాల్పులకు తెగబడ్డాడు. ఈ దాడిలో ఇద్దరు సైనికులు గాయపడ్డారు. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, నింది తుడిపై కాల్పులు జరిపి అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) స్పందిస్తూ భద్రతాపరమైన అంశాలను సమీక్షించే వరకు ఆఫ్ఘన్ జాతీయుల వలస దరఖాస్తులన్నింటినీ నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. అమెరికా ప్రజల భద్రతే తమకు ముఖ్యమని తేల్చి చెప్పింది. హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ



నోయెమ్ మాట్లాడుతూ నిందితుడు బైడెన్ ప్రభుత్వ హయాంలో 2021 సెప్టెంబర్ 8న 'ఆపరేషన్ అలైస్ వెల్కమ్' కింద అమెరికాలోకి ప్రవేశించాడని తెలిపారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ దాడిని తీవ్రంగా ఖండించారు. థ్యాంక్స్‌గివింగ్ పండుగకు ముందు జరిగిన ఈ దాడి ఒక రాక్షస చర్య అని పేర్కొన్నారు. ఇది తమ దేశంపై, మానవత్వంపై జరిగిన నేరమని వ్యాఖ్యానించారు. ఆఫ్ఘనిస్థాన్‌ను 'భూమిపై ఉన్న నరకం'గా పేర్కొన్నారు.

## దివ్యాంగులకూ..
## ఎస్సీ/ఎస్టీ లాంటి కఠిన చట్టం అవసరమే!

ఇంటర్నెట్ డెస్క్: దివ్యాంగులను కించపరిచే వారిపై చర్యలు తీసుకునేందుకు వీలుగా ఎస్సీ/ఎస్టీ చట్టం లాంటి కఠినమైన చట్టాలు అవసరమని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ దిశగా ఆలోచన చేయాలని కేంద్రానికి సూచించింది. యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించి పిటిషన్ల విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. కండరాల క్షీణత సమస్యపై అవగాహన కల్పిస్తూ బాధితులతో కలిసి ఓ ప్రదర్శన నిర్వహించాలని ఈ సందర్భంగా సమయ్ రైనాకు సుప్రీం కోర్టు సూచించింది.

ఓ ఆన్‌లైన్ షోలో వెన్నెముక కండరాల క్షీణత (ఎస్ఎంఏ)తో బాధపడుతున్న ఓ చిన్నారికి అవసరమైన ఔషధాల గురించి ప్రస్తావిస్తూ వారిని కించపరిచే విధంగా సమయ్ రైనా మాట్లాడాడు. ఈ షోలో పాల్గొన్న వారిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ అరుదైన వ్యాధిపై పోరాడుతున్న స్వచ్ఛంద సంస్థ సుప్రీం కోర్టును ఆశ్రయించింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన న్యాయస్థానం.. ఆ షోలో పాల్గొన్న వారు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆదేశించింది. ఈ మేరకు సమయ్ రైనా క్షమాపణలు చెప్పాడు. రణ్‌వీర్ అలహాబాదియా, సమయ్ రైనాలకు సంబంధించిన పిటిషన్లను సుప్రీం కోర్టు నేడు విచారించింది. బాధితుల తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది అపరాజితా సింగ్.. కమెడియన్ వ్యాఖ్యలు చిన్నారులను కించపరిచేలా ఉన్నాయని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వారు ఎంతో ప్రతిభావంతులని, ఇలాంటి వ్యాఖ్యలు క్రౌడ్ ఫండింగ్‌కు ఇబ్బందిగా మారుతాయన్నారు. వీటితో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఏకీభవించింది. దివ్యాంగులపై ఎవరైనా కించపరిచే వ్యాఖ్యలు చేస్తే.. ఎస్సీ/ఎస్టీ చట్టం మాదిరిగా కఠిన చట్టాన్ని తీసుకువచ్చే విషయంపై ఎందుకు ఆలోచించరు? అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీం ధర్మాసనం అడిగింది. దివ్యాంగులకు రక్షణ కల్పించేందుకు కఠిన చట్టాలు తీసుకువచ్చే విషయంపై ఆలోచించాలని సూచించింది. వారికి కావాల్సింది గౌరవ, మర్యాదలని.. వారి విజయాలను చాటిచెప్పేందుకు మీ వేదికను (ఆన్‌లైన్ షో) ఉపయోగించాలని యూట్యూబర్‌లకు సూచించింది. ఈ షోలకు దివ్యాంగులను కూడా ఆహ్వానించి, వాటితో వచ్చే నిధులను బాధితుల చికిత్సకు అందజేయాలని ఆదేశించింది.

## ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే



సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్‌కు ఎవరో ఒకరు తప్పనిసరిగా బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సొంతంగా ఛానల్ ప్రారంభించి నంత మాత్రాన ఎవరికీ జవాబుదారీగా ఉండననుకోవడం సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయ పడింది. ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియాకు సంబంధిం చిన ఓ వివాదంపై గురువారం విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంపై అభ్యం తరకర ప్రశ్నలు అడిగిన ఘటనలో రణ్‌వీర్ వివాదాస్పదుడయ్యారు. ఈ కేసు విచారణకు రాగా, ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. "అసభ్యకరమైన కంటెంట్ అప్‌లోడ్ చేస్తే అది వైరల్ అవుతుంది, లక్షల మంది చూస్తారు. దీన్ని ఎలా నియంత్రిస్తారు? దేశ వ్యతిరేక కంటెంట్ పెట్టినప్పుడు దానికి సదరు క్రియేటర్ బాధ్యత వహిస్తారా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశం కాదని, యూజర్లు సృష్టించే కంటెంట్‌లోని లోపాలను ఇది ఎత్తిచూపుతోందని అన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను వక్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం, ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పటికీ ఇలాంటివి ఎందుకు జరుగుతున్నాయని కేంద్రాన్ని నిలదీసింది. సోషల్ మీడియాలో వినియోగదారులు సృష్టించే కంటెంట్‌ను నియంత్రించేందుకు సరైన నిబంధనలు రూపొందించాలని ఆదేశించింది. ఇందుకు కేంద్రానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది.

## ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు




చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపాదించడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా పౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే.. వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా? అని ప్రశ్నించింది. ఓటర్ల జాబితాలకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో 'సర్' కసరత్తుపై ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా పౌరసత్వానికి ఆధార్ ప్రూఫ్ కాదని స్పష్టం చేసింది. 'ఆధార్ సామాజిక సంక్షేమ ప్రయోజనాలు అందరికీ చేరేలా చూసుకోవడానికి ఏర్పాటుచేసింది మాత్రమే. రేషన్ కోసం ఆధార్ పొందిన వ్యక్తిని.. ఓటర్‌ను చేయాలా? విదేశాలకు చెందినవారు ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే.. వారికి కూడా ఓటు హక్కు కల్పించాలా?' అని ధర్మాసనం ప్రశ్నించింది. ఓటరు నమోదు ఫారం-6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధరించుకునే అధికారం ఈసీకి ఉందని తేల్చి చెప్పింది.

'సర్'ను గతంలో నిర్వహించలేదని ఇప్పుడు వద్దనడం సరికాదు

కొంతమంది పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందన్నారు. వారిలో అనేకమంది నిరక్షరాస్యులు ఉన్నారన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇక, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఈసీని కోరింది.

# శ్రీవారి సేవకులుగా వైద్య నిపుణులు

-మొదటిపేజీ తరువాయి

తయారీ, క్యూలైన్ల నిర్వహణ వంటి అంశాల్లో తిరుమల ప్రమాణాలను అనుసరించాలని సూచించారు. ప్రసాదాల తయారీకి సేంద్రియ ఉత్పత్తులను మాత్రమే వినియోగించాలని, భక్తుల నిర్వహణలో ఆధునిక సాంకేతికతను వాడుకోవాలని ఆదేశించారు. భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యం కావాలని, టీటీడీ భక్తుల పోర్టల్‌ను ఆర్టీజీఎస్‌తో అనుసంధానించాలని దిశానిర్దేశం చేశారు.

టీటీడీ ఆసుపత్రులు ఆదర్శంగా నిలవాలి తిరుపతిలోని స్విమ్స్, రుయా, బర్డ్ ఆస్పత్రులను అనుసంధానం చేసి, వాటిని ఒక మోడల్‌గా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పుట్టపర్తి శ్రీ సత్యసాయి ఆస్పత్రుల తరహాలో అత్యుత్తమ నిర్వహణ ప్రమాణాలతో వీటిని తీర్చిదిద్దాలని సూచించారు. దేశంలోని ప్రముఖ వైద్య నిపుణులను 'శ్రీవారి సేవకులు'గా ఆహ్వానించి, వారి సేవలను ఈ ఆసుపత్రుల ద్వారా భక్తులకు, ప్రజలకు అందించేలా అవకాశం కల్పించాలన్నారు. మందులను నేరుగా తయారీదారుల నుంచే కొనుగోలు చేయాలని, అత్యవసర సమయాల్లో క్యూలైన్లలోని భక్తులను తక్షణమే ఆసుపత్రులకు తరలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలలో దశలవారీగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. భక్తులకు సులభంగా సమాచారం అందించేందుకు అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ పరిధిలోకి తీసుకురావాలని ఆదేశించారు.

**వైకుంఠ ఏకాదశికి పటిష్ట ఏర్పాట్లు**

రాబోయే వైకుంఠ ఏకాదశికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సీఎం టీటీడీ అధికారులను ఆదేశించారు. భక్తులు అన్ని భాషల్లోనూ దర్శనానికి రిజిస్ట్రేషన్ చేసుకునే సౌలభ్యం కల్పించాలని, వీలైనంత ఎక్కువ మంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. టీటీడీ ఆధ్వర్యంలోని అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదానం జరిగేలా చూడాలన్నారు. తిరుమల కొండలపై జీవవైవిధ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, దివ్య ఔషధవనం ఏర్పాటుతో పాటు వివిధ రకాల పుష్పజాతుల మొక్కలను నాటాలని పేర్కొన్నారు.



**ఆలయాల నిర్మాణం, జీర్ణోద్ధరణపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా నిర్మించ తలపెట్టిన 5,000 దేవాలయాల డిజైన్లను మార్చి, వాటిలో ఆధ్యాత్మికత, ప్రశాంతత ఉట్టిపడేలా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నిర్మాణాలను టీటీడీ పాలకమండలి సభ్యులతో కూడిన కమిటీ పర్యవేక్షించాలని సూచించారు. కొత్త ఆలయాలతో పాటు రాష్ట్రంలోని పురాతన దేవాలయాల జీర్ణోద్ధరణకు పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ప్రస్తుతం దేశంలోని వివిధ ప్రాంతాల్లో టీటీడీ ఆలయాల నిర్మాణం జరుగుతోందని అధికారులు సీఎంకు వివరించారు. అసోంలో టీటీడీ ఆలయ నిర్మాణానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి 10 ఎకరాలు కేటాయించారని తెలుపగా, మరింత స్థలం కోసం తాను స్వయంగా మాట్లాడతానని సీఎం బదులిచ్చారు. దేశ, విదేశాల్లో నిర్మించే ప్రతి ఆలయం తిరుమల ప్రధాన ఆలయంతో అనుసంధానమై ఉండాలన్నారు. శ్రీవారి ఆస్తులు, ధనానికి పూర్తి జవాబుదారీతనం ఉండాలని, ఎక్కడా దుర్వినియోగానికి తావివ్వకుండా పారదర్శకంగా వ్యవహరించాలని గట్టిగా సూచించారు. ఒంటిమిట్ట రామాలయానికి భక్తుల సంఖ్య పెరిగేలా విస్తృత ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. సామాన్య భక్తులకు దర్శన సమయం తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం నిమిషానికి 8 మంది దర్శనం చేసుకుంటున్నారని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దర్శన టికెట్, కాటేజీ బుకింగ్‌ను ఒకేసారి అందించడం ద్వారా దళారుల బెడదను అరికట్టామన్నారు. లడ్డూ నాణ్యత పెంచడంతో పాటు అన్నప్రసాదంలో వడ కూడా అందిస్తున్నామని, వంటశాలను ఆటోమేషన్ చేసి రోజుకు 2.75 లక్షల మందికి అన్నప్రసాదం అందించేలా ప్రణాళిక చేస్తున్నామని వివరించారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జేఈవో వెంకయ్య చౌదరి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# పవన్ ఎందుకీ మౌనం

**కడప :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గత ఎన్నికలకు ముందు అధికారంలో లేరు. అప్పుడు వైసీపీ అధికారంలో ఉంది. అందుకే ఏ రకమైన విమర్శలు చేయడానికైనా ఎన్నికల సమయంలో వీలవుతుంది. కానీ వచ్చే ఎన్నికల నాటికి పవన్ చేతిలో ఉన్న పవర్ అస్త్ర మాత్రం పవర్ అయిపోయిందనే చెప్పాలి. ఇప్పుడు జగన్ ను విమర్శిస్తే కుదరదు. కేవలం కూటమి ప్రభుత్వంలో తాము చేసిన అభివృద్ధి, సంక్షేమం గురించే చెప్పుకుని ప్రజల ముందుకు వెళ్లాలి. అతి అంత సులువు కాదు. ఎప్పుడైనా నెగిటివ్ వ్యాఖ్యలకు ఉన్న పాజిటివిటీ ప్రజల్లో పాజిటివ్ కామెంట్స్ కు ఉండదు. ఇది గత కొన్ని దశాబ్దాలుగా రాజకీయాలను చూస్తున్న వారికి ఎవరికైనా ఇలాగే అర్థమవుతుందిఅందుకే పవన్ కొత్త అస్త్రాన్ని అందుకోవాల్సి ఉంటుంది. ఒకవైపు జనసేన క్యాడర్ తో పాటు కాపు సామాజికవర్గం కూడా పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారు. ఆ విషయంలో మాత్రం పవన్ కళ్యాణ్ స్పష్టత ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఎందుకంటే ఇప్పటికే పలు మార్లు పవన్ కళ్యాణ్ పదిహేనేళ్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటారని ప్రకటించారు. దీంతో ఆ అస్త్రం కూడా పవన్ చేతులో లేదు. ఇక కూటమి ప్రభుత్వం రెండోసారి ఎన్నికైతే అభివృద్ధి కొనసాగుతుందని చెప్పి ముందుకు వెళ్లాల్సి ఉంటుంది. అది చప్పగా ఉంటుంది. తప్పించి ప్రజలకు రుచించదు. జగన్ ను విమర్శించినా, వైసీపీ పాలనలో లోపాలను ఎత్తి చూపినా అవుట్ డేటెడ్ అవుతాయి. అందులోనూ విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలోనూ చివరకు రాజధాని అమరావతి రైతుల అవస్థల విషయంలోనూ పవన్ కళ్యాణ్ మౌనంగా ఉండటం కొంత ఇబ్బందికరంగా మారనుంది. ఇక ఆయన నిజాయితీపరుడైనా సొంత పార్టీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడటంతో పాటు టీడీపీ అనుకూల మీడియాలోనూ వ్యతిరేక వార్తలు వస్తుండటంతో ఇప్పుడు పవన్ కళ్యాణ్ జనం వద్దకు వెళ్లాలంటే ఏం చేయాలన్న దానిపై కొంత తర్జనభర్జన పడుతున్నారు. అయితే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో అనేక విషయాలు కలసి వస్తాయని నమ్ముతున్నారు. అన్నీ కలసి వచ్చి తమను రెండోసారి అధికారంలోకి తెస్తాయని భావిస్తున్నారు. మరి జరుగుతుందన్నది చూడాలి.

**రైతుల కోసం వ్యూహం**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాధ్యతగా వ్యవహరిస్తారు. మాట్లాడేటప్పుడు కూడా జాగ్రత్తగా ఉంటారు. తాను కూటమిలో కీలక భాగస్వామి అని.. తన మాటే చెల్లుబాటు అవుతుందని ఎన్నడూ చెప్పరు. అయితే ఈ విషయంలో




జనసైనికులు భిన్నంగా ఉంటారు. తమ నేత వల్లే కూటమి అధికారంలోకి వచ్చిందని మాట్లాడుతుంటారు. అయితే ఆ మాటలు కూటమికి ఇబ్బందికరం అని పవన్ కళ్యాణ్ కు తెలుసు. అందుకే అటువంటి వ్యాఖ్యలకు దూరంగా ఉంటారు పవన్ కళ్యాణ్. తాజాగా కోనసీమలో కొబ్బరి రైతుల సమస్యలను స్వయంగా పరిశీలించారు పవన్ కళ్యాణ్. అక్కడ ఉప్పు నీటితో కొబ్బరి పంటకు నష్టం జరుగుతుందని తెలిసి పరామర్శకు వెళ్లారు. ఇలా వెళ్లే క్రమంలో చాలా బాధ్యతగా మాట్లాడారు. తాను ఇప్పటికిప్పుడు సమస్యను పరిష్కరించే ముఖ్యమంత్రి హోదాలో లేనన్న విషయాన్ని గుర్తు చేసి.. సీఎం చంద్రబాబుతో చర్చించి మంచి నిర్ణయం తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు.వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు వ్యవస్థలను వెంటాడుతున్నాయని పవన్ కళ్యాణ్ ఆవేదనతో ఉన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలకు డబ్బులు ఇస్తే చాలదని.. వారు పడుతున్న సమస్యలకు పరిష్కార మార్గం చూపించాల్సిన అవసరం ప్రభుత్వం పై ఉందని అభిప్రాయపడ్డారు. తద్వారా గత ప్రభుత్వం కేవలం సంక్షేమ పథకాలను అమలు చేసి పాలనను గాలికి వదిలేసిందని విమర్శించారు. అయితే కూటమి ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి చేసిన విషయాన్ని కూడా గుర్తు చేశారు. తద్వారా గత ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపే ప్రయత్నం చేశారు పవన్ కళ్యాణ్. ఈ క్రమంలో వెంటనే తాను పరిష్కార మార్గం చూపించే ప్రయత్నం చేస్తానని అతిగా హామీ కూడా ఇవ్వలేదు.అయితే తాను సీఎం హోదాలో లేనని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించిన క్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రంగంలోకి దిగింది. పవన్ కళ్యాణ్ సీఎం పదవి ఆశిస్తున్నారని ప్రచారం చేస్తోంది. వాస్తవానికి గత ప్రభుత్వం కోనసీమ కొబ్బరి రైతుల సమస్యలను పట్టించుకోలేదన్నది పవన్ ఆవేదన. సీఎం చంద్రబాబుతో చర్చించి ఆ సమస్యకు పరిష్కారం మార్గం చూపుతానని చెప్పే క్రమంలో బాధ్యతగా మాట్లాడారు పవన్ కళ్యాణ్. అయితే పవన్ కళ్యాణ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై చేసిన విమర్శలు మరిచి.. ఎంత మాత్రం తాను సీఎం పదవిలో లేనని చెప్పిన మాటను హైలెట్ చేస్తోంది. అయితే కూటమి మరో 15 సంవత్సరాల పాటు కొనసాగుతుందని పవన్ చెప్పిన మాటను ఆయన అక్షరాల పాటిస్తున్నారు. మొన్న ఆ మధ్యన ఉమ్మడి చిత్తూరు జిల్లాకు వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలకు సంబంధించిన ఫోటోలు కూడా తీశారు. ఇప్పుడు గత ప్రభుత్వ వైఫల్యాలను అధిగమించే క్రమంలో.. సీఎం చంద్రబాబుతో చర్చించి పరిష్కార మార్గం చూపుతామని చెప్పారు. మొత్తానికైతే పవన్ కళ్యాణ్ చాలా బాధ్యతతో మెలుగుతున్నారు.

# జగనన్న ప్రభల తీర్థానికి గుర్తింపు

**కాకినాడ :** ఆంధ్రప్రదేశ్‌లో జరిగే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సమ్మతి తెలిపారని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం సంక్రాంతి పర్వదినాల్లో.. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని నిర్వహిస్తారు. 450 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ ఉత్సవానికి రాష్ట్ర పండుగగా ప్రకటిస్తే.. కోనసీమ ప్రాంత ఆధ్యాత్మిక, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుంది. ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగలలో జగ్గన్నతోట ప్రభల తీర్థానికి ప్రత్యేక స్థానం ఉంది. వందల ఏళ్లుగా తెలుగు సంస్కృతికి చిహ్నంగా ఈ పండుగ నిలుస్తోంది. అయితే జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించేందుకు సీఎం చంద్రబాబు సమ్మతించారని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ మేరకు మలికిపురం గ్రామానికి వచ్చిన ఆయనకు స్థానికులు వినతిపత్రం అందించారు.స్థానికుల వినతిపై స్పందించిన మంత్రి దుర్గేష్.. లక్షల మంది భక్తుల కోలాహలం మధ్య ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహించే ఈ ప్రభల తీర్థానికి 450 సంవత్సరాల ఘనచరిత్ర ఉందని గుర్తుచేశారు. ఈ విషయంపై ఇప్పటికే ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో పాటు సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ పొడపాటి తేజస్వి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. దీనికి సీఎం చంద్రబాబు కూడా సమ్మతి తెలిపారన్నారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మొసలపల్లి గ్రామంలో ఏటా సంక్రాంతి పర్వదినాల్లో.. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని నిర్వహిస్తారు. పంట కాలువల సవ్వడి నడుమ సంక్రాంతి కనుమ రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. దాదాపు 450 ఏళ్లు చరిత్ర కలిగిన ఈ ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా గుర్తించాలని ప్రజలు ఎప్పటినుంచో ఆకాంక్షిస్తున్నారు. దేశం మొత్తంలో.. ఏకాదశరుద్రులు ఒకేచోట కొలువు తీరేది జగ్గన్నతోట ప్రభల ఉత్సవంలోనే. రాష్ట్రంలో అత్యంత ఎత్తయిన ప్రభలు అంబాజీపేట మండలంలోనే తయారు చేస్తారు.ఈ జగ్గన్నతోట ప్రభల ఉత్సవం విశిష్టత గురించి గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ సభ్యులు రాసిన లేఖల ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ తెలుసుకున్నారు. అనంతరం ప్రధాని 2020లో తన సందేశాన్ని పంపించారు. 2023లో ఢిల్లీలో నిర్వహించిన గణతంత్ర వేడుకలో జగ్గన్నతోట ప్రభల తీర్థం శకటాన్ని ప్రదర్శించారు. ఈ ప్రభల గురించి ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించడం విశేషం. ఈ ఏడాది పర్యాటకశాఖ ఈవెంట్స్-ఫెస్టివల్ వెబ్‌సైట్‌లో ఈ ఉత్సవం చోటు దక్కించుకోవడం గమనార్హం. అంతేకాకుండా పదోతరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో.. జగ్గన్నతోట ప్రభల తీర్థం ప్రాధాన్యత, ప్రాచుర్యాన్ని వివరించారు.జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్రపండుగగా గుర్తిస్తే.. కోనసీమ ప్రాంతం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. దేశవ్యాప్తంగా విశిష్ట గుర్తింపు దక్కుతుంది. పర్యాటకులు కూడా ఎక్కువ సంఖ్యలో రావడానికి ఆస్కారం ఏర్పడుతుంది. ఇక రాష్ట్ర పండుగగా గుర్తిస్తే.. ఈ ఉత్సవం మరింత వైభవంగా జరపడానికి.. ఉత్సవానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు. అంతేకాకుండా పదకొండు గ్రామాల్లో కొలువుదీరిన ఏకాదశ రుద్రుల ఆలయాలు మరింత అభివృద్ధి చెందుతాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు.. ఆలయాల వద్ద ప్రధానంగా తాగునీరు, వైద్యశిబిరాలు, పారిశుద్ధ్యం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయొచ్చు.

## అమరావతిలో వెంకన్న స్వామి

-మొదటిపేజీ తరువాయి

కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మిస్తారు. రూ.120 కోట్లతో రెండోదశలో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్ రోడ్లు, అన్నదాన కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు-సిబ్బందికి క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలనా భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ సౌకర్యాలు కల్పిస్తారు. 'దేవతల రాజధాని అమరావతే.. మనకూ రాజధానిగా ఉంటుంది. కలియుగ దైవం వేంకటేశ్వరుని ఆశీస్సులతో 2019లో అమరావతిలో వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించాం. కృష్ణానది ఒడ్డున ఆలయం నిర్మించేందుకు 25 ఎకరాలను కేటాయించాం. రాజధానికి అమరావతి అనే నామకరణం కూడా ఆ స్వామి కృపతోనే చేశాం. ఒక పవిత్ర కార్యం సంకల్పిస్తే దానికి ఇక్కడి ప్రజలు సహకరించారు. రాజధాని నిర్మాణానికి 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాలను స్వచ్ఛందంగా ఇచ్చారు. రైతులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వం విధ్వంసం తప్పా ఒక్కమంచి పనీ చేయలేదు. రైతులు మంచి సంకల్పంతో భూమి ఇస్తే ఐదేళ్లు వారికి నరకం చూపించారు. కలియుగ దైవాన్నే నమ్ముకున్న రైతులు న్యాయస్థానం టూ దేవస్థానం పేరుతో మహా పాదయాత్ర చేశారు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆలయ నిర్మాణాలకు భక్తులు కూడా ముందుకొచ్చి సహకరించాలి. ముంబయిలో రేమాండ్స్ సంస్థ రూ.100 కోట్లతో స్వామి ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తోంది. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దేందుకు ఆ స్వామి ఆశీస్సులు ఇవ్వాలని కోరుకుంటున్నాను' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు సభ్యులు, రైతులు, భక్తులు, పాల్గొన్నారు.

## బీసీలకు ఉచిత సివిల్స్ కోచింగ్

-మొదటిపేజీ తరువాయి

లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రెండో విడత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వంద మంది అభ్యర్థులకు శిక్షణిచ్చేలా గొల్లపూడి బీసీ భవన్ లో ఏర్పాట్లు చేయిస్తున్నామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి వచ్చే నెల మూడో తేదీ వరకూ దరఖాస్తుల స్వీరించనున్నామని, ఏడో తేదీన అర్హత పరీక్ష నిర్వహించనున్నామని తెలిపారు. 11వ తేదీన అర్హత పరీక్ష ఉత్తీర్ణతా ఫలితాలు ప్రకటించి, 14వ తేదీ నుంచి ఉచిత శిక్షణ ప్రారంభిచనున్నట్లు వెల్లడించారు. అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు12 వ తేదీన గొల్లపూడిలోని బీసీ భవన్ లో రిపోర్టు చేయాలని తెలిపారు. తెలుపు రంగు రేషన్ కార్డు కలిగిన బీసీ అభ్యర్థులు ఉచిత సివిల్స్ శిక్షణకు అర్హులన్నారు. గతేడాది ఉచిత శిక్షణ పొందిన వారు కూడా మరోసారి దరఖాస్తు చేసుకోవొచ్చునని తెలిపారు. ఉచిత సివిల్స్ ఇంటిగ్రేటెడ్ కోచింగ్ కు హాజరయ్యే అభ్యర్థులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పించనున్నామన్నారు. స్త్రీ, పురుషులకు వేర్వేరుగా వసతి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్ ద్వారా అందించే ఉచిత సివిల్ సర్వీసెస్ ఇంటిగ్రేటెడ్ శిక్షణకు బీసీ అభ్యర్థులతో పాటు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకూ అవకాశమిస్తున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, అడిషనల్ డైరెక్టర్ రామచంద్రరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## 'జగన్‌కు మంచి పేరు వస్తుందనే ఇలా చేస్తున్నారు'

-మొదటిపేజీ తరువాయి

మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారు. వైద్య రంగాన్ని వైఎస్ జగన్ అభివృద్ధి చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం వైద్య రంగానికి నిధులు కేటాయించారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడుతున్నాం. చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కాలేజీలను పెట్టాలని చూస్తున్నారు. ఐదు కాలేజీలు మా హయాంలో పూర్తయ్యాయి. మిగతావి క్రమబద్ధంగా పనులు జరుగుతున్నాయి. జగన్‌కు మంచి పేరు రాకూడదనే ప్రైవేటీకరణకు వెళ్తున్నారు. అవి పూర్తయితే జగన్ కు పేరు వస్తుందని కూటమి ప్రభుత్వం కుట్ర పన్నింది.. ..మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నాం. అన్ని ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య వాదులు మద్దతు తెలుపుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మెడికల్ కాలేజీలు ప్రైవేట్ వాళ్ల చేతుల్లో ఉండకూడదు. అన్ని విషయాలు గవర్నర్‌కు వివరించాం. దీనిపై ఒక కమిటీని పంపించి ర్యాండమ్ చెకింగ్ చేయమని కోరాం. ప్రైవేట్ వాళ్లు ప్రజలకు ఎందుకు సేవ చేస్తారు?. లాభాపేక్షతో వ్యాపారం చేస్తే ప్రజల పరిస్థితి ఏంటి?. పేద పిల్లలు వైద్య విద్యని ఎలా చదవగలరు?. పీపీపీని వెనక్కు తీసుకునే వరకు మా పోరాటం ఆగదు" అని బొత్స స్పష్టం చేశారు. ఇంకా బొత్స ఏమన్నారంటే.. ??జగన్ హయాంలో రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం పొందేలా చేశారు. చంద్రబాబుకు కోపం ఉంటే మాపై తీర్చుకోవాలి. అంతేగానీ పేదల మీద అంత కోపం ఎందుకు?. ఓటు వేసి గెలిపించిన పాపానికి అదే పేదల మీద కక్ష తీర్చుకోవటం న్యాయమేనా?. విద్య, వైద్య రంగాలను చంద్రబాబు సర్వ నాశనం చేశారు. జగన్ హయాంలో ఏపీ విద్యార్థులు అంతర్జాతీయ ఖ్యాతిని సాధించారు. ట్యాబులు ఇస్తే విద్యార్థులు గేమ్ లు ఆడుకున్నారని మాక్ అసెంబ్లీలో చెప్పించారు. ఇలా పిల్లలతో చెప్పించటానికి కాస్తన్నా సిగ్గు ఉండాలి. స్పీకర్ అయ్యన్నపాత్రుడికి ఇంగిత జ్ఞానం లేదు. ఎమ్మెల్యేలను కించపరిచేలా మాట్లాడటం తగదు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలంటే స్పీకర్ తీసుకోవచ్చు. అంతేగానీ బాధ్యతలేని వ్యక్తి లాగా మాట్లాడటం సరికాదు రాష్ట్రంలో అసలు ప్రభుత్వమే లేదు. ఏ వ్యవస్థ మీదా పర్యవేక్షణ లేదు. ఎల్లోమీడియాలో ఆహాఓహో అనిపించుకోవటం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదు. రైతులు గిట్టుబాటు ధరల్లేక అల్లాడిపోతుంటే అసలే మాత్రం పట్టించుకోవటం లేదు. హాస్టళ్లలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వానికి పట్టటంలేదు. ఆస్పత్రులలో సరైన వైద్యం అందటం లేదు. ఇలాంటి వాటి గురించి కూడా చంద్రబాబు పట్టించుకోవటం లేదు రాజ్యాంగ ఆమోద దినోత్సవానికి ప్రతిపక్షాన్ని ఎందుకు పిలవలేదు?. రాజ్యాంగంలో ప్రతిపక్షాన్ని పిలవవద్దని ఉందా?. ప్రతిపక్షం గురించి పట్టించుకోని ప్రభుత్వానికి రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత లేదు పవన్ కళ్యాణ్ బూతులు మాట్లాడితే ఒప్పా?. ఇంకొకరు మాట్లాడితే తప్పా?. పవన్ కళ్యాణ్ కాకినాడ వెళ్లి రేషన్ బియ్యం గురించి హడావుడి చేశారు. మరి ఆ తర్వాత కూడా బియ్యం అక్రమ రవాణా ఎందుకు ఆగలేదు?. ఒక డీఎస్పీ అవినీతిపరుడుని, పేకాట క్లబ్బులు నడిపిస్తున్నాడని పవన్ చెప్పారు. మరి అదే డీఎస్పీకి అవార్డులు, రివార్డులు ఎలా ఇచ్చారు? అని బొత్స నిలదీశారు.

## టమోటా ధరలకు రెక్కలు


**తిరుపతి :** టమోటా ధరలకు రెక్కలు వచ్చాయి. ఉన్న పళంగా బంగారం లాగానే ధరలు పెరుగుతున్నాయి. మదనపల్లి మార్కెట్ లో కిలో రూ. 63 టమోటా ధర తలుకుతుండగా గత పది రోజులుగా క్రమేణ పెరుగుతున్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లా లోని పడమటి మండలాల్లో ప్రధాన ఆదాయ పంటగా టమోటా సాగు చేస్తున్న రైతులు ధర ఉన్న దిగుబడి లేక దిగాలు చెందుతున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని మదనపల్లి,తంబళ్లపల్లి పుంగనూరు పలమనేరు నియోజకవర్గాల్లోనే దాదాపు 10 వేల హెక్టార్లలో టమోటా సాగు చేసిన రైతులు దిగుబడి కూడా ఆశాజనకంగానే ఉంటుందని భావించారు. సీజన్ ముగుస్తున్న సమయంలో మొంథా తుఫాను, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా దిగుబడి తగ్గింది. వర్షాల వల్ల చీడ పురుగులతో తెగుళ్ల బెడద రైతులకు ఇబ్బందిగా మారడంతో పాటు దిగుబడి కూడా తగ్గేందుకు కారణమైంది.వర్షాల కారణంగా తేమశాతం అధికం కావడం, టమోటా మచ్చలు ఏర్పడడంతో పాటు పొలాల్లోనే కుళ్ళిపోతున్న పరిస్థితి నెలకొంది. దీంతో దిగుబడిపై ప్రభావం పడటం వల్ల మదనపల్లి మార్కెట్ కు దిగుబడి తగ్గింది. గతేడాది ఇదే సమయంలో రోజు సగటున దాదాపు 700 మెట్రిక్ టన్నుల టమోటా మదనపల్లి మార్కెట్ కు రాగా ప్రస్తుతం 150 మెట్రిక్ టన్నులకు దిగుబడి పడిపోయింది. మదనపల్లి సరిహద్దున ఉండే కర్ణాటక ప్రాంతంలోని కోలారు, చింతామణి, ముల్బాగల్ ప్రాంతాల నుంచి కూడా ఆశించిన మేర మదనపల్లి మార్కెట్ కు టమోటా దిగుబడి కాకపోవడంతో ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి.తగ్గట్టుగా మదనపల్లి మార్కెట్ లో టమోటా అందుబాటులో లేకపోవడం, మరోవైపు టమోటా కొనుగోలుకు బయట నుంచి ట్రేడర్లు కూడా ఆసక్తి చూపుతున్నడంతో మదనపల్లి మార్కెట్లో టమోటా కు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలోనే గత 10 రోజుల క్రితం రూ.10 పలికిన కిలో టమోటాధర ఇప్పుడు ఏకంగా రూ. 60 కు పైగానే ఉంటోంది. మొంథా తోపాటు వరుసతుఫానుల ప్రభావంతో కురుస్తున్న వర్షాలు కారణంగా టమోటా ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. తగ్గిన దిగుబడి తో నిన్న మదనపల్లి మార్కెట్ కు వచ్చిన 140 మెట్రిక్ టన్నుల టమోటా రాగా మొదటి రకం కిలో టమోటా ధర రూ. 52 నుంచి రూ.63 వరకు పలుకగా రెండో రకం ధర రూ. 33 నుంచి 50 లు దాకా పలికింది.

## సంపాదకీయం

# నితీశ్ ప్రభుత్వ సుస్థిర మనుగడ సాధ్యమా?

ఇరవైఏళ్ళ ప్రభుత్వ వ్యతిరేకతతో, వయస్సు పైబడి అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న నితీశ్‌కుమార్ మరోసారి బీహార్‌లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయడం అసంభవం అని ఎన్నికల ముందు చాలామంది అంచనా వేశారు. అయితే ఎవ్వరూ ఊహించని రీతిలో ఘనవిజయం సాధించడమే కాకుండా, ప్రతిపక్షాల ఉనికిని ప్రశ్నార్థకం కావించారు. 2025 బీహార్ ఎన్నికల పోరాటంలో నితీశ్ నాయకత్వానికి ప్రధాని నరేంద్ర మోడీ గతంలో ఎన్నడూలేని విధంగా సంపూర్ణ మద్దతు అందించారు. ఎందుకంటే ఎన్నికల ఫలితాలు కేవలం నితీశ్ రాజకీయ భవిష్యత్‌ను మాత్రమే కాకుండా తన రాజకీయ భవిష్యత్‌పై సైతం కీలక ప్రభావం చూపే అవకాశం ఉంది. బహుశా నితీశ్‌కు ఇవే చివరి ఎన్నికలు కావచ్చు. ఫలితాలు రాగానే ప్రధానితో కనిపించిన ఉత్సాహం, మిత్రపక్షాలకు ధన్యవాదాలు తెలిపిన విధానం చూస్తే గతంలో ఆయన ఆ విధంగా వ్యవహరింపలేదని గుర్తింపవచ్చు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి 400 సీట్లు గెలిపించబోతున్నట్లు దేశమంతా ప్రచారం చేసుకుంటే, 240కు మించి సీట్ల సాధించలేకపోయారు. మోడీ 'ప్రజాకర్షణ' ఓవిధంగా మసకబారింది. ఆ తర్వాత హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలలో బిజెపి ఘనవిజయాలు సాధించినా అందుకు ఆర్ఎస్ఎస్ క్షేత్రస్థాయిలో అమలు చేసిన వ్యూహాలే ఎక్కువ కారణంగా అందరూ భావించారు. బీహార్‌లో గెలుపు సాధింపలేకపోతే ఇక ఓటర్లపై 'మోడీ ఆకర్షణ' ప్రభావం ఉండబోదనే నిర్ణయానికి దేశంలో అందరూ వచ్చే ప్రమాదం ఉంది. ముందుగానే ఈ ప్రమాదం గుర్తించడంతో, గత ఎన్నికలలో చిరాగ్ పాశ్వాన్‌ని చీల్చి, నితీశ్ పార్టీ పోటీచేస్తున్న సీట్లలో అభ్యర్థులను నిలబెట్టి ఆ పార్టీ అతి తక్కువ సీట్లు గెలుపొందేటట్లు చేశారు. ఈసారి కూడా ప్రశాంత్ కిషోర్‌తో జట్టుకట్టి నితీశ్‌ను ఓడించేందుకు చిరాగ్ సిద్ధమవుతున్న సమయంలో బిజెపి కట్టడిచేసింది. గతంలో ఎన్‌డిఎ నుండి విడిపోయిన వారిని తిరిగి తీసుకొచ్చి అభేద్యమైన కూటమిని ఏర్పాటు చేసి, చెల్లాచెదురైన ఇండియా కూటమిని చిత్తు చేయడంలో బిజెపి ప్రత్యేక శ్రద్ధ చూపింది. గతంలో మాదిరిగా జెడి(యు)ను మరింత బలహీనంగా చేస్తే మోడీ నాయకత్వంకే ముప్పు అని భయపడ్డారు. దానితో ఆ పార్టీ స్థానాల సంఖ్య రెట్టింపు అయింది (2020లో 43 సీట్ల నుండి 2025లో 85 సీట్లకు). బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించినా ఆ పార్టీ స్థానాల సంఖ్య 74 నుండి 89కి మాత్రమే పెరిగాయి. మహిళలు, ఇబిసిలు, మహాదళితులలో నితీశ్ ఇప్పటికీ ఎదురులేని మద్దతు పొందుతూ ఉండడంతో ఆయన నాయకత్వానికి మద్దతు ఇస్తూ, ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగించక తప్పని పరిస్థితులు బిజెపికి ఏర్పడ్డాయి. 2014 ఎన్నికల ముందు కేవలం మోడీ నాయకత్వానికి మద్దతు ఇవ్వలేకనే ఎన్‌డిఎకు దూరమైన నితీశ్ కుమార్, ఇప్పుడు మోడీ నాయకత్వం జాతీయ స్థాయిలో బలపడేందుకు కీలకమైన వ్యక్తిగా మారారు. గత ఏడాది జనవరిలో లోక్‌సభ ఎన్నికల ముందు కూడా ఇండియా కూటమి నుండి నితీశ్ ఎన్‌డిఎ కూటమిలోకి మారకపోయి ఉంటే, మోడీ మూడోసారి అధికారంలోకి రావడం ప్రశ్నార్థకంగా మారి ఉండెడిది. బిజెపి సీట్ల సంఖ్య 240 నుండి మరింతగా తగ్గిపోయి ఉంటే ప్రధాన మంత్రి పదవి చేపట్టేందుకు మోడీ వెనుకడుగు వేసి ఉండేవారని చాలామంది భావిస్తున్నారు. బీహార్ లోని 40 సీట్లలో 30 సీట్లను నితీశ్ రావడంతో ఎన్‌డిఎ గెల్చుకుంది. ఆ విధంగా మోడీని రాజకీయంగా నితీశ్ రెండు సార్లు ఆదుకున్నారని చెప్పవచ్చు. అసలు మోడీకి వ్యతిరేకంగా బిజెపియేతర పక్షాలను ఓ వేదికపైకి తీసుకు వచ్చి, ఇండియా కూటమి ఏర్పాటుకు బలమైన కృషి చేసింది నితీశ్ కావడం గమనార్హం. దానితో సహజంగానే ఆయన ఆ కూటమికి నాయకత్వం వహించాలని ఆశించారు. అయితే, అదే జరిగితే ఆయనే కాబోయే ప్రధాని అభ్యర్థి కాగలరనే భయంతో ఒకవంక రాహుల్ గాంధీ, మరోవంక మమత బెనర్జీ అడ్డుతగలడంతో ఆయనకు ఆ కూటమి నుండి బైటకురాక తప్పలేదు. ఆ విధంగా ప్రధాని అభ్యర్థిగా దాదాపు దశాబ్దంపాటు ప్రచారంలో ఉన్న నితీశ్ తన రాష్ట్రానికి పరిమితం కావలసివచ్చింది. గతంలో సైతం కాబోయే ప్రధానిగా ప్రచారం పొందిన సర్దార్ పటేల్, ఎన్‌డి తివారి, శరద్‌పవర్, ఎల్‌కె అద్వానీ, ప్రణబ్ ముఖర్జీ వంటి వారు రాజకీయంగా ఎదురు దెబ్బలు తినాల్సి వచ్చింది. అయితే నితీశ్ స్వరాష్ట్రంలో తన పట్టును మాత్రం నిలబెట్టుకుంటూ వచ్చారు. నితీశ్‌ను ఇండియా కూటమి నుండి వెళ్లకుండా అడ్డుకోగలిగి ఉంటె బిజెపి సీట్ల సంఖ్య మరింతగా తగ్గిఉండెడిది. నితీశ్ రాకతో సీట్లు 240కు తగ్గినా, నితీశ్, చంద్రబాబు నాయుడుల కీలక మద్దతుతో మరోసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగారు. నితీశ్‌ను కోల్పోయిన కారణంగానే ఇండియా కూటమి బీహార్‌లో సైతం ఘోర పరాజయం ఎదుర్కోవలసి వచ్చింది. తనకు ప్రతికూలంగా మారిన పరిస్థితులను సైతం సానుకూలంగా మార్చుకోవడంలో బిజెపి కొంతకాలంగా రాటుతేలుతుంది. అదే కాంగ్రెస్ నాయకత్వం ఎన్నికల్లో విజయంకోసం కన్నా తమ కుటుంబం పట్టు కాపాడుకొనే ప్రయత్నంలో రాజకీయంగా వరుస పరాజయాలకు గురికావాల్సి వస్తుంది. బీహార్ ఫలితాలతో ఇండియా కూటమి రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. ఈ కూటమికి ఓ నాయకత్వం గాని, అజెండా గాని, కనీసం తరచూ సమావేశాలు జరుపుతూ ఉండటం గాని లేకుండాపోయింది. చివరకు పార్లమెంట్ సమావేశాల్లో చెప్పుకోదగిన ఉమ్మడి ప్రయత్నాలు కూడా కనిపించడం లేదు. బీహార్ ఎన్నికల ఫలితాలు రాగానే ప్రధాని మోడీ ప్రసంగం వింటే కాంగ్రెస్‌కు, ప్రాంతీయ పార్టీలు మధ్య మరింత అగాధం పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన విజయోత్సవాలలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ 'ప్రతికూల రాజకీయాల్లో' మునిగిపోవద్దని, దాని నుండి దూరంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ తన మిత్ర పార్టీల ఓటు బ్యాంకులను మింగేసే 'పరాన్నజీవి' అని ఆయన హెచ్చరించారు. కొద్దిరోజులలో కాంగ్రెస్ పార్టీలో మరో చీలిక అనివార్యం అని కూడా ఆయన చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది జరుగబోయే రాష్ట్రాలలో కాంగ్రెస్, -బిజెపియేతర పార్టీలు బలమైన ఉనికి కలిగి ఉండడంతో కాంగ్రెస్ గురించి ప్రాంతీయ పార్టీలను హెచ్చరించే ప్రయత్నం చేశారు. టిఎంసి పాలిత పశ్చిమ బెంగాల్, డిఎంకె పాలిత తమిళనాడు, వామపక్ష పాలిత కేరళలో ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇప్పుడు బిజెపి ప్రధానంగా బీహార్ తర్వాత బెంగాల్ పై దృష్టి సారిస్తోంది. అక్కడ టిఎంసితో కాంగ్రెస్ చేతులు కలపకుండా నివారించే ప్రయత్నంచేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. మరోవంక, ఇంతటి ఘనమైన విజయం సాధించినా బీహార్‌లో నితీశ్ కుమార్ ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని భావించలేం. వచ్చే ఐదేళ్లలో అక్కడ ఎన్ని రాజకీయ మార్పులైనా జరిగే అవకాశం లేకపోలేదు. బీహార్‌లో తమ నేత ముఖ్యమంత్రి కావాలని బిజెపి బహిరంగంగానే తమ లక్ష్యాన్ని వెల్లడిస్తూ వస్తుంది. కీలకమైన హోం మంత్రిత్వ శాఖను ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరికి దక్కించుకోవడం ద్వారా కాబోయే ముఖ్యమంత్రిగా ప్రజలలో ఆయనకు గుర్తింపు తీసుకువచ్చే ప్రయత్నం ప్రారంభమైనదని చెప్పవచ్చు. నితీశ్ కుమార్ గెలుపుకు ప్రధానమైన కొన్ని సామాజిక వర్గాలలో ఆయనపట్ల తిరుగులేని నమ్మకం ఏర్పడటంతో పాటు పరిపాలన దక్షుడిగా, 'జంగిల్ రాజ్' లో శాంతిభద్రతలు కొనసాగేటట్లు చేయడం, మహిళల సంక్షేమంపట్ల ప్రత్యేక దృష్టి సారించడం ప్రధాన కారణం అన్నది అందరికీ తెలిసిందే. పైగా, సుదీర్ఘకాలం కులాల సమీకరణలో రాజకీయాలు కేంద్రీకృతం అయిన రాష్ట్రంలో మొదటిసారి మహిళా సంక్షేమం, యువత, ఉద్యోగాలు వాటిని సామాజిక అంశాలను ప్రధాన రాజకీయ అజెండాగా మార్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. ఈ విషయంలో ప్రతిపక్షాల ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ సొంత పార్టీలోనే విశ్వాసం పొందలేకపోయారు. ఇప్పటికే పరిపాలనలో మంచి అనుభవం ఉన్న ఇబిసి వర్గానికి చెందిన సామ్రాట్ చౌదరి హోం మంత్రిగా శాంతిభద్రతల విషయంలో సైతం చెరగని ముద్ర వేసేటట్లు చూడటం ద్వారా బీహార్ ప్రజలలో ప్రజాకర్షణ గల నాయకుడిగా ఎదిగే విధంగా బిజెపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నది. అది జరిగితే, జెడి(యు)లో చీలిక తీసుకురావడం, నితీశ్ కుమార్ ను ఒంటరి చేయడం పెద్ద కష్టం కాబోదు. ఇప్పటికే జెడి(యు) నాయకులు అనేకమంది బిజెపికి సన్నిహితంగా వ్యవహరిస్తున్నారు. అయితే, ప్రజావ్యతిరేకత రానివిధంగా బీహార్‌లో పాగావేయాలని బిజెపి వ్యూహంగా కనిపిస్తుంది.

# ద్వంద్వ పోకడల పంచాయతీ



ఇప్పుడు తెలంగాణ పంచాయతీరాజ్ వ్యవస్థ పరిస్థితి అలాగే ఉంది. పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నదన్న నేపథ్యంలో మన పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో ఉన్నంత గందరగోళంగా ఏ రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థ లేదు. ఒకేవరలో రెండు కత్తులు ఇమడలేని విధంగా మన పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒకే అధికార పరిధిలో రెండు పదవులు సృష్టించి అధికారులు, ప్రభుత్వాలు తమాషా చూస్తున్నారు తప్ప మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థలో అధికార విభజన సమస్యలు లేకుండా చూసేందుకు ఇష్టపడడం లేదు? ఉన్న లోపభూయిష్టమైన పంచాయతీ రాజ్ వ్యవస్థ స్వరూపాన్ని మూడంచెల అధికారస్థాయిగా వికేంద్రీకరణ చేయడానికి బదులు, నాలుగు అంచెలుగా అస్తవ్యస్త అధికార విభజన చేయడంతోపాటు, అధికార విభజనలో అస్పష్టతతో చోద్యం చూస్తున్నారు. ఒకే అధికార పరిధిలో రెండు పదవులు పెట్టి రాజకీయ సవతి పోరుకు తెరలేపడమేకాక, ఒకే అధికార పరిధిలో రెండు ఎన్నికలను జరిపి, ఎన్నికల పేరుతో ఎంతో ప్రజాధనం వృథా చేస్తున్నారు. అదేమిటో పరిశీలన చేద్దాం. వాస్తవంగా గ్రామ సర్పంచ్, మండలం ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుల (ఎంపిటిసి) అధికార పరిధి ఒక్కటే, అయితే, పదవులే వేర్వేరు. ఎన్నికలు మాత్రం రెండు పదవులకు జరగాలి. సర్పంచ్, ఎంపిటీసి ఇద్దరూ ఒకే మండల పరిషత్తులో సభ్యులుగా ఉండి ఆయా గ్రామాల నుండి ద్విప్రాతినిధ్యం వహించుతారు. ఎవరు సమావేశంలో సమస్య లేవనెత్తినా ఒక్కటే అంశం. ఇకపోతే మండల స్థాయిలో మండల పరిషత్తు అధ్యక్షుడు, జిల్లా ప్రాదేశిక నియోజికవర్గం సభ్యులది ఒకే అధికార పరిధి. అంతేకాదు ఒకే మండలం నుండి జిల్లా పరిషత్తులో రెండు ప్రాతినిధ్యాలు అవసరమా? అంతేకాదు, మండలంలో ఎంపిటిసి, జిల్లాలో జడ్‌పిటిసిలకు మండల పరిషత్ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక వరకే ప్రాధాన్యత ఉంటుంది. అటుతర్వాత వారి అధికారాలు తాలింపులో కరివేపాకు మాదిరే! ఇకపోతే గ్రామ స్థాయిలో సర్పంచ్, ఎంపిటిసి ఎన్నిక, మండలస్థాయిలో జెడ్‌పిటిసి, మండల పరిషత్తు ఎన్నికల వలన రెండు ఎన్నికల నిర్వాహణ ఖర్చుతోపాటు, ఐదేండ్ల పాటు ఎంపిటిసి, సర్పంచ్, జెడ్‌పిటిసిలకు నెల సరిగా ఇచ్చే గౌరవ వేతనం, సౌకర్యాలు కల్పనకు అవుతున్న ఖర్చు ప్రజలపైనే అదనపు భారం మోపుతున్నారు తప్ప నిక్కచ్చిగా మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్మాణం, ఎన్నికల పద్ధతి మార్పు చేసుకుంటే! ఈ అధికార విభజన గందరగోళం, ఎన్నికలు, గౌరవ వేతనం పేరుతో చేసే ఖర్చులు ఆదా అయ్యే అవకాశం ఉంది.

ఒకసారి మన మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థలో మార్పులను పరిశీలన చేసినట్లైతే మన పంచాయతీరాజ్ వ్యవస్థ ఇంత గందరగోళంగా ఎందుకు తయారైంది? అనే అంశం అవగతం అవుతుంది. మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1955లో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థకు రూపకల్పన చేసి, అధికార విభజన కూడా చేశారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ ఎన్నికల ద్వారా ఎన్నిక అవుతారు. ఎన్నికైన సర్పంచ్‌లు బ్లాక్ అధ్యక్షుడును పరోక్ష పద్ధతిలో ఎన్నిక అవుతారు. ఈ బ్లాకు అధ్యక్షులు అందరూ కలిసి పరోక్ష ఎన్నిక ద్వారానే జిల్లా పరిషత్తు చైర్మన్‌ను ఎంపిక చేసుకునేవారు. అంటే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రత్యక్షంగా జరిగితే, పరోక్షంగా బ్లాకు, జిల్లాస్థాయి ఎన్నికలు అన్ని పూర్తి అయ్యేవి. అటు తర్వాత 1970 దశకంలో మాధ్యమిక వ్యవస్థ అయిన బ్లాకు స్థానంలో పంచాయతీ సమితి ఏర్పాటు చేశారు. ఇక 1977 నుండి 1987 మధ్య అనేక మార్పులు జరిగాయి. పంచాయతీ సమితి అధ్యక్షుడు, జిల్లా పరిషత్తు చైర్మన్ ఎన్నిక పరోక్ష ఎన్నిక నుండి ప్రజలే నేరుగా ఎన్నుకునే విధంగా ఎన్నికల విధానం మార్చారు. అధికారం చేపట్టిన తర్వాత పంచాయతీ రాజ్, రెవెన్యూ వ్యవస్థ స్వరూపం మార్చివేశారు. పాలనా సౌలభ్యం పేరుతో పంచాయతీ సమితి వ్యవస్థను రద్దుచేసి మండలం ప్రజాపరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తు పేర్లతో నామకరణం చేశారు. మండల పరిషత్ అధ్యక్షుడు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ఎన్నికకు నేరుగా ఎన్నికలు జరిపించారు. అటు తర్వాత ఆయనే మండల ప్రాదేశిక నియోజకవర్గం (ఎంపిటిసి) జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం (జెడ్‌పిటిసి) లుగా విభజించి ఎన్నికలు జరిపించారు. దీనితో మూడంచెల వ్యవస్థ కాస్తా గందరగోళంగా మారిపోతుంది. అటు తర్వాత 1992 లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా, రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ ఆర్టికల్ 243 ననుసరించి స్థానిక స్వపరి పాలనా సంస్థలకు స్వయం పాలనా హక్కుగా గిరిజనులకు పీసా చట్టం లాంటి హక్కులు సంక్రమింపజేయడంతో మన స్థానిక స్వపరిపాలన వ్యవస్థ బలోపేతం అయింది. అయితే ఎంపిటిసి, జెడ్‌పిటిసి, సర్పంచ్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపి, ఎంపికైన వారి ద్వారా పరోక్ష ఎన్నిక ద్వారా మండల పరిషత్తు, జిల్లా పరిషత్ అధ్యక్షులు ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత 2018లో కెసిఆర్ నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని తెచ్చినప్పటికీ తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడంతప్ప అందులో కొత్తదనం పెద్దగా ఏమీ లేదు. ఉన్న ఎన్నికల విధానాన్నే యథాతథంగా కొనసాగిస్తూ వచ్చారు. ఫలితంగా పంచాయతీ, మధ్యమ స్థాయి, ఉన్నత స్థాయి లో రెండు రకాల ప్రజాప్రతినిధులు వ్యవస్థలు వచ్చి గందరగోళంగా, ప్రజలకు భారంగా మారింది. వాస్తవంగా గ్రామ సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల పరిధి దరిదాపు ఒక్కటే! ఇక అధికారాలు విషయానికి వేస్తే ఎంపిటిసిలకు మండలాధ్యక్షుల ఎంపిక, తొలగింపు అంశాలలో ప్రాధాన్యత తప్ప గ్రామ పంచాయతీపై మరే అధికారాలు లేవు. ఇక సర్పంచ్ గ్రామ పరిపాలనపై పూర్తి ఆధిపత్యం ఉంటుంది. మండల పరిషత్తు సమావేశంలో పాల్గొనే హక్కు ఉంటుంది కానీ, ఓటింగ్ విషయంలో, బిల్లుల, బడ్జెట్ ఆమోదం లాంటి ఎలాంటి హక్కులు లేకపోవడం వలన, మండల పరిషత్తు సమావేశంలో తమ సమస్యలు ప్రశ్నించడం తప్ప, మండల అధ్యక్షుడు, అధికారులను నియంత్రణ చేసే ఎలాంటి అధికారం లేని నామమాత్రపు సభ్యులుగా సర్పంచ్‌లు మండల పరిధిలో ఉంటారు. ఇక జిల్లా స్థాయి లో కూడా అదే పరిస్థితి ప్రత్యేకంగా ఎన్నికైన జెడ్‌పిటిసి సభ్యులు జిల్లా పరిషత్తు చైర్మన్ ఎన్నిక చేసే, లేక అవిశ్వాసం పెట్టగల అధికారం కలిగి ఉంటారు. ఇక జిల్లా పరిషత్తు సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు పాల్గొన్నా, మండలంలో సర్పంచ్‌లు ప్రాతినిధ్యం మాదిరే ఇక్కడ మండలం అధ్యక్షుడు అధికారాలకు కత్తెర వేయబడుతుంది. అంటే దీన్ని బట్టి మన పంచాయతీరాజ్ వ్యవస్థ ఎన్నికల విధానం, అధికారాల విభజన, అధికార పరిధి అంతా గందరగోళంగా మార్చివేశారు. ప్రభుత్వాలు మారుతున్నా అదే అధికార విభజన, అదే ఎన్నికల విధానం తప్ప అనర్థదాయకం అయిన, ఖర్చుతో కూడిన ఎన్నికల విధానం సంస్కరణ చేద్దామనే ఆలోచనకు ఎవరూ సాహసించడం లేదు. ఒక్క గ్రామ పంచాయతీ ఎన్నిక ప్రత్యక్షంగా నిర్వహిస్తే, పరోక్ష ఎన్నికల ద్వారా మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్మాణం అయ్యే అవకాశం ఉన్నా కొత్త ఒక వింత పాత ఒక రోతలాగా మన పంచాయతీ రాజ్ వ్యవస్థను చూస్తూ, అధికారాలు విభజన గందరగోళం, మూడంచెల వ్యవస్థకు బదులు, ఆరో వేలులాగా నాలుగంచెల వ్యవస్థను ఏర్పరచి చేతులు దులిపేసుకుంటున్నారు. కనుక స్థానిక స్వపరిపాలన వ్యవస్థ ప్రాధాన్యత ఇటీవల కాలంలో పెరిగింది. పనికి ఆహార పథకం, సమీకృత గ్రామీణ అభివృద్ధి నిధులుకు కేంద్రం నేరుగా నిధులు విడుదల చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యం, పచ్చదనం పేరుతో గ్రాంట్లు విడుదల చేయడంతో కాస్తా గ్రామీణ ప్రాంతం రూపురేఖలు మారాయి. వైకుంఠధామాలు, రైతువేదికలు, సచివాలయాలు, క్రీడా ప్రాంగణాలు, పారిశుద్ధ్య సిబ్బంది, సిమెంట్ రోడ్లు లాంటి సౌకర్యాలు మెరుగైన నేపథ్యంలో మన స్థానిక స్వపరిపాలన సంస్థల్లో స్పష్టమైన మార్పులు చేయడం, తప్పులు సరిదిద్దడం, స్పష్టమైన అధికార విభజన చేయడం అత్యవసరమే! అందుకు వివిధ రాష్ట్రాలలో ఉన్న పంచాయతీ రాజ్ వ్యవస్థ అధ్యయనం ఎంతో కొంత తోడ్పడే అవకాశం ఉంది. స్థానిక స్వపరిపాలన వ్యవస్థను సరైన మార్పులు తో పటిష్టం చేయవలసిన కనీస బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది.

# కృత్రిమకాలు సృష్టికర్త సేథీ




తెలుగు చలన చిత్రరంగంలో ఒక మరుపురాని అద్భుత చిత్రరాజం మయూరి. ఆ రోజుల్లో ఆ సినిమా ఒక సంచలనం. సింగీతం శ్రీనివాస రావు దర్శకత్వంలో ఉషాకిరణ్ మూవీస్ పతాకంపై రామోజీరావు నిర్మించగా, 1985లో విడుదల చేసిన చిత్రం. నర్తకియైన సుధా చంద్రన్ నిజ జీవితం ఆధారంగా సహజత్వం ఉట్టిపడేలా తీసిన చిత్రం. ప్రమాదం కారణంగా ఒక కాలు కోల్పోయిన స్థితిలో, నిరాశ నిస్పృహలకులోను కాకుండా కృత్రిమ కాలు అమర్చుకుని, కష్టపడి సాధన చేసి, కృత్రిమ కాలు తోనే నాట్య ప్రదర్శనలు ఇచ్చి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన నాట్య మయూరి జీవితమే ఆ సినిమా కథ నేపథ్యం. ఆ నర్తకే సుధా చంద్రన్. ఆమె జీవిత నేపధ్యమే మయూరి సినిమా కథా వస్తువు. ఆ సినిమాలో మయూరి పాత్ర పోషించింది స్వయాన సుధా చంద్రన్ కావడమే విశేషం. సుధా చంద్రన్ జైపూర్ వెళ్ళి కృత్రిమ కాలును అమర్చు కోవడాన్ని మయూరి సినిమాలో చూస్తాం. ఆ కృత్రిమ పాదం, కాలు రూపకర్త ఎవరో చాలా మందికి తెలియదు. ఆయనే... కాళ్ళు కోల్పోయిన ఎందరికో, కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన, దేశం గర్వించ దగిన ప్రముఖ శస్త్ర వైద్యుడు పి.కె.సేథీగా పేరెన్నికగన్న ప్రమోద్ కరణ్ సేథీ. ప్రమోద్ కరణ్ సేథీ (నవంబర్ 28, 1927 – జనవరి 7, 2007) భారతీయ శస్త్ర వైద్యుడు, జైపూర్ కృత్రిమ పాదం (జైపూర్ ఫుట్) సృష్టికర్త. 1927, నవంబర్ 28 న ఉత్తర ప్రదేశ్ లోని వారణాసిలో జన్మించాడు. కాళ్ళు కోల్పోయిన అనేక మందికి కృత్రిమ కాలు అమర్చి ఎందరికో నడక నేర్పిన సేథీ గిన్నిస్ బుక్ రికార్డులో కూడా నమోదు కా బడి, ప్రశంసాపత్రం అందుకున్నాడు. 1981లో సామా జిక సేవా రంగంలో ఆసియా లోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా అయన పొందాడు. భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తిం చి పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. పుట్టుకతోనే కాలు లేకుండా జన్మించిన వికలాంగులకు, విధి వంచితులై, ఎన్నో రకాలుగా కాళ్ళు కోల్పోయిన వారికి, ఎందరో సైనికు లకు, దాడుల్లో గాయపడిన అమా యకులకు ఇలా ఎందరికో, అంగ వైకల్యం కలుగ కుండా, తిరిగి నడక నేర్పాడు, జీవితాలలో వెలుగు ప్రసాదించాడు సేథీ. ఎముకల వైద్య నిపుణుడైన సేథీ 1969లో పరిచితుడైన, నిరక్ష్యరా స్యుడైన చేతివృత్తి నిపుణుడు రామచంద్ర శర్మతో కలిసి జైపూర్ పాదాన్ని తయారు చేశాడు. కొత్త ఆవిష్కరణకు తెర లేపాడు. అంతకు ముందు, జైపూర్ పాదం తయారు చేయడానికి ముందు కృత్రిమ కాలు అమర్చుకోవాలంటే ఖర్చు ఎక్కువగా అయ్యేది. దీన్ని దృష్టిలో పెట్టుకొని సేథీ... రబ్బరు, చెక్క, అల్యూమినియంతో కృత్రిమ పాదం తయారుచేసి తక్కువ ధరలో సామాన్యులకు అందు బాటులో ఉండేలా కృషి చేశాడు. 1975 వరకు కూడా ఈ కృత్రిమ పాదాన్ని అమర్చుకున్న వారు చాలా తక్కువే. అఫ్ఘనిస్తాన్ యుద్ధం తరువాత జైపూర్ ఫుట్ ప్రపంచ ప్రఖ్యాతి గాంచింది. ఈ యుద్ధంలో సోవియట్ యూనియన్ (ప్రస్తుత రష్యా) అమర్చిన మందు పాతరల వల్ల కాళ్ళు కోల్పోయిన అనేక మందికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ జైపూర్ ఫుట్‌లను అమ ర్చింది. కార్గిల్ యుద్ధంలో కాళ్ళు కోల్పోయిన అనేక సైనికులు కూడా జైపూర్ పాదాలనే అమర్చు కున్నారు. ప్రముఖ నటి సుధా చంద్రన్ కూడా జైపూర్ ఫుట్‌నే అమర్చుకొని మయూరి చిత్రంలో నటించి పలువురి ప్రశంసలు అందుకొన్న విషయం తెలిసిందే. ప్రమోద్ కరణ్ సేథీ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరించగా, అత్య ధికులకు కృత్రిమ అవయవం అమర్చినందులకు సేథీ పేరును గిన్నిస్ బుక్ లో రికార్డు చేశారు. ఆసియాలోనే అత్యుత్తమమైన మెగ్సేసే అవార్డు కూడా సేథీని వరించింది. డాక్టర్ బిసి రాయ్ అవార్డు ప్రముఖ వైద్య ఉపాధ్యాయుడిగా, 1979, పద్మశ్రీ – ప్రభుత్వం ఆఫ్ ఇండియా 1981, మాగ్సేసే అవార్డు – మనీలా, 1981, సైంటిఫిక్ అచీవ్‌మెంట్ కోసం గిన్నిస్ అవార్డు, 1982, గౌరవ ఐ.ఎ.ఎ. (రాజస్థాన్ విశ్వ విద్యా లయం) 1982, అత్యుత్తమ వైద్య పరిశోధనలకు ఆర్.డి.బిర్లా అవార్డు,1984, నాడ్ జాన్సెన్ లెక్చర్ అండ్ మెడల్ వరల్డ్ కాంగ్రెస్ ఆన్ ప్రోస్తేటిక్స్ అండ్ ఆర్థోయిటిక్స్, కోబ్, జపాన్ 1989, డాక్టర్ బిసి రాయ్ నేషనల్ అవార్డు ఆఫ్ ది ఇమినెంట్ మెడికల్ మ్యాన్ ఆఫ్ ది ఇయర్ న్యూ ఢిల్లీ 1989, డాక్టర్ బి. ముఖోపాధ్యాయ ఓరేషన్ ఆర్థో పెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ – బరోడా 1998, గౌరవ ఫెలోషిప్, ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్ 1999, ప్రపంచ అండర్స్టాండింగ్ మరియు శాంతికి రోటరీ అంతర్జాతీయ అవార్డు శాన్ ఆంటోనియో, యుఎస్ఎ 2001, 20 వ శతాబ్దంలో అత్యుత్తమ పరిశోధనా శాస్త్రవేత్తకు అవార్డు – ఆర్థోపెడిక్ రీసెర్చ్ అండ్ ఎడ్యు కేషన్ ఫౌండేషన్ – పాట్నా 2002, నేషనల్ అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఇండియా – 2004, లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు ఆఫ్ ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసి యేషన్, డిసెంబర్ 2004 తదితర ఎన్నో అవార్డులను ఆయనను వరించాయి. కాళ్ళు కోల్పోయిన ఎందరికో కృత్రిమ కాళ్ళు అమర్చి వారి జీవితాలలో వెలుగులు నింపిన సేథీ 2007, జనవరి 7 న జైపూర్‌లో మరణించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ





**సేవకు మారు పేరు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్**

**ప్రార్థించే పెదవుల కన్న సహాయం చేసే చేతులు మిన్న రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్**

**రాయచోటి నవంబర్ 27 ప్రజా జ్యోతి** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో బస్టాండ్,ప్రభుత్వ ఆసుపత్రి,వీరభద్ర స్వామి ఆలయము,శ్రీ షిరిడి సాయి మందిరము దగ్గర మరియు రోడ్ల పైన నిద్రిస్తున్న యాచకులకు దుప్పట్లను కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు గారి ఆర్థిక సహాయముతో పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు.అనంతరం దాత లయన్ కె.మనోహర్ రాజు మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో చలి తీవ్రత ఎక్కువ ఉన్నందున నా వంతుగా ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ రోజు రాయచోటి చుట్టు పక్కల రోడ్ల పైన నిద్రిస్తున్న యాచకులకు నా వంతుగా దుప్పట్లను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,మాజీ అధ్యక్షులు లయన్ పి.శివారెడ్డి, కార్యదర్శి లయన్ షేక్. ఇందాద్ అహమ్మద్,లయన్ షేక్.షంషీర్ వలి,తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతుని అనుగ్రహంతో గ్రామం సుభిక్షం

**పంచముఖ ఆంజనేయ స్వామి ప్రతిష్టా మహోత్సవంలో వైసిపి రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ**

**సాదర స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు**



**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** వీరపనాయునిపల్లి మండలం తాటిమాకులపల్లె గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది, ప్రతిష్ట మహోత్సవంలో వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ ఆలయ కమిటీ సభ్యుల ఆత్మీయ ఆహ్వానం మేరకుగురువారం మధ్యాహ్నం ఆలయాన్ని దర్శించారు. గ్రామానికి విచ్చేసిన సత్య సాయినాథ్ శర్మకు కమిటీ సభ్యులు బాణాసంచ పేల్చుతూ సాదర స్వాగతం పలికారు ఈ సందర్భంగా స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరం సత్య సాయినాథ్ శర్మ మాట్లాడారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి యొక్క విశిష్టమైన రూపం, దైవ శక్తి, భక్తులకు ఆలయానికి గ్రామానికి శుభ ఫలితాలు ఇస్తాయన్నారు గ్రామస్తుల ఐక్యమత్యం విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నిర్మించడం చాలా ప్రశంసనీయమన్నారు. ఇలాంటి దేవాలయాలు సనాతన ధర్మ ప్రచారానికి, యువతలో నైతిక విలువల పెంపుకు దోహద పడతాయని పేర్కొన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక భావం పెంపొందితే కక్షలు కార్పణ్యాలు నిర్మూలమై శాంతి సౌభాగ్యాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు కుంటపల్లె మస్తాన్ రెడ్డి, శివారెడ్డి వెంకటరెడ్డి పాలెం కేశవరెడ్డి శ్రీనివాసులరెడ్డి, బ్రహ్మానందరెడ్డి వీరపనాయన పల్లెకు చెందిన వైసిపి నాయకులు సరోజమ్మ దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చాగలమర్రిలో ఇరుముడి కట్టిన మాజీ యంఎల్ఎ గంగుల నాని......

**చాగలమర్రి , నవంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా మండల కేంద్రమైన చాగలమర్రి గ్రామంలో ఆళ్ళగడ్డ నియోజవర్గం మాజీ ఎంఎల్ఎ గంగుల నాని అయ్యప్ప దీక్ష ముగించుకొని చాగలమర్రి అయ్యప్ప స్వామి సన్నిధిలో గురుస్వామి రాయుడు స్వామి ఆధ్వర్యములో ఇరుముడి కట్టించుకొని శబరిమలై బయల్దేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వందవాసి నాగేశ్వరరావు , వందవాసి మహేష్ , రాఘవ , ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ ,కమిటీ సభ్యులు , బచ్చు సుబ్రమణ్యం ( బాబు ) , రాచమడుగు రమణ గుప్త , ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు , చాగలమర్రి పట్టణ ఉప సర్పంచ్ షేక్ సోహెల్ , కుమార్



రెడ్డి , సేవాదళ్ అధ్యక్షుడు చుండూరు వెంకట రమణ , గణేష్ రెడ్డి , మనోహర్ రెడ్డి , తోడేండ్లపల్లె సర్పంచ్ గోవింద్ ,



వైఎస్ఆర్సిపి కార్యకర్తలు , పార్టీ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల ఆదాయం పెంచడమే ధ్యేయం

**- : వ్యవసాయంలో నెలకొన్న అంతరాలను గుర్తించాలి.. రైతు ఆదాయం పెంచేందుకు, వచ్చే 6 ఏళ్లకు సంబంధించిన ప్రణాళిక తయారు చేయాలి**

**- : భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ జాయింట్ సెక్రటరీ మరియు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ**






**అనంతపురం, నవంబర్ 27 :(ప్రజాజ్యోతి ప్రతినిధి)** – రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ ధ్యేయమని, భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ జాయింట్ సెక్రటరీ మరియు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ పేర్కొన్నారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుపై వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మలతో కలిసి పిఎండిడికేవై కేంద్ర నోడల్ అధికారి సమీక్ష నిర్వహించారు. – ఈ సందర్భంగా పిఎండిడికేవై కేంద్ర నోడల్ అధికారి సుజాత శర్మ మాట్లాడుతూ వ్యవసాయంలో నెలకొన్న అంతరాలను, లోటుపాట్లను గుర్తించాలని, రైతుల ఆదాయం పెంచేందుకు, వచ్చే 6 ఏళ్లకు సంబంధించిన తగిన ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం పరిధిలో 11 శాఖలకు సంబంధించి 36 పథకాలు అమలు అవుతుండగా, వ్యవసాయ, ఉద్యాన మరియు అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఆయా పథకాల అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎఫ్.పి.ఓలు (ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్) ఏర్పాటుపై దృష్టి పెట్టాలని, వారితో నిత్యం సమావేశాలు నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం శిక్షణలు కూడా నిర్వహించాలన్నారు. ఉద్యాన శాఖ పరిధిలో మామిడి, అరటి, తదితర పంటలకు సంబంధించి 30 శాతం స్థానికంగా అమ్మకాలు, 70 శాతం ఇతర ప్రాంతాలకు ఎగుమతి అవుతుండగా, ఉద్యాన పంటల్లో నూతన రకాలను పరిచయం చేయాలన్నారు. ఉద్యాన పంటల సాగుపై, ఉత్పత్తి పెంచడంపై రైతులకు శిక్షణలు ఇవ్వాలన్నారు. నిదానంగా రైతులు ప్రకృతి వ్యవసాయం సాగువైపు దృష్టి సారించేలా చూడాలన్నారు. పట్టు పరిశ్రమ, పశువర్ధక శాఖ, మస్త్య శాఖ పరిధిలో కేటాయించిన లక్ష్యాలను చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలును చేసేందుకోసం ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. – ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకం అమలుకు సంబంధించి వ్యవసాయ, అనుబంధ శాఖలపై వివరాలను సమగ్రంగా తెలియజేశారు. జిల్లాస్థాయిలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రైమరీ సెక్టార్ శాఖలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను చేరుకోవడం జరుగుతోందన్నారు. పీఎం కిసాన్ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డ్, నేషనల్ మిషన్ నేచరల్ ఫామింగ్, పీఎంకృషి వికాస్ యోజన, తదితర పథకాల గురించి, జిల్లా ప్రొఫైల్ గురించి సమగ్రంగా వివరించారు. – ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, సిపిఓ అశోక్ కుమార్, ఏపీఎంఐపిపిడి రఘునాథరెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, సిరికల్చర్ డిడి విజయ్ కుమార్, ఫిషరీష్ డిడి చంద్రశేఖర్ రెడ్డి, కెవికె శాస్త్రవేత్త మల్లేశ్వరి, డ్వామా పిడి సలీమ్ భాష, డిసిఓ అరుణకుమారి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డీఆర్డీఏ పీడి శైలజ, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ సెల్ తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడిగా వి. శంకర్ రావు నియామకం.



**అనంతగిరి మండలం. నవంబర్ 27. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఏ.పీ ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ దొర ఆదేశాలు అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు ఆశీస్సులతో అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా వంజరపు శంకర్రావు నియమించడం జరిగిందని పార్టీ ఒక ప్రకటన జారీ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ నూతన ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా శంకర్రావు అను నన్ను నియమించినందుకు దొర. సుబ్బారావులకు పత్రికా ముఖంగా ధన్యవాదాలు తెలియజేస్తు న్నానని నూతన అధ్యక్షుడు శంకర్రావు గురువారం నాడు ప్రజా జ్యోతి దినపత్రికకు కలిసి తెలిపారు. అధ్యక్షుడు శంకర్రావు మాట్లాడుతూ ఎస్టీ సెల్ కమిటీ ఆధ్వర్యంలో అరకు ఇన్చార్జి దొర.పార్టీ అధ్యక్షులు సుబ్బారావుల సహకారముతో అనంతగిరి మండలంలో పార్టీ అభివృద్ధికి. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ విషయంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు. కార్యకర్తలు. అభిమానులు ప్రజలుసంపూర్ణ మద్దతు తెలపాలని కోరుతున్నానని ఏ ఒక్కరు మద్దతు లేకపోయినా సమస్యల పరిష్కారంలో విఫలం తప్ప సఫలం ఉండదని ఈ విషయం నాయకులు గమనించాలని మండలంలో విద్య. వైద్యం వ్యవసాయం. నీరు భూమివంటిఅనేక సమస్యలతో ప్రజలు ఆడుతున్నారని నేటికీ సమస్యలు పరిష్కారం కాలేనందున ప్రభుత్వ సహకారంతో ఎస్టీ సెల్ కమిటీ సమస్యలపై పోరాటం చేస్తుందని గత ప్రభుత్వం గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనందున నేడు ఈ దుస్థితి ఏర్పడిందని అధ్యక్షుడు ఆవేదన వ్యక్తం చేశాడు అదేవిధంగా అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో అధికారులు గ్రామసభలు నిర్వహించ కుండా ఇష్టారాజ్యంగా అభివృద్ధి నిర్మాణాల బాధ్యత మైదాన ప్రాంత కాంట్రాక్టులకు అప్పగించి డబ్బులు దండుకుంటున్నారు తప్ప బాధ్యతగావ్యవహరించలేదనే ఆరోపణలు ఉన్నాయి ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అధ్యక్ష హోదాలో ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించడం జరుగుతుందని అధ్యక్షుడు స్పష్టంచేశాడు. అధ్యక్ష బాధ్యతలు అప్పగించినం దుకు ప్రతి ఒక్కరికి నా యొక్క హృదయపూర్వక నమస్కారాలు కృతజ్ఞతలు.

## వైయస్ జగన్ ని మరోసారి ముఖ్యమంత్రి గా చూడడమే మా ఆశయం

**– సత్య సాయినాథ్ శర్మ**

**సత్య సాయినాథ్ శర్మ సేవలను ప్రశంసించిన జగన్మోహన్ రెడ్డి**



**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మిమ్మల్ని మరలా ముఖ్యమంత్రిగా చూడడమే తమ ఆశయమని అందుకోసం ఎటువంటి త్యాగాల కైనా సిద్ధమని వైసిపి రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు కమలాపురం నియోజకవర్గ ప్రజా నాయకుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో అన్నారు.జగన్ మోహన్ రెడ్డి కడప జిల్లా మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం నాడు పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో ఆయనను సత్య సాయినాథ్ శర్మ కలిశారు.వైసిపి రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడుగా నియమించినందుకు పార్టీ అధినేతకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సత్య సాయినాథ్ శర్మ పార్టీ కోసం చేస్తున్న సేవలను జగన్ మోహన్ రెడ్డి ప్రశంసించారు. పార్టీ పటిష్టతకు ఇంకా జోష్ గా పనిచేసి ముందుకెళ్లాలని, కార్యకర్తలకు ఇంకా తగినంత అందుబాటులో ఉండి సేవ చేయాలని సూచించారు.పార్టీ ఇన్చార్జ్ నరేన్ రామాంజుల రెడ్డిని ఉత్సాహంగా ముందుకు నడిపించాలని కోరారు.పార్టీ తనకిచ్చిన బాధ్యతలను స్వచ్ఛందంగా నిజాయితీగా నిర్వర్తించి పార్టీ పటిష్టతకు తన వంతు కృషి శాయశక్తుల చేస్తానని జగన్ మోహన్ రెడ్డితో సాయినాథ్ శర్మ పేర్కొన్నారు. పార్టీ రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడిగా తన వంతు సేవలను పార్టీ ఎక్కడ చెబితే అక్కడ రాష్ట్రవ్యాప్తంగా వినియోగించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ మేరకు జగన్ మోహన్ రెడ్డి సంతోషంతో సాయినాథ శర్మతో కరచాలనం చేసి త్వరలో తాడేపల్లిలో కలవాలని సూచించారు. జగన్మోహన్ రెడ్డి తనను ఆదరించిన తీరుపట్ల సాయినాథ్ శర్మ సంతృప్తి వ్యక్తం చేశారు.

## గృహప్రవేశానికి గుడిబండ కార్యదర్శి ఆశీస్సులు




**గుడిబండ, (ప్రజా జ్యోతి) నవంబర్ 27:** మడకశిర పట్టణంలో గురువారం ఉదయం నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చబడింది. మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు బంధువులు వెంకటేష్, గీత దంపతులు తమ స్వగృహ ప్రవేశాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితుల సమక్షంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు ధర్మపత్ని ఉమాదేవి హాజరై, వెంకటేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఇంటి నిర్మాణ విశేషాలు, కుటుంబ అభివృద్ధిపై అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుడిబండ మండల టీడీపీ కార్యదర్శి డి. శ్రీనాథ్ మూర్తి మాట్లాడుతూ బి”ఇల్లు ఒక్క నిర్మాణం మాత్రమే కాదు, అది ప్రతి కుటుంబానికి కలల నిలయం. వెంకటేష్ కుటుంబం సుఖసంతోషాల తో, ఆరోగ్యంగా జీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను. ఈ గృహప్రవేశం జీవితంలో కొత్త ఆరంభానికి నాంది కావాలి” అని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బుదిపల్లి టిడిపి నాయకులు జై రామప్ప, డీలర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను మరింత వైభవంగా మార్చారు. అనంతరం అతిథులకు విందు ఏర్పాటు చేయబడింది.

# వాల్మీకుల ఎస్టీ అంశం పైన పార్లమెంటులోనా ప్రస్తావన చేయండి:

**బివిఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ల అంజి**

**ప్రజా జ్యోతి పత్తికొండ** బోయ వాల్మీకి సమితి బివిఎస్ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కర్నూలు జిల్లా ఇన్చార్జి యోగేష్ కు వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ అంశంపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం బోయ వాల్మీకి సమితి బివిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ళ అంజి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారు 2018 లో మడకశిరలో మరియు 2023 జోడి యాత్ర సందర్భంగా కర్నూల్ జిల్లా కు వచ్చినప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వాల్మీకుల ఎస్టి పునర్దన చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కేంద్రంలో నా కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాలేదు కానీ పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హెూదాలో ఉన్నారు. పార్లమెంటులో వాల్మీకి అంశాల పైన ప్రస్తావించాలి. మా వాల్మికుల ఎస్టీ రిజర్వేషన్ పునర్ధన అంశం పైన సభల లో, యాత్రల సందర్భంగా మరియు ఎన్నికలు సమీపం వచ్చినప్పుడు మాత్రమే కాంగ్రెస్ పార్టీ మాట్లాడడం జరుగుతుంది. అధికారంలో లేకపోయినా



కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హెూదాలో ఉన్నారు కాబట్టి మా వాల్మీకిల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ అంశం పైన పార్లమెంటులోనా ప్రస్తావన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బివీఎస్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులు మహేందర్ నాయుడు, దూదికొండ ఏవి నాయుడు, పెద్దవూల్తి తాయన్న, ఎద్దులదొడ్డి , తుగ్గలి హనుమంతు తదితరులు పాల్గొన్నారు

# భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూములు దోపిడి
౨రెవిన్యూ యంత్రాంగం సహకారం
౨ ప్రభుత్వ భూములను సబ్ రిజిస్టర్ కార్యాలయలల్లో దొంగ రిజిస్ట్రేషన్ లో ఆపాలి
౨ ఆక్రమణకు గురైన భూములను వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
౨ ప్రభుత్వ భూములు పేదలకు పంచాలి
౨ సిపిఐ జిల్లా సమితి డిమాండ్

**అన్నమయ్య జిల్లా నవంబర్ 27 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భూ బకాసురులు రెవిన్యూ యంత్రాంగం సహాయంతో ఏదేచ్ఛగా కబ్జాలు చేస్తున్నారని ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమిస్తున్న వ్యక్తులు, వాటిని జిల్లాలో ఉన్నటువంటి సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో దొంగ రిజిస్ట్రేషన్ చేస్తున్న సబ్ రిజిస్టర్ ల పై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్, నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు గురువారం స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి చెందిన విలువైన ఆస్తులను కొంతమంది ప్రభావశీలులు, రియల్ ఎస్టేట్ లాబీలు అధికార పార్టీ నాయకులు అక్రమంగా స్వాధీనం చేసుకుని ప్రజా ప్రయోజనాలను నాశనం చేస్తున్నారని ప్రభుత్వ భూములు పాఠశాలలు, ఆసుపత్రులు, రహదారులు, ప్రజా సౌకర్యాల నిర్మాణానికి కేటాయిం చబడాల్సి ఉండగా, అవి వ్యక్తిగత లాభాల కోసం అన్యాయంగా వినియోగించబడుతున్నాయి. ఈ అక్రమ కబ్జాలు జిల్లా అభివృద్ధికి ప్రధాన అడ్డంకిగా మారాయి. జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ భూములపై తక్షణ సర్వే నిర్వహించాలి,
. అక్రమ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి జిల్లా ప్రజానీకానికి పారదర్శకంగా భూసమాచారం అందుబాటులో ఉంచాలని అక్రమ ఆక్రమణలను తొలగించి ఆ భూములను ప్రజా ప్రయోజనాల కోసం, భూమి లేని నిరుపేదలకు వినియోగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ భూములను జిల్లాలో ఉన్నటువంటి కొన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అక్రమంగా దొంగ రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని ఈ మధ్యకాలంలో పత్రికల్లో కూడా వరుస కథనాలు వస్తున్నాయని వారన్నారు అలాగే కొన్ని తాసిల్దార్ కార్యాలయలల్లో భూ కబ్జాదారులు ఇచ్చే ధనానికి సర్వేర్లు, వీఆర్వోలు చివరికి తాసిల్దార్ సైతం ప్రభుత్వ భూములను కొందరికి దోచిపెడుతున్నారని అలాంటి అధికారుల నిర్లక్ష్యం ఉంటే వారిపై కూడా విచారణ జరిపి చర్యలు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వ భూములు ప్రజల సంపద. వాటిని కాపాడటం ప్రభుత్వ బాధ్యత,దోచుకున్న



వాడికి దోచుకున్నంత కాకుండా జిల్లాలో దళితులు గిరిజనులు బహుజనులు అట్టడుగు వర్గాల వారు చాలా సంవత్సరాల నుండి తన సొంత కాళ్లపై నిలబడడానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని అనేకమార్లు స్థానిక తాసిల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్నప్పటికీ అర్హులైనటువంటి వారికి భూమి దక్కడం లేదని వారి దరఖాస్తులు ఆయా కార్యాలయాల్లో చెత్త బుట్టలో పడిపోతున్నాయని రాబోయే రోజులలో అర్హులైన పేదలందరికీ నివాసాలు నివాస స్థలాలు తన సొంత కాళ్ళ మీద వారు నిలబడ్డానికి వ్యవసాయ భూమి వారికి వచ్చేంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పోరాటం కొన సాగిస్తుందని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, సిపిఐ పట్టణ నాయకులు జగన్ బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాలకు అమరావతిలో భవనాలు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
బీసీ కార్పొరేషన్ల పాలకమండళ్ల నేతృత్వంలో ఆదరణ 3.0 అమలు
కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్న వైసీపీ : మంత్రి సవిత
వైసీపీలో బీసీలు పార్టీ అధ్యక్షులు కాగలరా..? : టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు
ఘనంగా సగర పాలక మండలి ప్రమాణ స్వీకారం

**విజయవాడ/అమరావతి :** అన్ని బీసీ కులాలకు అమరావతిలో భవనాలు నిర్మించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఆయా బీసీ కులాల కార్పొరేషన్ పాలక మండలి నేతృత్వంలోనే ఆదరణ 3.0 నిధులు వినియోగించనున్నట్లు వెల్లడించారు. బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో బీసీలను అన్ని రకాల వేధింపులకు గురయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. విజయవాడ నగరంలోని గొల్లపూడి బీసీ భవన్ లో సగర కార్పొరేషన్ పాలక మండలి ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుతో కలిసి మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల ఉన్నతే లక్ష్యంగా అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక గుర్తింపు తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. బీసీల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. బీసీల కుల వృత్తులకు ఆర్థిక భరోసా కలిగించేలా ఆదరణ 3.0 పథకాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని ఆయా బీసీ కార్పొరేషన్ల పాలక మండళ్ల నేతృత్వంలో అమలు చేయనున్నట్లు వెల్లడించారు.



**రాజ్యాధికారంలో బీసీల భాగస్వామ్యం**

రాజ్యాధికారంలో బీసీలను భాగస్వామ్యం చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి సవిత వెల్లడించారు. దీనిలో భాగంగా నామినేటెడ్, ఇతర పదవుల కేటాయింపుల్లో బీసీలకు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా అమరావతిలో అన్ని బీసీ కులాలకు భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడు గుర్రాల్లా పరుగులు తీయిస్తోందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ కూటమి విజయానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు.

**వైసీపీ తప్పుడు ప్రచ్ఛారాన్ని అడ్డుకోండి...**

కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచిని చూడలేక వైసీపీ విషం కక్కుతోందని, సోషల్ మీడియా, సొంత మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి సవిత మండిపడ్డారు. వైసీపీ విషపు ప్రచారాన్ని అడ్డుకోవాలని, ప్రజల్లో నిరంతరం ఉండి ప్రభుత్వం మంచిని వివరించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అయిదేళ్ల కాలంలో బీసీలను జగన్ అన్ని రకాలుగా వేధించారని, తప్పుడు కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేశారని మండిపడ్డారు. బీసీలను అన్ని



విధాలా అభివృద్ధి చేయాలన్నదే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ప్రధాన లక్ష్యమన్నారు.

**వైసీపీలో బీసీలు పార్టీ అధ్యక్షులు కాగలరా..?**

టీడీపీ బీసీల పార్టీ అని, తాను టీడీపీలో ఉండడం వల్లే పార్టీకి అధ్యక్షున్ని కాగలిగానని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తెలిపారు. బీసీ అయినప్పటికీ సీఎం చంద్రబాబు అందలమెక్కించారన్నారు. వైసీపీలో బీసీలు అధ్యక్షులు కాగలరా..? అని ప్రశ్నించారు. కార్యకర్తలకు ప్రాధాన్యమివ్వాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందన్నారు. కార్యకర్తలను విస్మరిస్తే సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సంహిం చబోరన్నారు. అంతకుముందు సగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, డైరెక్టర్లతో మంత్రి సవిత సమక్షంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఇతర అధికారులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకటగురుమూర్తి, అధిక సంఖ్యలో సగర సామాజిక వర్గీయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జారీచేసినవారు : రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యుల వారి కార్యాలయం

# ఆర్ఎస్ పెండేకల్ లా భారత కమ్యూనిస్టు పార్టీ తుగ్గలి మండలం జనరల్ బాడీ సమావేశం

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని ఆర్ఎస్ పెండేకల్ లొ భారత కమ్యూనిస్టు పార్టీ తుగ్గలి మండలం జనరల్ బాడీ సమావేశం పెండేక ఆర్ఎస్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అధ్యక్షత మండల సహాయ కార్యదర్శి సూరారెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి గిడ్డయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబి రసూల్ పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులకు కందులు గిట్టుబాటు ధర ప్రభుత్వం ఆరవేల రూపాయలు మంజూరు చేయగా కానీ రైతాంగం పెట్టుబడులకు కూడా సరిపోవు తక్షణమే ప్రభుత్వం దీనిపై కింటం 10000 రూపాయలు చొప్పున ప్రకటించాలని లేనియెడల ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చినంత వరకు భారత కమ్యూనిస్టు పార్టీగా పోరాడడానికి సిద్ధం కావాలని అత్యధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని దీనిపై తక్షణమే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు మాట్లాడడం జరిగినది సిపిఐ జిల్లా సమితి సభ్యులు రోలపాడు వెంకటేశు సిపిఐ తుగ్గలిమండల కార్యదర్శి సుల్తాన్ మండల సహాయ కార్యదర్శి హనుమేష్ నాగరాజు రంగన్న ఉమాపతి కాశి వినోదు పీరా సుంకన్న నాగేష్ తదితరులు పాల్గొన్నారు




## స్వర్ణ కమలాపురమే నా లక్ష్యం

- ఎమ్మెల్యే పుత్తా



**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ముఖ్యమంత్రి చంద్రబాబు కల్లగన్న స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యాన్ని సాధించే దిశగా కమలాపురాన్ని ముందుకు తీసుకువెళ్తామని ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి తెలిపారు. ప్రతి ఇంటికి తాగునీరు మెరుగైన విద్య ఆరోగ్యం అందించడమే కాకుండా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 లో భాగంగా మోడల్ నియోజకవర్గంగా స్వర్ణ కమలాపురంగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు.

## కడప ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ - ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం




**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ప్రజల నుండి నేరుగా వినతులు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందించిన అర్జీలను పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు అక్కడికక్కడే సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రథమ ప్రాధాన్యత అని వారు తెలిపారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నూతన గృహప్రవేశానికి హాజరైన గుంతకల్లు టిడిపి మైనార్టీలు

**గుంతకల్లు నవంబర్ 27 (ప్రజా జ్యోతి):**ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నూతన గృహప్రవేశ కార్యక్రమం మరియు ఎమ్మెల్యే తనయుడు యువనేత గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ శ్రీ గుమ్మనూరు ఈశ్వర్ కుమార్తె నామకరణం కార్యక్రమం లో ఆలూరు పట్టణము నందు ఎమ్మెల్యే స్వగృహం నందు ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం ని మరియు గుమ్మనూరు శ్రీనివాస్ ని, గుమ్మనూరు నారాయణ స్వామిని మర్యాద పూర్వకంగా గుంతకల్లు టిడిపి మైనారిటీ సోదరులు టెంకాయల షేక్ యూనుస్, మహమ్మద్ గుజిరి ఖాజా,పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ ఫజులు,అబ్బాస్ కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు.



## మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

- సీఐ రమణా రెడ్డి

**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మైదుకూరు అర్బన్ సిఐ కె.రమణారెడ్డి తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు పట్టణం లోని ఎంపీడీవో ఆఫీస్ నందు గల వెలుగు కార్యాలయం నందు మండల మహిళా సమాఖ్య సంఘాల లీడర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రభుత్వం, పోలీసులు చేయబడుతున్న కార్యక్రమాలు, హెల్ప్ లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డెంటల్ మెడిసిన్ లో డిస్టెన్షన్ హైయెస్ట్ ఫస్ట్ క్లాస్ మార్క్స్ రెండవ సంవత్సరం

**రాష్ట్ర స్థాయిలో సాధించిన చల్లా నివేదిత చౌదరి.**

**కళ్యాణదుర్గం బీ నవంబర్ 27 ( ప్రజా జ్యోతి) డివిజన్ ఇంఛార్జి శివ శంకర్.** కళ్యాణదుర్గం పట్టణ వాసి చెందిన జిల్లా వినియోగదారుల సంఘ గౌరవ అధ్యక్షులు సీనియర్ పొలిటిషిన్ చల్లా రాజశేఖర్ చౌదరి మనువరాలు చల్లా నివేదిత చౌదరి రెండవ సంవత్సరం " బ్యాచులర్ ఆఫ్ డెంటల్ సర్జరీ " పరీక్షల్లో రాష్ట్ర స్థాయి మూడవ స్థానంలో "డిస్టెన్షన్ లో 92% శాతం మార్కులు రావడం సంతోషంగా ఉందని అమ్మాయికి వారి తల్లి తండ్రులు రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కిషోర్ చౌదరి,సెలిన చౌదరి,అత్త విద్యుల్లత ,పెద్దనాన్నఉత్తమ జాతీయ ఉపాధ్యాయుఅవార్డు గ్రహీత కిరణ్ చౌదరి, వినయ, శ్రేయోభిలాషులు డాక్టర్ దేశం శ్రీనివాస్ రెడ్డి,జెర్నలిస్ట్ లింగప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మల్లికార్జున, ఓబుళరాజు, రోజ్లీ,మురళి,నారాయణ, మల్లి, ప్రో ఇన్ లైన్ జిమ్ కోఆర్డినేటర్ నవీన్ నిశ్చల్, పాస్టర్ డి,ఎన్,పాల్, ఇసయ్య, స్వరూప్, అర్థర్, జోసెఫ్ కిశోర్, ప్రవల్లిక, డాక్టర్ స్మైలీ హర్షిణి, చల్లా హేమంత్ చౌదరి, నిహారిక చౌదరి, ఇన్ఫినిటీ చైర్మన్ బద్దెనాయక్, ఇన్ఫిన్స్ చైర్మన్ విజయ్ కిషోర్ బాబ్జి, వన్నూరు స్వామి తదితరులు కేక్, పూతరేకులు తినిపించి నివేధిత కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





# ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రెస్ మీట్



**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నాలుగు రోజుల క్రితం ప్రొద్దుటూరులో బంగారు వ్యాపారి తనికంటి శ్రీనివాసులు, ఆయన తమ్ముడు తనికంటి వెంకటస్వామి లను కిడ్నాప్ చేసి , అత్యంత క్రూరంగా కొట్టిన విషయంలో విజయవాడ అడిషనల్ ఎస్పీ అని చెప్పుకున్న అనధికారిక వ్యక్తి వసంత్ ఎవరు... ప్రొద్దుటూరు డిఎస్పి ఏం చేస్తున్నారు? ప్రొద్దుటూరు డిఎస్పి కార్యాలయంలో వసంత్ అనే వ్యక్తి వచ్చి మాట్లాడారని మాకు సమాచారం ఉంది. మరి పోలీసు అధికారి కాకుండా తుపాకీ గురిపెట్టి నిరపరాదులను బెదిరిస్తారా? పక్కనే ఉన్న పోలీస్ అధికారులు ఏం చేస్తున్నారు? డిఎస్పి కి ఈ కేసు అంతా తెలుసు! త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసును వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు ఎందుకు బదిలీ చేశారు? సెక్షన్లు మారుస్తారే కానీ ఇలాంటి దుర్మార్గమైన చర్యకు పాల్పడేందుకే వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు కేసు మార్చారు. ప్రొద్దుటూరు వ్యాపారస్తులు గత ఐదు రోజుల నుంచి భయాందోళనకు గురవుతున్నామని తనకు ఫోన్ చేశారు. పట్టణంలోని బంగారు, వెండి వస్త్ర వ్యాపారులు , చాలా రకాల వ్యాపార సంస్థలు ఉన్నాయి.అందరూ మాకు ఇలాంటి సంఘటన జరిగితే మా పరిస్థితి ఏంటి అని భయాందోళనకు గురవుతున్నారు. ఎక్కడ ఏ అవాంఛనీయ సంఘటన జరిగిన తనకు ఫోన్ చేస్తే మీ ఇంటి వద్దకే నేను వస్తా ఏ సమయంలో అయినా తనకు ఫోన్ చేయండి. ఇకమీదట ఎలాంటి చర్యలు జరగకుండా శాసనసభ్యునిగా చూసే బాధ్యత నాదే! ఇలాంటి సంఘటన జరిగిన దానికి మేము సిగ్గుపడుతున్నాం! డీఐజీ దృష్టికి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం. ఒక అనధికారిక వ్యక్తి వద్ద తుపాకీ ఎలా వచ్చింది. దీనికి పూర్తి బాధ్యత ప్రొద్దుటూరు డిఎస్పి దే! అని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఉద్ఘటించారు.

# పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలి.

.ఉచిత వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.





**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** నిరంతరం విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద వహించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ సూచించారు. గురువారం నగరంలోని జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రిలో హైదరాబాద్ కు చెందిన చిరంజీవి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ చిరంజీవి హాస్పిటల్స్ కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు తమ వంతు సామాజిక బాధ్యతగా పోలీస్ సిబ్బంది కి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యత అని, వారు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని ఎస్పీ అన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కంటి చూపు సమస్యలు వంటివి ముందుగానే గుర్తించవచ్చని, ఇది సకాలంలో చికిత్స అందించడానికి, సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించడానికి సహాయ పడుతుందన్నారు. పోలీస్ కుటుంబాలు, రిటైరైన పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ వంతు సామాజిక బాధ్యతగా పోలీస్ సిబ్బంది కి వైద్య సేవలందించే అవకాశం కల్పించినందుకు హాస్పిటల్ వైద్యులు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ కి ధన్యవాదాలు తెలిపారు. ఇందులో గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం ఇ.సి.జి, 2 డి ఇకో, వెరికోసిస్ సమస్యలకు సంబందించిన డాప్లర్ స్కానింగ్, అలాగే నరాల సంబంధిత సమస్యలను గుర్తించడానికి ఎ.బి.ఐ, టి.బి.ఐ వంటి అత్యాధునిక పరీక్షలు నిపుణులైన వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్కిన్, ఆర్థో పెడిక్స్, జనరల్ సర్జరీ, ఎండోవాస్క్యులర్ సర్జన్ తదితర స్పెషలిస్ట్ వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. డా.కె.సంజీవ రావు(జనరల్, వెరికోస్ సర్జన్), డా. శిల్ప పొన్నాడ( డెర్మటాలజి), డా.కె.కృష్ణవంశీ(ఆర్థో), డా.జి.జయశ్రీ(జనరల్ సర్జన్), డా.సిద్దార్ధ రెడ్డి (జనరల్ సర్జన్) శిబిరం లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఎ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఎ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు, పోలీస్ యూనిట్ డాక్టర్ డా.రేష్మ, ఆర్.ఐ శ్రీశైల రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులు పాటించండి- పెట్టుబడి ఖర్చు తగ్గించండి

రైతన్న మీకోసం కార్యక్రమంలో- మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు, నవంబర్ 27 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలోని కానగూడూరు, కృష్ణంపల్లె గ్రామాల్లో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పెట్టుబడి ఖర్చులు తగ్గించాలని అనవసరమైన ఎరువులు పురుగు మందులు వాడరాదని అవసరం మేరకు వాడాలని భూసార పరీక్ష చేసి తద్వారా ఎరువులు వాడాలని పురుగులు తెగులు నివారణకు దాని ఉధృతిని బట్టి నివారణ చర్యలు తీసుకోవాలని.సాగు దిగుబడి పెంచ సూక్ష్మ పోషకాలు,నీటి పొదుపు అనగా డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ ద్వారా నీటి అందించడం.సాగులో దిగుబడి పెంచే పద్ధతులకు ప్రభుత్వము నుంచే అందించే పథకాలు అందిపుచ్చుకోవడము రైతుల అవగాహన పెంచుకోవాలని కోరారు.ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ కింద ఏటా 20వేల రూపాయలు జమ చేస్తుందని రైతు కుటుంబానికి అందులో భాగంగా రెండు విడతల్లో 14 వేల రూపాయలు జమ అయిందని 90% సబ్సిడీతో డ్రిప్పు మరియు స్ప్రింగ్ కలర్లు అందిస్తుందని, ప్రభుత్వ మద్దతు ధరతో వరి కొనుగోలు కేంద్రము ఏర్పాటు చేస్తున్నారని నష్టపోయిన ఉల్లి పంటకు హెక్టర్ కు 50 వేల రూపాయలు చెల్లిస్తున్నారని ఉద్యానవన పంటలు సాగు చేస్తే ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు శోభారాణి,పూర్ణచంద్రరావు మరియు రైతులు పాల్గొన్నారు.

## సంఘటన్ సుజన్ అభియాన్ కమిటీ జిల్లా పర్యటన ప్రారంభం





**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపోర్టర్** కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సరైన నాయకత్వం కలిగిన డిసిసి అధ్యక్షులను ఎన్నుకోవడానికి సంఘటన్ సుజన్ అభియాన్ కమిటీ జిల్లా కు రావడం జరిగింది. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి సరైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్ కన్యాకుమారి పార్లమెంటు సభ్యులు విజయ్ వసంత్ ఆధ్వర్యంలో జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ కమిటీలో ఏపీసీసీ నుండి లీగల్ చైర్మన్ సోమశేఖర్, ఉపాధ్యక్షులు నరసింహులు సభ్యులు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా మైదుకూరులో కడప రోడ్లో ఉన్న షాదీఖానా లో సమావేశం నిర్వహించడం అయినది. ఏఐసీసీ అబ్జర్వర్ కన్యాకుమారి పార్లమెంట్ సభ్యులు విజయ్ వసంత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ సారథంలోనే సాధ్యమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతి పాల్గొన్నారు. డిసిసి మాజీ అధ్యక్షులు జి శ్రీరాములు మరియు అన్ని మండలాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముత్తులూరు యూనియన్ బ్యాంక్‌ను ఐటీ విద్యార్థుల క్షేత్ర సందర్శన...




**రుద్రవరం నవంబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 9వ తరగతి 11వ తరగతి ఒకేషనల్ లో ఐటి హరి ఆధ్వర్యంలో ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. విద్యార్థులు ప్రాయోగిక అవగాహన పెంపొందించేందుకు భాగంగా ముత్తలూరు యూనియన్ బ్యాంక్‌కు ఫీల్డ్ విజిట్ ఏర్పాటు చేయబడింది. ఈ సందర్శనలో విద్యార్థులు బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఆన్‌లైన్ ట్రాన్సాక్షన్స్ , ఎటిఎం సీబీఎస్ సిస్టమ్ పనితీరు, బ్యాంకింగ్ సెక్యూరిటీ ఫీచర్లు, ఖాతా ప్రారంభ ప్రక్రియ, యూ పీ ఐ డిజిటల్ బ్యాంకింగ్ వంటి విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. యనియన్ బ్యాంకు స్టాఫ్, మేనేజర్ విద్యార్థులకు ముఖ్యమైన బ్యాంకింగ్ విధానాలు, సేవింగ్స్ అలవాట్ల ప్రాముఖ్యత, భవిష్యత్ కెరీర్ అవకాశాలపై విలువైన సూచనలు అందించారు. ఈ ఫీల్డ్ విజిట్ ద్వారా విద్యార్థులు బ్యాంకింగ్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాలు, టెక్నాలజీ వినియోగం, ఫైనాన్షియల్ లిటరసీ వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన బ్యాంక్ మేనేజర్ సిబ్బంది, ప్రిన్సిపాల్ రజినీ ,ఐటీ ఫ్యాకల్టీ, కోఆర్డినేటర్స్ మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.

## అక్రమంగా ఏటి గట్టును మట్టితో పూడ్చడంతో ప్రమాద భరితంగా మారిన విద్యుత్ తీగలు



**తాళ్లపూడి, నవంబరు 27 , ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం ప్రక్కిలంక ఆంజనేయస్వామి గుడి ప్రక్కన గట్టు పైనున్న విద్యుత్తు స్తంభం నుండి వైర్లు భూమికి తాకేలా ఏడు అడుగుల ఎత్తులో ప్రమాద భరితంగా ఉన్నాయి. పక్కనే గుడి ఉన్న కారణంగా భక్తులు ఎవరైనా సరే ఆదమరిచి అటుగా వెళితే ప్రమాద బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదం జరగక ముందే అధికారులు దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు . ఏటి గట్టును కొంతమంది మట్టితో పూడ్చి లెవెల్ చేసి ఆక్రమించుకునే సందర్భంలో రోడ్డు ఎత్తు పెరిగి విద్యుత్ వైర్లు కిందకు వచ్చి ప్రమాదపరితంగా మారిందని దీనిపై ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు

## కరిగానిపల్లి లో జడ్పీ సీఈవో పర్యటన.



**కళ్యాణదుర్గం బీ నవంబర్ 27 ( ప్రజా జ్యోతి) కళ్యాణదుర్గం ఇంఛార్జి మంజునాథ్.** కుందుర్పి మండలం కరిగానిపల్లి పంచాయతీలో ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవిఆర్ఎస్) అనేది ఆటోమేటెడ్ టెలిఫోనీ వ్యవస్థ,ఇది కాలర్లతో సంభాషిస్తుంది, సమాచారాన్ని సేకరిస్తుంది మరియు కాల్‌లను తగిన గ్రహీతకు మళ్లిస్తుంది ఇందులో భాగంగా జడ్పీ సీఈవో శివశంకర్ గురువారం నాడు కరిగానిపల్లి గ్రామంలో జడ్పీ సీఈవో పర్యటించి,గ్రామం లో తడి చెత్త,పొడి చెత్త, గురించి ప్రజలకు అవగాహన చేయడం జరిగినది.గ్రామంలోని వీధులు పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి అంటు వ్యాధులు,విష జ్వరాలు, సీజనల్ వ్యాధులు, రాకుండా ఉంటాయని తెలియజేశారు.అలాగే చెత్త సేకరణ కేంద్రాన్ని పరిశీలించి,అందులో పనిచేసే,వారిని దానిగురించి కొన్ని విషయాలు అడగడం జరిగింది. తరువాత వర్మీ కంపోస్ట్ తోట్టెలను పరిశీలించి ఫొటోలు తీసుకోవడం జరిగింది ,అనంతరం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు.తనిఖీ కోసం తొలిసారిగా విచ్చేసిన ఆయనను,గ్రామంలోని యువకులు,రాజన్న, మోహన్, చిరంజీవి,ఈరన్న, మా గ్రామానికి,దుర్గమ్మ గుడి దగ్గర నుండి మండల పరిషత్ స్కూల్ వరకు,డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని జడ్పీ సీఈఓ కి విన్నవించారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో మాదవి,లక్ష్మి శంకర్, ఈఓఅర్డి రామాంజినేయులు,పంచాయతీ కార్యదర్శి,నవీన్ కుమార్, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్, జనంపల్లి నాగేంద్ర,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 01 న ప్రపంచ ఎయిడ్స్ డే కార్యక్రమం



**ఆళ్లగడ్డ నవంబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాలప్రకరం నంద్యాల జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం మరియు నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వారి సూచనలతో డిసెంబర్ 1 న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే ప్రపంచ ఎయిడ్స్ దినం కార్యక్రమం లో అందరూ భాగస్వాములు కావాలని ఆళ్లగడ్డ ఏరియా ఆసుపత్రి సూపరింటెడ్ డాక్టర్ మీ. సుజాత గారు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత ఇందులో పెద్దమొత్తం లో పాల్గొనాలని అన్నారు. అలాగే హెచ్ ఐ వి ఎయిడ్స్ నియంత్రణలో భాగస్వామ్యం కలిగిన ప్రతి స్వచ్ఛంద సంస్థ ఇందులో పాల్గొనాలని అన్నారు. ప్రతి ఒక్కరి భాగస్వామ్యం తోనే ఎయిడ్స్ నిర్మూలన సాధ్యమని అన్నారు. చైతన్య ఎడ్యుకషనల్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ సొసైటీ వారు నిర్వహించే ర్యాలీ కార్యక్రమానికి హాజరు కావాలని సంస్థ సిబ్బంది ఆహ్వానించారు. హెచ్ ఐ వి ఎయిడ్స్ విషయం లో సమాచారం అవగాహన పొందడం ద్వారా జీవితం సురక్షితంగా ఉంటుందని ప్రతి ఒక్కరు విధిగా హెచ్ ఐ వి పరీక్షలు ఉచితంగా ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి లో పొందవచ్చు అని అన్నారు.

## మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ పూజారి తిమ్మప్పను సన్మానించిన ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు మల్లెల తిప్పేస్వామి.

దళిత బిడ్డకు అవకాశం ఇవ్వడం పై హర్షం వ్యక్తం చేసిన కుటుంబీకులు, మిత్రులు.



**కళ్యాణదుర్గం : నవంబర్ 27 ( ప్రజా జ్యోతి). కళ్యాణదుర్గం డివిజన్ ఇంఛార్జి శివ శంకర్.** నేడు స్థానిక శ్రీ సాయిరాం ఇండియన్ కార్యాలయంలో ఏజెన్సీ నిర్వాహకులు మల్లెల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ పూజారి తిమ్మప్పకి మిత్రులతో కలిసి ఘన సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఒక దళిత బిడ్డకు పుర ప్రముఖుడిగా అవకాశం కల్పించడంపై ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.మున్సిపాలిటీ ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి కి కృషి చేసి పార్టీ పెద్దలు నమ్మకాన్ని కాపాడుకోవాలని సూచించారు.పూజారి తిమ్మప్ప మాట్లాడుతూ ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు.నాపై నమ్మకం పెట్టి ఇంచార్జ్ చైర్మన్ గా అవకాశం ఇవ్వడం పై దళిత జాతి మొత్తం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబుకి రుణపడి ఉంటుందన్నారు.ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు నాయకత్వం లో మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా అన్నారు. సన్మానించిన వారిలో రంగస్వామి ఆచారి,ఐదుకల్లు భాస్కర్,రఫిక్,కొత్తూరు ఈరన్న, రామాంజినేయులు లు ఉన్నారు.

## రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం బొంది మడుగుల గ్రామంలో పత్తికొండ శాసనసభ్యులు శ్రీ కెఈ శ్యాం కుమార్ గారి ఆదేశాల మేరకు బొందిమడుగుల గ్రామంలో నిర్వహించడం జరిగింది గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు పాల్గొని రైతుల ఇంటింటికి తిరిగి ప్రభుత్వం నిర్వహిస్తు న్నటువంటి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నదాత సుఖీభవ అదేవిధంగా పంటలు ఏ విధంగా పండించాలి పంటలు పండించడానికి ఖర్చు తగ్గించడానికి రైతాంగం ఎలాంటి ఇబ్బందులు పడకుండా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి విధివిధానాలను పంటలు మార్పిడి గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎడవల్లి తిమ్మప్ప , గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేందర్ నాయక్,అగ్రికల్చర్ ఎంపీఈ ఓ రంగయ్య, విలేజ్ ఆర్టికల్చర్ అసిస్టెంట్ కే గోపాల్,. దాదా కలందర్ బొందిమడుగుల నాయకులు మారెళ్ళ సొసైటీ డైరెక్టర్ బి మోహన్, యూనిట్ ఇన్చార్జి ప్రతాప్ యాదవ్, బొందిమడుగుల నీటి సంఘం అధ్యక్షులు రామాంజనేయులు,నునుసురాళ్ల గ్రామ నాయకులు ఎల్ల గౌడ్, బూతు కన్వీనర్ వి వీరేంద్ర, నాగేంద్ర, వెంకట్ రాముడు, నరేష్ గ్రామ రైతు సోదరులు గ్రామ కమిటీ గ్రామ నాయకులు మహిళా రైతులు తదితరులుపాల్గొన్నారు

# ఓ బి సి జన గణన చేపట్టాలి

: ఇమిడి లక్ష్మణ సాయి

**ప్రజా జ్యోతి డోన్ న్యూస్** ఓబీసీ జన గణన చేపట్టాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ విద్యార్థి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఇమిడి లక్ష్మణసాయి ఆధ్వర్యంలో డోన్ పట్టణం లోని స్థానిక వడ్డెర సంక్షేమ సంఘం కార్యాలయం నందు ఓబీసీ జన గణన అనే అంశంపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, వైస్సార్సీపీ నాయకులు డోన్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, వడ్డేర సంక్షేమ సంఘం డోన్ నాయకులు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ డోన్ నియోజకవర్గ ఇంచార్జి గార్లపాటి మద్దిలేటి , జనార్ధన్, సి.పి.ఐ పార్టీ మండల అధ్యక్షుడు నాగరాజు కుమ్మరి సంఘం నాయకులు కుమ్మరి రాజు, శాలివాహన సంఘం నాయకులు ఓబులేసు, మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి, ఎమ్మార్పీఎస్ నాయకులు భూమన నాగన్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు చిన్న రాయుడు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా హుస్సేనప్ప తదితర నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ దేశంలో సింహాలు, పులులు, జింకలు, పశువులు, చెట్లు, ఇలా ప్రతివాటి లెక్కలు ప్రభుత్వం దగ్గర ఉన్నాయి. ఎప్పటికప్పుడు వాటిని లెక్కిస్తూనే ఉన్నారు, కానీ దేశం లో ఓబీసీ ల కుల ఆధారిత జన గణన చేయక పోవటం వెనక పాలకుల కుట్ర దాగి వుంది అని,1871 నుండి ఓబీసీ లో జన గణన పట్ల పాలకులు చేస్తున్న కుట్రల గురించి ఓబీసీ లు తెలుసుకోవాలని ఆమె అన్నారు. బి ఎ ఎం సి ఈ ఎఫ్ మరియు నేషనల్ ఓబీసీ మోర్చా ల ఆధ్వర్యంలో ఓబీసీ లో కుల ఆధారిత జన గణన చేయాలని డిమాండ్ చేస్తూ,1871 నుండి ఆ తరువాత స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ఓబీసీ ల కుల ఆధారిత జన గణన ఎందుకు చేపట్టలేదు కుల ఆధారిత జన గణన యొక్క అవశ్యకత మరియు దాని వలన ఓబీసీ లకు కలిగే ప్రయోజనాల గురించి క్లుప్తంగా వివరిస్తూ డిసెంబర్ నెల 14 వ తేదీన కర్నూలు నందలి జిల్లా పరిషత్ హాల్ నందు జరుగు ఓబీసీ సభలో ఓబీసీ లు ఎస్సీ ఎస్టీ మైనార్టీ లు



పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజా కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ కుల సంఘాలను చైతన్య పరిచి 14వ తేదీ జరగబోయే ఓబీసీ కుల ఆధారిత జన గణన జరిగే వరకు బీసీలందరూ చైతన్యమై ఇటువంటి సమావేశాలను జయప్రదం చేయాలని ఆ విధంగా వారు బీసీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు ఆకుతోట పద్మావతి, డోన్ మండల కమిటీ సభ్యులు షేకున్ బి, లక్ష్మేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లులను తనిఖీ చేసిన తహసిల్దార్ లక్ష్మీ లావణ్య




**తాళ్లపూడి, నవంబర్ 27 ,ప్రజాజ్యోతి న్యూస్** ధాన్యంత తరలింపులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని ఉన్నతాధికార ఆదేశాల మేరకు తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామంలో ఉన్న రైస్ మిల్లును తాహసిల్దార్ లక్ష్మీ లావణ్య తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు ప్రక్రియ సక్రమంగా అమలవుతుందా లేదా అనే విషయాన్ని అలాగే గోనె సంచులు సమయానికి ఇస్తున్నారా లేదా అనిరైతులను అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా కేంద్రం నుంచి వచ్చిన ధాన్యాన్ని సకాలంలో దిగుమతి చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని రైస్ మిల్లు యజమానులకు ఆదేశాలు జారీ చేశారు

# జిల్లా కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం..



సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ సక్రమంగా చేపట్టి పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలి
సానుకూల ప్రజా దృక్పథం మరింత మెరుగయ్యేలా అధికారుల పని తీరు ఉండాలి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అనంతపురం, నవంబర్27:(ప్రజాజ్యోతి ప్రతినిధి)** – ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం సాయంత్రం వరి ధాన్యం సేకరణ, సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, రియల్ టైమ్ గవర్నెన్స్, సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు తదితర అంశాలపై వీడియో సమావేశం ద్వారా సంబంధిత కార్యదర్శులు, ఉన్నతాధికారులతో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. – అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. – వీడియో సమావేశం అనంతరం సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సానుకూల ప్రజా అవగాహనకు సంబంధించి మహిళల పట్ల క్రైమ్ తగ్గించడంపై, పారిశుధ్యం, అన్న క్యాంటీన్ల నిర్వహణలో మరింత పురోగతి తీసుకురావాలన్నారు. ఆర్టీజీఎస్ లెన్స్ నుండి మాత్రమే సమీక్షలు జరగనున్న నేపథ్యంలో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పక్కాగా అప్లోడ్ ఉండాలని, ఏజెంట్ స్పేస్ డాక్యుమెంట్ల అప్లోడ్ నందు మరింత పురోగతి, డేటా వినియోగం ఉండాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో రక్షిత త్రాగునీరు అందుబాటులో ఉండేలా ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు, నిర్వహణతో పనిచేసేలా చూడాలని, టాయిలెట్లు నిర్వహణ సక్రమంగా రన్నింగ్ ఉండాలని, వంటగదిలో శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పక్కాగా ఉండాలని, పిల్లల ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేపట్టాలని, వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల పర్యవేక్షణ కొరకు అందుబాటులో పూర్తిగా ఏదైతే యాప్ రానున్నదో దాని ద్వారా మరింత పక్కాగా సంక్షేమ వసతి, గురుకుల పాఠశాలలను పర్యవేక్షణకు అవకాశం ఉంటుందన్నారు. మంజూరైన టాయిలెట్ల నిర్మాణంలో పురోగతి ఉండాలని, ఎలాంటి ఫుడ్ పాయిజన్, డయేరియా సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తగా పర్యవేక్షణ ఉండాలని సూచించారు. – ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో డిఎండబ్ల్యుఓ రామ సుబ్బారెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, డిఎస్పీ మహబూబ్ భాష, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, ఈఈ షాకిర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ విద్యుత్ శాఖ నూతన డి ఈ ఈ గా శ్రీనివాసులు బాధ్యతలు..



**ఆళ్లగడ్డ నవంబర్ 27 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలో రైతులకు, విద్యుత్తు వినియోగదారులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆళ్లగడ్డ విద్యుత్ శాఖ డి ఈ ఈ శ్రీనివాసులు తెలిపారు. నూతన డి ఈ ఈ గా ఆయన గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ సబ్ డివిజన్ లోని 6 మండలాల పరిధిలో విద్యుత్ శాఖకు సంబంధించి ఏ సమస్య ఉన్న పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వాటర్ యూజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూక నరసింహారెడ్డి, విద్యుత్ శాఖ అధికారులు నూతన డిఇఇ కి ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు.

## అంగన్వాడీలపై పనిభారం తగ్గించాలి

సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర



**ప్రజా జ్యోతి పత్తికొండ** అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం ఆదోనిలో శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నా కార్యక్రమానికి పత్తికొండ ప్రాజెక్టు అంగన్వాడి టీచర్లు వెళ్తున్న దృష్ట్యా పత్తికొండ సి డి పి ఓ లలిత కు సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర ఆధ్వర్యంలో అనుమతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలకు పని భారం తగ్గించాలని 26000 గౌరవ వేతనం ఇవ్వాలని టుజీ సిమ్ముల స్థానంలో ఫైవ్ జి ట్యాబులను ఇవ్వాలని ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాను అంగనవాడి టీచర్లు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోపాల్, అంగన్వాడి టీచర్లు సోమేశ్వరి, సాజియా, కృపమ్మ, కాశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ జిఓను రద్దుచేయాలి

పెనుగొండలో 29,30 తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

**పోడూరు, నవంబర్27,ప్రజాజ్యోతి న్యూస్ రిపోర్టర్ (కేకే ఆర్ వెంకట్ ).**దేశవ్యాప్తంగా లేబర్ కోడ్లు అమలుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ రద్దుచేసి చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. గురువారం పెనుగొండ గోంగూర తూము సెంటర్లో జరిగిన నిరసన కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ, వివో ఏలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నవంబర్ 29 30 తేదీల్లో పెనుగొండలో జరిగే పశ్చిమగోదావరి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో చేసిన ఉద్యమాలు, పోరాటాలు పై సమీక్ష ఉంటుందని భవిష్యత్తు కర్తవ్యాలను తీసుకుని కార్మికుల సమస్యలపై రానున్న కాలంలో ఉద్యమిస్తుందన్నారు. అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్స్ ను కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయడానికి ఆమోదించడం దుర్మార్గమన్నారు. కార్మికులకు చట్టపరమైన రక్షణ, కనీస వేతనం అమలు, నిర్ణీత పనిగంటలు లేకుండా పోతుందని అన్నారు. సమాన పనికి సమాన వేతనం లేకుండా వేధింపులతో మహిళలకు రక్షణ లేని ప్రదేశాల్లో రాత్రి సమయాన పని చేయించే చర్యలు యాజమాన్యాలకు కట్టపెట్టడం దారుణమని విమర్శించారు. రానున్న కాలంలో కార్మికులు బానిసత్వంలోకి గెంట బడతారని, కార్మిక వ్యతిరేక కార్మిక కోడ్లను రద్దు చేసే వరకు




ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షురాలు కానూరి తులసి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్కే పాదుషా, సిఐటియు జిల్లా నాయకులు నాగిశెట్టి గంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల దొడ్డి గ్రామంలో ఓటర్ వెరిఫికేషన్ నిర్వహించిన తాసిల్దార్ రవికుమార్



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని ఎద్దుల దొడ్డి గ్రామంలో గురువారం డిప్ ఓటర్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా డోర్ టు డోర్ వెళ్లి ఓటర్ సంబంధించిన విషయాలన్నీ ఓటర్లకు తెలియజేశారు,మరణించిన వాళ్ళు ఉంటే వారి ఓటును తొలగించడం.. లేదా నూతనంగా ఓటు హక్కును అప్లై చేసుకోవడానికి ఏ సర్టిఫికెట్స్ కావాలి అనే విధానంపై ప్రజలకు తాసిల్దార్ రవికుమార్, అవగాహన కల్పించారు. ఇక ఓటు కార్డులో మార్పులు చేర్పులుంటే వారికి ఎలా చేసుకోవాలో తెలిపారు, ఈ కార్యక్రమంలో వీఆర్వో తిమ్మయ్య, వెల్ఫర్ అసిస్టెంట్ పులి శేఖర్, మహిళా పోలీస్ శాంత కుమారి,మరియు తదితరులు పాల్గొన్నారు,

# నవ భారత్ సేవా సమాజ్ సంస్థ మరియు సెట్విన్ డిపార్ట్మెంట్


**తిరుపతి నవంబర్ 27 (ప్రజాజ్యోతి):**(ఎ.పి. ప్రభుత్వ యువజన వ్యవహారాలు) సహకారంతో తిరుపతిలోని పంచాయతీ కార్యాలయం సమీపంలోని అంబేద్కర్ కాలనీలోని మహిళలకు ఆర్ట్ క్రాఫ్ట్ మరియు టైలరింగ్లో ఒక నెల పాటు ఉచిత నైపుణ్య శిక్షణ పొందిన మహిళలకు ధృవీకరణ పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విభాగం తిరుపతి జిల్లా మేనేజర్ శ్రీ.మోహన్ కుమార్ గారు, నవ భారత్ సేవా సమాజ్, జనరల్ సెక్రటరీ రహమతుల్లా షరీఫ్ మరియు బ్యాంక్ తిరుపతి బ్రాంచ్ మేనేజర్ శ్రీమతి.జీవా గారు హాజరై, ఒక నెల ఉచిత ఆర్ట్ క్రాఫ్ట్ మరియు టైలరింగ్ శిక్షణ పొందిన 50 మహిళలకు విభాగంచే (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు) సర్టిఫికేట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విభాగం మేనేజర్-తిరుపతి జిల్లా, మోహన్ కుమార్ గారు మాట్లాడుతూ పట్టణ పేదరికానికి కారణంగా సాధారణ మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడిపోవడమే అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి కుటుంబాన్ని ఆదుకోవాలని మరియు వారి పిల్లల గొప్ప చదువులు చదివించుకోవాలని అన్నారు. నవ భారత్ సేవా సమాజ్ మహిళా సాధికారత కోసం నిరంతరం కృషి చేస్తోందని




అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పద్మ, ఎం.సుమలత, సురేఖ, అలేక్య, మౌనిక, నాగమణి, కల్పన మరియు వివిధ ప్రాంతాల నుండి శిక్షణ పొందిన ఇతర మహిళలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతు అన్న కు అండగా కుటమి ప్రభుత్వం

ఎమ్మెల్యే బీవీ జయంగేశ్వర్ రెడ్డి



**ఏమ్మిగనూరు నవంబర్ 27(ప్రజాజ్యోతి ):** రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు మండలం వెంకటగిరి గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పనితీరు పట్ల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మరియు సచివాలయంతో పాటు రైతు సేవ కేంద్రాలను సందర్శించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మల్లయ్య, ఎల్ఎల్ సి ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, గ్రామ టిడిపి నాయకులు వీరనాయుడు, నరసింహులు, వెంకటేశు నాగేష్, అధికారులు, ఏవో శివశంకర్, ఇరిగేషన్ అధికారులు జయన్న,రైతులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ శాఖా మాత్యులు పొంగూరు నారాయణ గారి శ్రమ, కృషి, కూటమి ప్రభుత్వం పేదలకు సొంత ఇల్లు కల ను నిజం చేస్తూ ఇచ్చిన టిడ్కో ఇళ్లు.

**నవంబర్ 27 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):** పేదలపై కక్ష కట్టినట్టు గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో హౌసెస్ ను వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది.సర్వాంగ సుందరంగా ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ గారి పర్యవేక్షణ లో రాష్ట్రం మొత్తం సర్వ సౌకర్యాలతో పూర్తి చేసి అందించనున్నారు.గృహ సముదాయం లో ఉన్న వారందరూ ఒక్కొక్క బ్లాక్ కు ఒక కమిటీ లాగా ఏర్పరచుకొని మెయింటైన్ చేసుకోవాల్సిన బాధ్యత ఉంది.కిషోర్ గునుకుల-జనసేన నెల్లూరు సిటీ 54 డివిజన్,భగత్ సింగ్ కాలనీ లో గల టిడ్కో హౌసెస్ వద్ద జనసేన పార్టీ దృష్టికి వచ్చిన పలు సమస్యల పై ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ గారి సూచనలతో గృహ సముదాయాన్ని జనసేన పార్టీ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,54 డివిజన్ నాయకులు సుల్తాన్,53వ డివిజన్ నాయకులు సురేష్ మరియు జన సైనికులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా టిడ్కో నివాసాల లో ఉంటున్న కొంతమంది గృహస్తులు మంచినీటి,డ్రైనేజీ సమస్యలను మున్సిపల్ శాఖ మాత్యులు, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే పొంగూరు నారాయణ గారి కార్యాలయానికి దృష్టికి తీసుకువచ్చి సత్వరమే సమస్యలను పరిష్కరించవలసిందిగా అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ 53వ డివిజన్ నాయకులు సురేష్ 54వ డివిజన్ సుల్తాన్ భాయ్,సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, నగర కార్యదర్శి హేమచంద్ర యాదవ్, నగర సంయుక్త కార్యదర్శి పసుపులేటి శరవణ,రెండవ డివిజన్ నాయకుడు నాగేంద్రబాలు,18వ డివిజన్ నాయకుడు వాకాటి వర్ధన్,16 డివిజన్ నాయకుడు తుమ్మల నరహరి



నగర,నాయకులు ఏలూరి కృష్ణమోహన్ రెడ్డి,తరుణ్,ఉమా మహేష్,కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల అరికట్టాల్సిన బాధ్యత మన అందరిదీ

: బాలల సంరక్షణ అధికారి కె.శ్రీనివాస్





**ప్రజాజ్యోతి డోన్ న్యూస్** నంద్యాల జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గురువారం డోన్ పట్టణంలో బాల్య వివాహ ముక్త్ భారత్ 100 రోజుల అవగాహన కార్యక్రమం లో భాగంగా డోన్ ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో డోన్ ప్రాజెక్ట్ స్థాయి అంగన్వాడీ హెల్పర్లతో బాల్య వివాహాల నిర్మూలన పై ఎచ్ ఈ ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సంస్థ సమన్వయంతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సంరక్షణ అధికారి కే.శ్రీనివాస్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు వివాహం చేయడం వలన చాలా రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. నిరక్షరాసులైన మహిళలకు అలాగే 8 నుండి 10వ తరగతి మధ్య చదువు ఆపేసిన పిల్లల తల్లిదండ్రులకు బాల్య వివాహం చెయ్యడం వల్ల కలిగే అనర్థాల పైన అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరు బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి గ్రామం లో అందరికీ అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే గ్రామంలో గ్రామ స్థాయి బాల్య వివాహాల నిషేధ మరియు పర్యవేక్షణ కమిటీలను తప్పకుండా ఏర్పాటుచేసి ప్రతినెల వాటిని నిర్వహించి బాల్యవివాహాలు లేని పట్టణంగా చేయాల్సిన బాధ్యత అందరి అధికారులపై ఉందని తెలిపారు. ప్రతి గ్రామంలో చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీనీ ప్రతినెల 1వ శుక్రవారం మరియు 3వ శుక్రవారం గ్రామలలో మహిళా సంరక్షణ కార్యదర్శి నిర్వహించాలని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన చూసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి , పోలీస్ హెల్ప్ లైన్100 కి, ఉమెన్ హెల్ప్ లైన్181 నంబర్లకు కాల్ చేసి చెప్పవచ్చు అన్నారు. చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సి డి పీ ఓ శంషాద్ బేగం మాట్లాడుతూ బాల బాలికల వయస్సు నిర్ధారణ వారి యొక్క జనన ధ్రువపత్రం లేదా స్కూల్ సర్టిఫికెట్ ద్వారానే పరిగణింపబడుతుందని, ఆధార్ కార్డులో ఉన్న వయసుని పరిగణించకూడదని తెలిపారు. . బాల్య వివాహాలను చేసిన, ప్రోత్సహించిన, హాజరైన వారిపై చట్టరీత్య శిక్షలు ఉంటాయని , లక్ష రూపాయలు జరిమానా మరియు రెండు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు ఫోక్సో చట్టం వర్తిస్తుందని తెలిపారు. అలాగే డీసీపీయు సామాజిక కార్య కర్త –ఓబులమ్మ మాట్లాడుతూ అనాథలు, వదిలివేయబడిన పిల్లలని , సరెండర్ పిల్లలను కానీ , ఎక్కడైనా చిన్న పిల్లలను పారేసిన అటువంటి పిల్లలను మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆధ్వర్యంలో నడపబడు తున్నటువంటి ప్రత్యేక దత్తత కేంద్రంలో ఉంచి ప్రభుత్వ సమస్త సి ఏ ఆర్ ఏ నిబంధన ప్రకారము పిల్లలను మంచి కుటుంబానికి దత్తత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెల్త్ ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా సంవయకర్త సంపత్ కుమార్ మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణకు ఒక ప్రణాళిక ద్వారా ముందడుగు వెయ్యాలని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా బాలికల చదువుకు కృషి చేయాలని తెలిపారు. కిషోర్ బాలికలతో గ్రూపులను తయారుచేసి బాలికలకు బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహనను పెంచాలని తెలిపారు. బాల్య వివాహాలను ముందుగానే గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా చాలా వరకు బాల్య వివాహాలు తగ్గుతాయని తెలిపారు. అనంతరం అంగన్వాడీ హెల్పర్ లతో బాల్య వివాహాలు లేని జిల్లాగా మార్చడం కోసం ప్రతిజ్ఞ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ సూపెర్వాజర్ లు శోభా రాణి , అరుణ, పరమేశ్వరి,శకుంతల, పాల్గొన్నారు

# రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల విలువ చేసే 29 పార్కు స్థలాలు
## ప్రజా ఆస్తులను కబ్జాదారుల వరం కాకుండా కాపాడటం అత్యంత సంతోషంగా ఉంది.

**నవంబర్ 27 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** "చంద్రన్న పార్కుల బాట" పేరుతో మొదటి దశలో 7 కోట్ల రూపాయల వ్యయంతో ప్రహరీగోడలు నిర్మాణం పూర్చిచేసి, 2వేల మొక్కలు నాటాము. భవిష్యత్తులో ఈ పార్కులను మరింత అభివృద్ధి చేస్తాము. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఒత్తిడిలు తట్టుకుని, ఎలాంటి ప్రలోభాలకులోను కాకుండా, అనేక రకాల ఇబ్బందులను అధిగమించి వందలకోట్ల విలువచేసే 29 పార్కు స్థలాలు భూకబ్జాదారులపరం కాకుండా ప్రజలకు అందించడం నా రాజకీయ జీవితంలో అత్యంత సంతోషాన్ని ఇచ్చింది. నాకు తృప్తిని ఇచ్చిన సంఘటనలలో ఇది ఒకటిగా భావిస్తున్నాను. మొదటిదశలో, "చంద్రన్న పార్కులు బాట" పేరుతో 7 కోట్ల రూపాయల వ్యయంతో 29 పార్కులకు ప్రహరీగోడలు నిర్మాణం పూర్చిచేశాము. అంతే కాకుండా అందులో 2వేల మొక్కలను నాటాము. రెండవ దశ క్రింద మరో నెల రోజుల్లో 29 పార్కులలో లైటింగ్ ఏర్పాటు చేయిస్తా. మూడవ దశ క్రింద ఈ 29 పార్కులలో వాకింగ్ ట్రాక్లు, బల్లలులాంటి కనీస వసతులతో "చంద్రన్న పార్కుల భాట" పేరుతో ప్రజలకు అంకితం చేస్తా. అయితే ఈ 29 పార్కులలో కనీస వసతులు కల్పించి ప్రజలకు అందించడం నా బాధ్యత. అక్కడ నుంచి ఆ పార్కుల ప్రాంతాలలో ఉన్న స్థానిక ప్రజలు, స్థానిక పార్కు అభివృద్ధి కమిటీలను పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసుకుని నిర్వహించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నాము. ఇందుకు ప్రజలు అందరూ కూడా పార్టీలకు అతీతంగా సహకరించాలని కోరుకుంటున్నాను. వందల కోట్ల విలువచేసే ప్రజా ఆస్తులు కబ్జాదారులపరం కాకుండా కాపాడి, ప్రజలకు అందించే ప్రయత్నానికి సహకరించిన అధికారులకు, ప్రతి ఉద్యోగికి ముఖ్యంగా నగర కమీషనర్ నందన్ ఓబులేష్ గారికి నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. రాబోవు రోజుల్లో మరిన్ని ప్రజల ఆస్తులను కబ్జాదారుల కబంధ హస్తాల నుండి ప్రజల సహకారంతో, అధికారుల సహకారంతో విముక్తి చేయిస్తానని మాట ఇస్తున్నాను. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్నిరకాలుగా సహకరిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, యువనేత నారా లోకేష్ గారికి, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ గారికి, ఆనం రామనారాయణ రెడ్డి గారికి, పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి, శాసనమండలి సభ్యులు బీద




రవిచంద్ర గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. మహనీయుల పేర్లు పెడదాం. ప్రజలారా పేర్లు సూచించండి. ఈ 29 పార్కులకు దేశం కోసం, ప్రజల కోసం, సమాజ హితం కోసం పనిచేసిన మహనీయుల పేర్లు పెట్టాలని నిర్ణయించాము. ఇందుకు తగుపేర్లు సూచించాల్సిందిగా ప్రజలను కూడా కోరుతున్నాను. ప్రజలు సూచించిన పేర్లతో ఆ పార్కులకు పేర్లు పెట్టడం జరుగుతుంది. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సాబీర్ ఖాన్, 33 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం హజరత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**రాయచోటి, నవంబర్ 27 ప్రజా జ్యోతి** సంక్షేమ హాస్టల్లో మరియు పాఠశాలలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ రైతుల నుండి ధాన్యం సేకరణ, ప్రజల నుంచి వివిధ అంశాలపై సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, గ్రామ మరియు వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా సిటిజన్ సర్వే, సంక్షేమ హాస్టళ్లలో పారిశుద్ధ్యం తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాయచోటి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ జిల్లాలలో గంజాయి ఉత్పత్తిదారులు మరియు సరఫరా చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్న క్యాంటీన్లలో పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. జి ఎస్ డబ్ల్యు ఎస్ సిబ్బంది ద్వారా ప్రజలందరికీ ఈ కేవైసీ సర్వే నిర్వహించాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా బియ్యం సేకరణ త్వరగా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలలలో కమ్యూనిటీ శానిటేషన్ సెంటర్ల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 10న ఘనంగా సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు.

**పోరాట యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మానం.**

**100 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది చారిత్రాత్మక ఉద్యమం...సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున.**



**కళ్యాణదుర్గం : నవంబర్ 27 ( ప్రజా జ్యోతి) కళ్యాణదుర్గం ఇంఛార్జి మంజునాథ్.** భూమికోసం ముక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కై నూరు సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులది చారిత్రాత్మక ఉద్యమమని, డిసెంబర్ 10వ తేదీన అనంతపురంలో జరుగు శత వసంతాల వేడుకల సందర్భం గా పోరాట యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున పిలుపునిచ్చారు. గురువారం అనంతపురం రోడ్డులోని సిపిఐ ఆఫీసులో సీనియర్ నాయకులు బి. కే గోపాల్ అధ్యక్షతన పార్టీ కార్యదర్శులు సహాయ కార్యదర్శిలు ప్రజాసంఘాల నాయకుల సమావేశం లో నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 10న అనంతపురంలో ని లలిత కళాపరిషత్తులో జరుగు సిపిఐ ఆవిర్భావ 100 సంవత్సరాల వేడుకలలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవర గుడి జగదీష్ తదితరులు యోధుల కుటుంబాలకు ఆత్మీయ సన్మాన సభలో పాల్గొంటారు అన్నారు. సిపిఐ 100 సంవత్సరాలలో అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. సిపిఐ దేశ స్వాతంత్ర ఉద్యమంలో అగ్ర గామిగ నిలిచిందని, ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం కోసం, ఉద్యమిస్తూనే మత ఉన్మధ విధానాలను ఎండగట్టింది అన్నారు. జిల్లాలో లక్షలాది ఎకరాల శివ యజమా భూమి పేదలకు పంచింది అన్నారు. భూస్వాములకు ఎదురొడ్డి పేద ప్రజలకు భూమిని పంచిన ఘనత సిపిఐ ది అన్నారు. సాగునీరు, తాగునీరు కోసం సాగునీటి ప్రాజెక్టుల కోసం, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికై, కృష్ణ జలాలు కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. హత్య రాజకీయాలకు వ్యతిరేకంగా, వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. నివాస స్థలాలు పక్క ఇళ్ల కోసం అనేక ఉద్యమాలు నిర్మించడమే గాక వేలాది మందికి గుడిసెలు వేయించి ఆశ్రయం కల్పించింది అన్నారు. ఎంతో పోరాట ఘన చరిత్ర కలిగిన సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు డిసెంబర్ 10న అనంతపురంలో జరుగుతాయని పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండల కార్యదర్శి నాగరాజు నాయక్ శెట్టూరు మండల కార్యదర్శి తిమ్మరాయుడు కుందుర్పి మండల సహాయ కార్యదర్శులు రామదాసు. ఈరన్న కళ్యాణదుర్గం మండల సహాయ కార్యదర్శులు వెంకటేశులు శ్రీనివాసులు నాయక్ కంబదూరు మండల సహాయ కార్యదర్శి చిక్కన్న రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నాగభూషణం వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా అధ్యక్షులు బిసలప్ప మహిళా సమాఖ్య తాలూకా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి, కవిత పట్టణ సహాయ కార్యదర్శులు బుడెన్, సల్లవుద్దిన్, అనుంపల్లి తిమ్మ రాయుడు బ్రహ్మసముద్రం మండల సహాయ కార్యదర్శి రాంబాబు. నాయకులు నాగరాజు ఈరన్న కామ్రేడ్ బంగి ఎర్రి స్వామి కామ్రేడ్ తిమ్మప్ప కుటుంబాలను సమావేశమునకు ఆహ్వానిస్తున్న సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ సహాయ కార్యదర్శి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గం లో రెండు బస్సులు ఢీ.



**రాయదుర్గం నవంబర్ 27 ( ప్రజా జ్యోతి) రిపోర్టర్ మంజునాథ్.** రాయదుర్గం లోని కదిరంపల్లి టోల్ గేట్ సమీపంలోని గురువారం ఉదయం ప్రైవేటు మరియు ఆర్టీసీ బస్సు ఢీ కొన్నాయి. ఈ ఘటనతో పలువురు ప్రయాణికులతో పాటు అదే సమయంలో రోడ్డు పక్కన వెళుతున్న ద్విచక్ర వాహన దారుడికి గాయాలయ్యాయి.ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసే సమయంలో వెనుక నుంచి వస్తున్న ప్రైవేటు బస్సు ఢీ కొన్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. అక్కడ ఉండే క్షతగాత్రులను రాయదుర్గంలో ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పైప్ లైన్ సమస్యలపై అవగాహన సదస్సు



**పోదూరు, నవంబర్ 27,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోదూరు మండలం కవిటం గ్రామంలో పైప్‌లైన్ సమస్యలపై ఒఎన్ జిసి కవిటం గ్రామ ప్రజలకు గురువారం అవగాహన కార్యక్రమంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ ఈసందర్భంగా పాల్గొని మాట్లాడుతూ పైప్ లైన్ ల లికేజీ ల వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు తెలియజేసారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, ఒ ఎన్ జి సి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.


## భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు..

**జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి.....**



**చాగలమర్రి, నవంబర్ 27( ప్రజా జ్యోతి న్యూస్ )** పాఠశాలలలో మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు తయారుచేసే భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని ప్రధానోపాధ్యాయులను హెచ్చరించారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పెద్ద భోదనం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు, విద్యార్థుల సామర్థ్యాలు, అపార్ ఐడి, జనరేషన్ స్థితి, కిచెన్ గార్డెన్ వంటి అంశాలను పరిశీలించారు. మద్దూరు ప్రధానోపాధ్యాయులు సొంత నిధులతో పెయింటింగ్ వేయించడం ప్రశంసించారు. అపార్ ఐడి జనరేషన్, బోధన ఉపకరణాల ఉపయోగం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇద్దరు ప్రధానోపాధ్యాయులు కలిసి రూ. 1,85,000 వ్యయంతో తరగతి గదుల్లో గ్రానైట్ వేయించారన్నారు. విద్యార్థుల గుర్తింపు కార్డులను తయారుచేసి ఇవ్వడం అభినందించారన్నారు.


## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి టి.రాజేష్




**గుంతకల్లు నవంబర్ 27 (ప్రజా జ్యోతి):** పట్టణంలో స్థానిక సరస్వతి కాలేజ్ నందు మొద టి సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థి రాజేష్, ఈనెల 23,24 తేదీలలో విన కొండ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ 69వ ఎస్ జి ఎఫ్ 17 విభాగంలో పాల్గొన్న రాజేష్ 200 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో నూ మొదటి స్థానం, 4x100 రిలే లో మొదటి స్థానం సాధించడం జరిగింది. మూడు విభాగాల్లోనూ మొదటి స్థానం సాధించి రాజేష్ ను పథకాలతో సన్మానించి, విద్యార్థిలో ఉన్న ప్రతిమను గుర్తించిన కోచ్ లు ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో డిసెంబర్ 13,14,15, తేదీలలో నిర్వహించే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యం వారు మాట్లా డుతూ మా కాలేజీకి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం మా కాలేజీకి మాకు చాలా గర్వకా రణమని,ముమ్ముందు రాజేష్ అన్ని విభాగాల్లో సత్తా చాటి అన్ని రంగాలలో విజయం సాధించాలని, గొప్ప స్థాయికి ఎదగాలని మా కాలేజీ యాజ మాన్యం తరఫున కోరుకుంటు న్నామని తెలియజేశారు. మరియు విద్యార్థి తల్లిదండ్రు లు మాట్లాడుతూ మా రాజేష్ ఈ స్థాయికి రావడం ముఖ్యం గా కోచ్ దొరై స్వామి సహకార మే నని, మా బాబును అభినం ది స్తున్న ప్రతి ఒక్కరికి హృద యపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## బాపట్ల షాదీఖానా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**ముస్లిం సమాజ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వర్మరాజు**




**బాపట్ల నవంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణ మార్కెట్ ప్రాంతంలోని షాదీఖానా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి శు భాకాంక్షలు తెలిపారు. ప్రెసిడెంట్‌గా షేక్ అబ్దుల్ రషీద్, సెక్రటరీగా సయ్యద్ ఆజాద్, సభ్యులుగా షేక్ సిరాజ్, షేక్ గఫార్, సయ్యద్ షమీమ్, పఠాన్ షాహినా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్మరాజు మాట్లాడుతూ ముస్లిం సమాజం అభివృద్ధి, ఐక్యత మరియు సంక్షేమం పట్ల ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో పనిచేస్తోందని అన్నారు. యువత విద్య, స్కిల్ డెవలప్మెంట్, చిన్న వ్యాపారాల అభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. షాదీఖానా వంటి సామాజిక వేదికలు ఐక్యతకు ప్రతీకలని, కమిటీ పనితీరు పారదర్శకంగా, అందరికీ అందుబాటులో ఉండేలా పని చేయాలని సూచించారు. సమాజం ఎదగాలంటే పెద్దలుయువత కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రఫీ, బాపట్ల జిల్లా అధ్యక్షులు పఠాన్ అహ్మద్ భాష, నియోజకవర్గ అధ్యక్షులు బాజీఖాన్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సుభాని, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ముస్లిం సోదరసోదరీమణులు భారీగా పాల్గొన్నారు.

# బాపట్ల సిసిఎస్, అమృతలూరు పోలీసుల చాకచక్యం అంతర్రాష్ట్ర గ్యాంగ్ అరెస్ట్


**బాపట్ల నవంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో గత కొంత కాలంగా పెరుగుతున్న ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పెట్టుకున్న వేటకు తెరదించి, అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ కేసు పురోగతిని వివరించారు. ముద్దాయిల నుండి రూ. 16.5 లక్షల విలువైన 22 బైకులను స్వాధీనం చేశారు. అమృతలూరులో నమోదైన బైక్ దొంగతనం కేసును ఆధారంగా తీసుకొని సిసిఎస్ డీఎస్పీ జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, సాంకేతిక ఆధారాలను విశ్లేషించగా వినుకొండపాదిలి హైదరాబాద్ ప్రాంతాల్లో తిరుగుతున్న దొంగల గ్యాంగ్‌ను గుర్తించగలిగారు. చెడు అలవాట్లు, విలాసాల కోసం బైకులను దొంగిలించి వేరే జిల్లాల్లో అమ్మేస్తున్న వీరిని అరెస్ట్ చేసి, దొంగిలించిన వాహనాలను సీజ్ చేశారు. ముద్దాయిలుగా కొమ్మ వెంకట సాయి, సాయి కృష్ణ, సంపంగళి నాని, సయ్యద్ నాగూర్ వలి, బండి శివారెడ్డి, పందుల రమేష్ బాబులు ఉన్నారు. వీరిపై పలు జిల్లాల్లో పూర్వపు కేసులు కూడా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన సిసిఎస్, అమృతలూరు పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందిస్తూ కాష్ రివార్డులు అందజేశారు. సమావేశంలో రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు, సిసిఎస్ సిఐ ప్రేమయ్య, చుండూరు సిఐ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ద్విచక్ర వాహనాల దొంగతనం కేసులను సమర్ధవంతంగా చేదించి 6 గురు ముద్దాయిలను అరెస్ట్ చేసి 23 ద్విచక్ర వాహనాలను సీజ్ చెయ్యడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది ప్రశంస పత్రాలు అందుకున్న వారు 1. సిసిఎస్ డిఎస్పి పి జగదీష్ నాయక్ 2. సిసిఎస్ ఇన్స్పెక్టర్ ప్రేమయ్య 3. సిసిఎస్ ఎస్ఐ రవి ప్రకాష్ 4. సిసిఎస్ ఎస్ఐ రాంబాబు 5. సిసిఎస్ కానిస్టేబుల్ కోటేశ్వర రెడ్డి 6. సిసిఎస్ కానిస్టేబుల్ క్రిష్ణ 7. సిసిఎస్ కానిస్టేబుల్ సురేష్ 8. సిసిఎస్ కానిస్టేబుల్ దాసు 9. సిసిఎస్ కానిస్టేబుల్ చిరంజీవి 10. సిసిఎస్ హెూంగార్డ్ రవూఫ్ 11. అమర్తలూరు ఎస్సై కె రవితేజ 12. అమర్తలూరు ఏఎస్ఐ పి సత్యనారాయణమూర్తి 13. అమర్తలూరు కానిస్టేబుల్ పి అనిల్ కుమార్ 14. అమర్తలూరు హెూంగార్డు టి.రాజేష్ లను జిల్లా ఎస్పీ శ్రీ బి. ఉమా మహేశ్వర్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించి కాష్ రివార్డులను అందజేశారు.



# నేరాల నియంత్రణకే పోలీసు పల్లెనిద్ర

అర్బన్ ఎస్.ఐ సత్యనారాయణ

**బద్వేల్ నవంబర్ 26 (ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు బద్వేలు పోలీస్ స్టేషన్ పరిధిలోని మిద్దెల పాలెంలో ఎస్.ఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీ వాసులతో సమావేశం నిర్వహించి.. వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబర్ మోసాలకు గురవుతున్నారని, నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని కోరారు. అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది సైబరు నేరగాళ్ళు వాట్సాప్ కాల్స్ చేసి తమను డిజిటల్ అరెస్టు చేస్తున్నామని, ఇంటి నుండి బయటకు వెళ్ళ వద్దని, మాదక ద్రవ్యాల కేసులో ఇరుక్కున్నారని, ఆధార్ కార్డును దుర్వినియోగం చేసారని, మీ పిల్లలపై డ్రగ్స్ కేసు నమోదయ్యిందని, సిబిఐ లేదా ఎన్ఫోర్స్మెంట్ లేదా సిఐడి లేదా కోర్టు నుండి అధికారులుగా పరిచయం చేసుకొని, బెదిరింపులకు పాల్పడుతుంటారని, చివరకు సహాయం చేస్తున్నట్లుగా నమ్మబలికి, అమాయకుల నుండి డబ్బులను కొల్లగొడుతున్నారన్నారు. ఇటువంటి నేరగాళ్ళు చెప్పే మాయమాటలు నమ్మవద్దని, ఎవరైనా ఈ తరహాలో ఫోన్ కాల్ వస్తే సమాచారాన్ని డయల్ 112 లేదా 1930కు అందించాలన్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను గుర్తు చేశారు: డయల్ 100/112 (అత్యవసర సహాయం) చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ) గృహ హింస 181 మహిళ వేధింపులు 1091 సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930 సైబర్ మిత్ర, ఈ నెంబర్లను సంప్రదించాలని చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలన్నారు. చిన్నచిన్న విషయాలకు ఆవేశాలకు లోనుకాకుండా సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దెల పాలెం వాసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రెగ్యులర్ కార్యదర్శిని కేటాయించండి


**జీనపల్లెలో కుంటుపడుతున్న సచివాలయ పాలన.**




**శిరివెళ్ళ : ప్రజా జ్యోతి. నవంబర్ 27** –మండల పరిధిలోని జీనపల్లి గ్రామంలో ఉన్నటువంటి గ్రామ వార్డు సచివాలయానికి రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో గ్రామస్థాయిలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడుతున్నదని గ్రామస్తులు తెలియజేశారు. గ్రామంలోని పరిసరాల పరిశుభ్రతకు స్వచ్ఛంద్ర స్వర్ణాంధ్ర కార్యక్రమానికి ఇతర అభివృద్ధి పనులకు రెగ్యులర్ కార్యదర్శి లేకపోవడం పట్ల గ్రామంలో కొన్ని పనులు ప్రభుత్వ కార్యక్రమాలు గాని ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలు గానీ సకాలంలో పూర్తి కావడం లేదని గ్రామస్తులు తెలియజేశారు. గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచి, సమగ్ర సమాచారం సేకరించి, ప్రజాప్రతినిధులకు అందజేయడానికి, ప్రజలకూ, ప్రభుత్వానికీ వారధిగా ఒక ప్రభుత్వ ఉద్యోగి ఉండాల్సిన అవసరాన్నీ గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయితీకి ఒక గ్రామ పంచాయితీ కార్యదర్శి పదవిని కేటాయించింది. ఇది 2002-01-01 నుంచి అమలులోకి వచ్చింది అయితే ఇంతవరకు కొన్ని గ్రామపంచాయతీలకు రెగ్యులర్ కార్యదర్శిలు లేకపోవడం ఇన్చార్జిల వల్లనే విధులు నిర్వహించాల్సి రావడం జరుగుతున్నదని తద్వారా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలులో జాప్యం జరుగుతున్నట్లు గ్రామ ప్రజలు తెలియజేశారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రెగ్యులర్ కార్యదర్శి కేటాయించాలని జీనపల్లె గ్రామ ప్రజలు కోరారు.

## ల్యాండ్ సర్వే పనులను పరిశీలించిన

**తహసిల్దార్. విజయశ్రీ**



**శిరివెళ్ళ : ప్రజా జ్యోతి. నవంబర్ 27** – మండల పరిధిలోని పూలతోట కొట్టాల గ్రామ సమీపంలో గురువారం జరుగుతున్నటువంటి ల్యాండ్ సర్వే పనులను తహసిల్దార్ విజయశ్రీ పరిశీలించారు. 203/బి సర్వేనెంబర్ రస్తా వివాదంపై నంద్యాల జిల్లా ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు గురువారం వివాదాస్పద రస్తాను సర్వే కొలతలు వేశారు. మండల సర్వేయర్ చిన్న మల్లయ్య గ్రామ సర్వేయర్లు, వి ఆర్ ఓ లు, వీఆర్ఏలు, అర్జీదారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు పూలతోట కొట్టాలలో జరుగుతున్నటువంటి సర్వే పనులు ఆలస్యం కావడం వల్ల మరో గ్రామంలో జరుగుతున్న సర్వే పనులకు హాజరు కాలేకపోయినట్లు సమాచారం.

## ఎత్తిపోతల పథకం భూ సేకరణ త్వరితగతిన పూర్తి చేస్తాం:

**కలెక్టర్ వినోద్ కుమార్**




**బాపట్ల నవంబర్ 27 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం అమలు రైతులకు ప్రయోజనం చేకూర్చే కీలక అభివృద్ధి ప్రాజెక్టుగా నిలుస్తుందని, దీనికి అవసరమైన భూ సేకరణ తక్షణమే పూర్తికావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. భూ సేకరణ వ్యవహారంపై గురువారం కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతుల హక్కులు, ప్రయోజనాలు కాపాడడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. చట్టం ప్రకారం నష్టపరిహారం అందించేందుకు యంత్రాంగం సన్నద్ధంగా ఉందని చెప్పారు. ఈ పథకం కింద ఇంకా 340.23 ఎకరాల భూమి పెండింగ్‌లో ఉండడం వల్ల పనులు వాయిదాపడుతున్నాయని తెలిపారు.పమిడిపాడు గ్రామంలో 2011లో భూసేకరణ ప్రకటన జారీ చేసినప్పటికీ, 2013 సవరణ చట్టం ప్రకారం నష్టపరిహారం కోరుతూ రైతులు కోర్టును ఆశ్రయించడంతో ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. రైతుల అభిప్రాయాలు సేకరించి, వాటిని పరిగణనలోకి తీసుకుని న్యాయస్థానం ఆదేశాల ప్రకారం నివేదిక సమర్పించే పనిలో ఉన్నామని చెప్పారు. ఈ సమావేశంలో ఉప కలెక్టర్ విజయ జ్యోతికుమారి, పమిడిపాడు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంగనపల్లిలో అన్నదాత సుఖీభవ రైతన్న మీకోసం కార్యక్రమం



**బద్వేల్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల మండలం చల్లగిరిగల పంచాయతీ, మంగనపల్లి గ్రామంలో అన్నదాత సుఖీభవ, రైతన్న మీకోసం కార్యక్రమంలో టిడిపి ఇన్‌ఛార్జ్ రితేష్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి రైతులను కలుసుకొని నేరుగా వారితో మాట్లాడి, అన్నదాత సుఖీభవ నిధులు సకాలంలో జమయ్యాయా, ఏవైనా సాంకేతిక లేదా పరిపాలన సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. రైతుల సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రితేష్ రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా చూస్తోంది అని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రంలో మళ్లీ రైతులకి మంచి రోజులు వచ్చాయి, అని రితేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, పోరుమామిళ్ల మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్, మండల సొసైటీ అధ్యక్షుడు కల్లూరి కృష్ణారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కొండ రామకృష్ణారెడ్డి, భూపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, సెట్టెం ప్రతాప్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, చల్లగిరెగల ఆయకట్టు చైర్మన్ గురయ్య, స్థానిక నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.


## ధర్మవరంలో పీవీసీ పైపుల తయారీ ఇండస్ట్రీ ని ప్రారంభించిన

○ నరసాపురం పార్లమెంటరీ పరిశీలికులు మురళీ కృష్ణం రాజు




**కాకినాడ జిల్లా నవంబర్ 27( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం లో పాండురంగ పివిసి పైపుల తయారీ ఇండస్ట్రీ నీ ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణం రాజు ప్రారంభించారు. ధర్మవరం జాతీయ రహదారి సమీపంలో దాట్ల రంగరాజు నూతనంగా స్థాపించిన పాండురంగా పీవీసీ ఇండస్ట్రీ ప్రారంభోత్సవంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, భీమవరం ఎంపిపి పేరిచర్ల నరసింహరాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్న తరహా పరిశ్రమలు నిర్మాణం జరిగితే ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన పివిసి ఇండస్ట్రీ అభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దెందుకూరి రామకృష్ణ రాజు,దాట్ల వంశీ రాజు,దాట్ల రోహిత్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గా మొయ్యటి నారాయణ



**కాకినాడ జిల్లా నవంబర్ 27 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గా మొయ్యటి నారాయణ నియామక అయ్యారు. ఈ మేరకు నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడు లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు అలీ మేది, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం సూర్య ప్రకాష్ రావు చేతుల మీదుగా నారాయణ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసే దిశగా పనిచేయాలని సూచించారు. యువతను పార్టీ పట్ల ఆకర్షించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నియమకమైన నారాయణ ను పిసిసి మెంబర్ ధర్నాలకోట శ్రీను, మండల అధ్యక్షుడు కొప్పన కోటేశ్వరరావు, ఓ బి సి జిల్లా అధ్యక్షుడు కొల్లు వీర గణేష్, నాగం బుల్లి వెంకన్న దొర, భీమరాజులు తదితరులు అభినందనలు తెలియజేశారు

## ముద్రగడ గిరిబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రత్తిపాడు మండల వైసీపీ నాయకులు




**కాకినాడ జిల్లా నవంబర్ 27 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ )** ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబుని కిర్లంపూడిలో ఆయన నివాసంలో ప్రత్తిపాడు మండల వైసీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ముద్రగడ గిరిబాబుని కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు రామిశెట్టి నాని,ఎంపీపీ గోళ్ళ కాంతి సుధాకర్, జడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి ,వైస్ ఎంపీపీ ఏనుగు శ్రీనివాస్,ఎంపీటీసీలు దాడిశెట్టి చక్రధర్,పిల్లా చిన్నా, తట్టవర్తి రామన్నదొర, ఉమ్మిడి తాతీలు,అమరాది కాశీ,మొల్లి వీరబాబు, సీంద్రిపు భాస్కరరావు, పినిశెట్టి ప్రకాష్,మేడసాని సింహాద్రి,జువ్వల సుజాత బాబులు, నాయకులు జల్లిగంపల ప్రభాకరరావు,గొల్లపల్లి దొరబాబు, దాడిశెట్టి నూకాపతి,రామిశెట్టి దొరబాబు, సారిపల్లి గంగరాజు ఉన్నారు.ఈ సందర్భంగా వారు ముద్రగడ గిరిబాబుతో తాజా రాజకీయ పరిస్థితులపై పలు విషయాలు చర్చించారు.

## రిలయన్స్ ఫౌండేషన్ సహకారంతో రైతులకు శిక్షణ




**దువ్వూరు, నవంబర్ 27 ( ప్రజా జ్యోతి )** రీలయన్స్ ఫౌండేషన్ సహకారంతో పొలాలలో వరి పంట ఉత్పత్తి సాంకేతికాలు రైతులకు శిక్షణ కార్యక్రమం డా.ఎన్.కృష్ణ ప్రియ ఆధ్వర్యంలో గురువారం దువ్వూరు మండలం పరిధిలోని సంగటితిమ్మాయ పల్లె గ్రామంలోని రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పప్పుదినుసుల పంటల్లో జిగురు అట్టలు వినియోగం పై సమూహ చర్చను కూడా చేపట్టారు. ఈ శిక్షణ కార్యక్రమంలో చురుకుగా గ్రామంలోని రైతులు పాల్గొని నూతన సాంకేతికాలపై అవగాహన పొందారు. అలాగే యస్ సి ఎస్ పి ప్రాజెక్ట్ లో భాగంగా రైతులకు వైయల్ఎమ్ -146 నువ్వుల విత్తనాలను పంపిణీ చేశారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లపై నిఘా ఉంచాలి

**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** – కడప జిల్లా ఎస్పీ అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలి. మహిళా భద్రత, గంజాయి, డ్రగ్స్ నిర్మూలన, రోడ్డు భద్రతకు అత్యధిక ప్రాధాన్యత కడప పోలీస్ సబ్–డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారు దిశా నిర్దేశం త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రౌడీ షీటర్లు, ట్రబుల్ మంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కడప సబ్ – డివిజన్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ గ్రామ సభలు, పల్లె నిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. సివిల్ తగాదా క్రిమినల్ కేసుగా మారే అవసమున్న సందర్భంలో చట్ట బద్దమైన ప్రక్రియను అవలంబించాలని, సంబంధిత అధికారుల సమన్వయంతో సమస్యను పరిరక్షించుకునేలా చూసి శాంతి భద్రతల ను పరిరక్షించాలని సూచించారు. భూ వివాదాలు, ఆర్థిక పరమైన అంశాల వలన క్రిమినల్ కేసులు నమోదైన ఎడల వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల మరియు లీగల్ ప్రొసీజర్ మేరకు కేసు విచారణ త్వరితగతిన నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. 'శక్తి' టీముల పనితీరు మెరుగు పరచాలన్నారు. 'శక్తి' టీముల డే బీట్స్ పర్యవేక్షిస్తూ స్కూళ్ళు, కాలేజీలు, ఆఫీస్ లు, వ్యాపార సముదాయాల వద్ద, రద్దీ ప్రాంతాలలో తప్పనిసరిగా పోలీస్ సిబ్బంది బీట్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. స్కూళ్ళు, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల కలిగే మహిళలు, బాలికల వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురయ్యే ప్రాంతాలలో మ్యాపింగ్ చేయించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బీట్లు నిర్వహించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా రిసెప్షనిస్ట్ ల ద్వారా మహిళల సమస్యలపై వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బి.ఎన్.ఎస్, బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాల మేరకు కేసులు విచారణ చేయాలన్నారు. దొంగతనాల నేర చరిత్ర కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని, వివిధ రకాలైన, వివిధ ప్రాంతాలలో జరిగే దొంగతనాలను మ్యాపింగ్ చేసి సదరు ప్రాంతాలలో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, దాడులు ఉధృతం చేయాలని ఆదేశించారు. ఏ.పి పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ మేరకు షాపులు, లాడ్జిలు, హొటళ్లు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్ మెంట్లు తదితర జన సమ్మర్థమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా సి.సి కెమెరాలు అమర్చుకుని, వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాన్ని గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ సుపీడింగ్ లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల రికార్డులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.



# ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ తీరు సరికాదు

**-యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు విమర్శ.**

**బద్వేల్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి న్యూస్)** ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు విమర్శించారు. గురువారం సాయంత్రం ప్రొద్దుటూరులోని స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ పాఠశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలనిచ్చిందని, ఆ హామీలు నిజమని నమ్మి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పూర్తిగా విస్మరిస్తున్నదని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించిందని, ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను చెల్లించకుండా వేధింపులకు గురిచేసిందని, రివర్స్ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగులను దగా చేసిందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఫ్రెండ్లీ ప్రభుత్వం అని పేర్కొంటూనే గత వైసిపి ప్రభుత్వ బాటలోనే కూటమి ప్రభుత్వం సైతం నడుస్తున్నదని ఆరోపించారు. 12వ పిఆర్సీ గడువు ముగిసి రెండేళ్లు దాటినా కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామన్న హామీని కూటమి పెద్దలు మరిచినట్లున్నారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు నాలుగు డిఏలు చెల్లించాల్సి ఉండగా కేవలం ఒక డిఏ చెల్లింపుతో సరిపెట్టడం తగదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. తాము అధికారంలోకి వస్తే ఆరు మాసాలలోగా బకాయిలన్నింటినీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని వారు నిలదీశారు. సంక్షేమ పథకాలన్నీ సజావుగా అమలు చేస్తున్నామని ప్రకటించుకుంటున్న కూటమి ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో బీద అరుపులు అరవడం తగదన్నారు. ఉద్యోగులకు మూడేళ్లుగా సరెండర్ లీవ్ చెల్లింపులు లేవన్నారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేస్తామని పదేపదే ప్రకటనలు చేస్తూ, మరోపక్క ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేయడం తగదన్నారు. ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయడమంటే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను అందకుండా చేయడమేనన్నారు. సుప్రీంకోర్టు తీర్పు పై రివ్యూ పిటిషన్ దాఖలు చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష ను రద్దు చేయించేందుకు కృషి చేస్తామన్న ప్రభుత్వం ఆ వైపుగా కృషి చేయకపోవడం సరికాదన్నారు. 25 ఏళ్ల పైబడి బోధనలో అనుభవం ఉన్న ఉపాధ్యాయులను ఇప్పుడు టెట్ పరీక్ష రాయమనటం సహేతుకంగా లేదన్నారు. ఉపాధ్యాయుల్లో నెలకొని ఉన్న ఆందోళనను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని, అవసరమైతే విద్యాహక్కు చట్టాన్ని పార్లమెంటులో సవరించేందుకు కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడకపోతే ఉపాధ్యాయులను కూడగట్టి పోరాటాలకు సన్నద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిరవీంద్రుడు, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు గంగాధర్, ప్రొద్దుటూరు రూరల్ అధ్యక్షుడు ఎస్.ఫయాజుద్దీన్ పాల్గొన్నారు.




# కడప జిల్లా ముఖ్య నాయకుల సమావేశం..

**సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్**
**ఘన స్వాగతం పలికిన కడప జిల్లా నాయకులు**
**భవిష్యత్తు కార్యాచరణపై నాయకులకు దిశా నిర్దేశం చేసిన రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్**
**మాదిగల అభివృద్దే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచన**

**రాయచోటి నవంబర్ 27 ప్రజా జ్యోతి** కడప పట్టణంలో మాదిగ దళ పోరాట సమితికడప జిల్లా అధ్యక్షులు వీరపు శేఖర్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.కడప జిల్లా వ్యాప్తంగా పులివెందుల, వేంపల్లి, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు, బద్వేల్, కమలాపురం నియోజకవర్గాల వ్యాప్తంగా ఉన్న మాదిగ దళ పోరాట సమితి ముఖ్య నాయకులు ఈ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ గారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పెద్దపల్లి శేఖర్ మాట్లాడుతూ కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న మన మాదిగ దళ పోరాట సమితి నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి మన జాతీ బిడ్డలైన మాదిగలకు అండదండగా ఉంటూ వారికి ఏ సమస్య వచ్చినా వేనువెంటనే స్పందిస్తూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రజా సంఘాల కంటే భిన్నంగా మనం మన జాతి బిడ్డలైన మాదిగల అభివృద్దే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఎక్కడ మాదిగలకు అన్యాయం జరిగినా అక్కడ మన మాదిగ దళ పోరాట సమితి నాయకులైన మీరు వారికి తోడుగా ఉండి ఒక బలమైన శక్తి అయిన మాదిగ దళ పోరాట సమితి మీ వెన్నంటే ఉంటుందని మన మాదిగ జాతి బిడ్డలకు భరోసా కల్పించాలని అదేవిదంగా మాదిగ దళ పోరాట సమితి భవిష్యత్తు కార్యాచరణపై మాదిగ దళ పోరాట సమితి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న జమ్మలమడుగు చెందిన అన్నపురెడ్డి రాణి గారిని రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలిగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రమణ, రాష్ట్ర యువజన అధ్యక్షులు పెద్దపల్లి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎద్దులపల్లి చెన్నకేశవులు, కడప జిల్లా అధ్యక్షులు వీరపు శేఖర్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు దొడ్డి సురేష్, లీగల్ సెల్ విశ్వనాధ్, పరుశురాం, చంటి, చాపడి అశోక్, లింగాల మూర్తి, పెద్ద బాబు, కుళ్లాయప్ప, భాను,జమ్మలమడుగు యువజన అధ్యక్షులు రఘు, వంగిపురం రమణయ్య, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఎస్టిపి ప్లాంట్ వద్దు

**మేడ్చల్ :** ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేసే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని అది రాజ్యాంగం కల్పించిన హక్కు అని ఉప్పల్ హిల్స్ ప్రాంతంలో నిర్మించాలని ఆలోచిస్తున్నటువంటి ఎస్టిపి ప్లాంట్ స్థల ఎంపికలోనే అక్రమం జరిగిందని మాజీ ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కుర్మానగర్లో ఎస్ టి పి ప్లాంట్ నిర్మించవద్దని కాలనీవాసులతో ఆయన ర్యాలీ నిర్వహించారు. నిర్మిస్తున్న ప్లాంట్ వద్దకు వెళ్లే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అనంతరం ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ అమృత్ పథకం కింద మురికి నీరును శుద్ధి చేయాలని, చెరువు నీటిని కూడా శుద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వం యొక్క నిధులతో కొన్ని వందల కోట్లను హైదరాబాద్కు ఇవ్వడం జరిగింది. ఆ పథకంలో భాగంగా నల్లచెరువు క్రింద ఒక ఎస్ టి పి ఉంది. దానికి కెపాసిటీని పెంచే అవకాశం ఉన్నప్పటికీ సంబంధం లేనటువంటి మరొక ఎస్టిపిని నిర్మించి కురుమా నగర్ , ఉప్పల్ హిల్స్, లక్ష్మీ నగర్ ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నట్లుగా భావిస్తూ, మరొక ఎస్ టి పి ప్లాంట్ ను తీసుకువచ్చి ఇక్కడ నిర్మించడం అంటే ఇది ఒక సాంకేతిక పరమైన తప్పిదమని అన్నారు. నేను ఒక ఇంజనీర్గా ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగింది. ఎక్కడైనా ఏ రాష్ట్రంలో అయినా సరే చెరువుల, కాలువల పైన ఎస్టిపిల నిర్మాణం జరుగుతుంది. ఆ చెరువు ,కాలువలో పారే నీటి నీ శుద్ధి చేసి పంపడమే ఈ ఎస్ టి పి ల పని అన్నారు. శాంతియుతంగా కొనసాగుతున్న ధర్నా, మా అభిప్రాయాన్ని తెలియజేసే నిరసన దీనికి అందరూ సహకరించాలి.

## భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం

**హైదరాబాద్ :** భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్మెంట్ కొన్నది ఎందుకు. భద్రాద్రి ప్రాజెక్టు అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది? భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టని అన్నారు. నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి అయన నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు.

## 5 ఏళ్లలో 100 కోట్లు

**హైదరాబాద్ :** తెలుగు స్టేట్స్‌లో వన్ వీక్ నుంచి టాప్ ట్రెండింగ్‌లో ఐబొమ్మ టాపిక్ నడుస్తోందీ.అరెస్ట్ అవడం, పైరసీ వెబ్‌సైట్‌ను క్లోజ్ చేయడం.. ఇదంతా ఒక వెర్షన్ మాత్రమే. మరో వెర్షన్‌పై పెద్ద డిస్కషనే జరుగుతోందిప్పుడు. ఇటు సినీ ప్రేక్షకులతోపాటు అటు సాధారణ ప్రజలూ తనవైపు చూసేలా చేసిన ఈ ఐబొమ్మ రవి హీరోనా? విలనా? అనే చర్చ విస్తృతంగా జరుగుతోంది. ఐబొమ్మ రవిది మొదటి నుంచి క్రిమినల్ మెంటాలిటీ అని పోలీసులు తేల్చారు. పెళ్లికి ముందు నుంచే అనేక క్రిమినల్ చర్యలకు పాల్పడ్డట్టు గుర్తించారు. అమీర్‌పేట్‌లో ఉంటూ ప్రహ్లాద్ అనే తన స్నేహితుడి గుర్తింపు కార్డులను తీసుకొని అనేక నేరాలు చేసినట్లు గుర్తించారు. పెళ్లయిన తర్వాత కూడా రవి తన తీరు మార్చుకోలేదు.

## ఎడిటర్ గారి సూచనల మేరకు పెట్టటం జరుగుతుంది.

ఆల్ రిపోర్టర్స్ గమనించగలరు వార్త రాయటం లో మనకు మనం(నీకు నీవు) మెరుగు పరచుకోవాలి. 1, కాఫీ పేస్టు,ఫార్వార్డ్ వార్తల్లో మార్పులు చేర్పులు చేయాలి.ఎలా ఉంటే అలా గ్రూప్ లో పెట్టవద్దు. 2,వార్త పెట్టే ముందు ఒకటికి రెండుసార్లు చదువుకొని తప్పులు లేకుండా చూడాలి. 3,వార్తలో 'శ్రీ, గారు, గారిని, సార్, మేడం, అనే పదాలు వాడకూడదు. 4, వార్తలో పదాలు పదాలకు మధ్య స్పేస్ సరిచేసుకోవాలి. ఫుల్ స్టాఫ్, కామా,కోలాన్, ప్రశ్నర్థకం వంటి గుర్తులు తప్పనిసరిగా ఉపయోగించాలి. 5, వార్త పెట్టే ముందు సింబల్ పెట్టాలి. ఆ తరువాత వార్త పెట్టాలి.తరువాత ఫోటో పెట్టి పెట్టాలి.అప్పుడు ఆ రిపోర్టర్ వార్త పూర్తీ అయినట్టు. 6, వార్త పెట్టే ముందు సింబల్ పెడితే పెట్టే వరకు మిగతా రిపోర్టర్ ఆగాలి. 7, వార్త పెట్టే ముందు హెడ్డింగ్ ముందు పెట్టాలి.ఆ తరువాత సబ్ హెడ్డింగ్ 1లేదా 2 పెట్టాలి. అదికూడా వార్తలో గ్రావిటీ బట్టి పెట్టాలి.8, వార్త ఈ విధంగా ఉండాలి. ఉదాహరణకు : కడప,ప్రజా జ్యోతి,నవంబర్ 28 : ఇక్కడ నుంచి వార్త రావాలి.బద్వేల్,ప్రజా జ్యోతి,నవంబర్ 28 : ఇక్కడ నుంచి వార్త రావాలి కుక్కునూరు,ప్రజా జ్యోతి,నవంబర్ 28 : ఇక్కడ నుంచి వార్త రావాలి. 9, హెడ్డింగ్ సింగిల్ లైన్ లో ఉండాలి. 2,3 లైన్ల ఉంటే వార్తకు గ్రావిటీ తగ్గుతుంది.అలాగే సబ్ హెడ్డింగ్స్ కూడా. 10, వార్త ఎంత ఉంటే అంత పెట్టకుండా దానిలోనే ముఖ్యమైన అంశాలు తీసుకొని పెట్టాలి.ప్రెస్ నోట్స్ ఎంతైనా రాస్తారు.వాళ్ళు ఇచ్చింది ఇచ్చినట్టే పెట్టకూడదు. వార్త ఎంత చక్కగా ఉంటే మన పేపర్ కు అంత పేరుతో వస్తుంది.నోట్ : రిపోర్టర్ ఎప్పటికప్పుడు నూతన విద్యార్థి వలే ఉండాలి.

## పోలీస్ శాఖ తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఎస్.పి

**జిల్లా పోలీస్ సిబ్బందికి అత్యాధునిక పరికరాలతో ఉచిత వైద్య పరీక్షలు అందించిన చిరంజీవి హాస్పిటల్స్ నిర్వాహకులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్**



**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** హైదరాబాద్ నగరానికి చెందిన చిరంజీవి హాస్పిటల్స్ కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు తమ వంతు సామాజిక బాధ్యతగా పోలీస్ సిబ్బంది కి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ నిర్వాహకులు, వైద్యులను జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానించారు. డా.కె.సంజీవ రావు(జనరల్, వెరికోస్ సర్జన్), డా. శిల్ప పొన్నాడ( డెర్మటాలజి), డా.కె.కృష్ణవంశీ(ఆర్థో), డా.జి.జయశ్రీ(జనరల్ సర్జన్) లను సన్మానించి జ్ఞాపికలను అందచేశారు. అత్యాధునిక వైద్య పరీక్షల పరికరాలతో ఉచితంగా పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన మందులను పంపిణీ చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఏ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, కడప సబ్ డివిజన్ లోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## కడపలో ఘనంగా "మెడి ఫెస్ట్ - 2కె25"... హాజరైన శ్రీనివాసరెడ్డి




**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ఈరోజు కడప నగరంలోని రాజా రాణి మహల్‌లో ముక్తియార్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన "మెడి ఫెస్ట్ – 225" వేడుకల్లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉత్సాహపరుస్తూ, వారి ఉజ్వల భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలియజేశారు. చదువుతో పాటు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని, నూతనోత్సాహాన్ని ఇచ్చేలా ఇలాంటి సాంస్కృతిక వేడుకలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినంది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, ముక్తియర్ విద్యాసంస్థల అధినేత ముక్తియర్, కడప నగర అధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్, కడప నగర ప్రధాన కార్యదర్శి సుబ్బారెడ్డి, రాష్ట్ర రాష్ట్ర వెల్ఫేర్ డైరెక్టర్ లేబర్ వెల్ఫేర్ డైరెక్టర్ లోమడ చంద్ర మోహన్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వై.వి స్ట్రీట్ లో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించిన వన్ టౌన్ సి.ఐ చిన్న పెద్దయ్య, సిబ్బంది



**నవంబర్ 27 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు కడప వన్ టౌన్ పరిధిలోని వై.వి స్ట్రీట్ లో సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. రోడ్డును ఆక్రమించిన దుకాణదారులు, తోపుడు బండ్ల వారికి పలు సూచనలు చేసి వై.వి స్ట్రీట్ కు వచ్చే ప్రజలకు ట్రాఫిక్ అడ్డంకులు లేకుండా సాఫీగా సాగేందుకు చర్యలు చేపట్టారు. రోడ్డుపై అడ్డదిడ్డంగా పార్కింగ్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య షాపుల నిర్వాహకులను హెచ్చరించారు. నిర్ణీత ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేసుకునేలా వినియోగదారులకు తెలియచేయాలని సి.ఐ షాపుల నిర్వాహకులకు సూచించారు.

# రజినీకాంత్‌తో వన్స్‌మోర్.. జైలర్ 2లో మరో స్టార్ యాక్టర్!



తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ జైలర్ 2 కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్‌కుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. సీక్వెల్‌లో శివరాజ్‌కుమార్, మోహన్ లాల్ పాత్రలు రిపీట్ కానున్నాయని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. తాజాగా మరో క్రేజీ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సారి మరో స్టార్ యాక్టర్ తలైవా టీంతో జాయిన్ కాబోతున్నాడట. ఇంతకీ అతడెవరనే కదా మీ డౌటు. తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న మక్కళ్ సెల్వన్ విజయ్ సేతుపతి. జైలర్ 2 ప్రస్తుతం గోవాలో షూటింగ్ జరుపుకుంటుండగా.. ఈ షెడ్యూల్‌లో విజయ్ సేతుపతిపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారట. తలైవా, విజయ్ సేతుపతి ఇప్పటికే పేటా సినిమాలో నటించారని తెలిసిందే. ఈ క్రేజీ కాంబో మరోసారి రిపీట్ అవు తుందన్న వార్తలపై అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. జైలర్ 2పై అంచనాలు మాత్రం మరింత పెరిగిపోతున్నాయి. జైలర్ 2ను 2026 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని ఇప్పటికే రజినీకాంత్ క్లారిటీ ఇచ్చాడని తెలిసిందే. సీక్వెల్‌లో బాలీవుడ్ భామ విద్యాబాలన్‌తోపాటు కోలీవుడ యాక్టర్ సంతానం కీలక పాత్రల్లో నటిస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. మరి రాబోయే రోజుల్లో ఈ స్టార్ యాక్టర్లపై అఫీషియల్ అప్‌డేట్ ఏమైనా ఇస్తారేమో చూడాలి. జైలర్ ఫస్ట్ పార్టులో రమ్యకృష్ణ, వినాయకన్, వసంత్ రవి, మోహన్ లాల్, శివరాజ్ కుమార్, తమన్నా కీలక పాత్రల్లో నటించారని తెలిసిందే.





# అనుపమ పరమేశ్వరన్ 'లాక్‌డౌన్' ట్రైలర్ విడుదల

మలయాళీ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో నటించిన ఎమోషనల్ సర్వైవల్ థ్రిల్లర్ 'లాక్‌డౌన్'. ఈ సినిమాకు ఏ. ఆర్. జీవా దర్శకత్వం వహించగా.. లైకా ప్రొడక్షన్ నిర్మిస్తుంది. ఇప్పటికే అంతర్జాతీయ చలన చిత్రోత్సవం లో ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం తాజాగా థియేటర్‌లలో విడుదల కాబోతుంది. తాజాగా ఈ సినిమాను డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే కరోనా మహామ్మారి వలన ఇండియాలో లాక్‌డౌన్ పడిన అనంతరం జరిగిన పరిస్థితులు ఏంటి అనేది ఈ సినిమా కథ అని తెలుస్తుంది. అనుపమ పరమేశ్వరన్ ఇందులో 'అనిత' అనే పాత్రను పోషిస్తోంది.

# యూట్యూబ్‌లో దూసుకెళ్తున్న 'బిగ్‌బాస్' ఫేం నిఖిల్ పాట

యూట్యూబ్‌లో ప్రస్తుతం ప్రైవేట్ సాంగ్స్ హవా నడుస్తోంది. ఈ క్రమంలో ఓ మెలోడీ గీతాన్ని వదిలి అందరి దృష్టిని ఆకర్షించారు. 'తేనెల వానలా' అంటూ సాగే తెలుగు రొమాంటిక్ మెలోడీ గీతాన్ని నవంబర్ 20న వదిలారు. ప్రాచి, నిఖిల్ కలిసి ఈ మెలోడీ గీతాన్ని వీక్షకులకు నచ్చేలా, మెచ్చేలా మలిచారు. ఈ పాట విజువల్‌గా అద్భుతంగా ఉండటమే కాకుండా వినసొంపుగానూ ఉండి శ్రోతల్ని మెప్పిస్తోంది. కార్వార్, గోవాలోని అద్భుతమైన ప్రకృతి అందాల నడుమ, జలపాతాలు, పచ్చని తీరప్రాంతాల్లోని విజువల్స్‌ను చూపిస్తూ కట్టి పడేశారు. ఈ పాటలో ప్రాచి తెహ్లాన్ ఎంతో అందంగా కనిపించారు. నిఖిల్ లుక్స్, డ్యాన్స్, స్క్రీన్ ప్రజెన్స్‌తో పాటకు మరింత స్పెషల్ అట్రాక్షన్ తీసుకు వచ్చినట్టు అయింది. 'తేనెల వానలా' పాటను జీ మ్యూజిక్ నిర్మించింది. ఆ సంస్థ యూట్యూబ్ ఛానెల్‌లోనే ఈ పాట ప్రసారం అవుతోంది. వీహ అద్భుతమైన గానం, హృదయాన్ని హత్తుకునేలా చరణ్ అర్జున్ ఇచ్చి బాణీ, సాహిత్యం ఈ పాటను అందరికీ మరింత చేరువ చేసింది. ప్రస్తుతం ఈ పాట యూట్యూబ్‌లో టాప్ ప్లేస్‌లో ట్రెండ్ అవుతోంది.

# టాక్ ఆఫ్ ది టౌన్‌గా సూర్య కరుప్పు పోస్ట్ థియాట్రికల్ రైట్స్



కోలీవుడ్ స్టార్ సూర్య బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి కరుప్పు పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఊరమాస్ బీట్‌తో సాగుతున్న కరుప్పు ఫస్ట్ సింగిల్ నెట్టింట హల్ చల్ చేస్తుంది. ఈ చిత్రాన్ని 2023 జనవరి 23న విడుదల చేయాలని ఫిక్స్ చేసినట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. తాజాగా ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతోంది. కరుప్పు పోస్ట్ థియాట్రికల్ రైట్స్ భారీ మొత్తానికి అమ్ముడుపోయినట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. తాజా టాక్ ప్రకారం డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకోగా.. శాటిలైట్ రైట్స్‌ను జీ తమిళ్ ఛానల్ రికార్డ్ ధరకు కొనుగోలు చేసిందని ఇన్‌సైడ్ టాక్. దీనిపై మేకర్స్ నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. మొత్తానికి ఇంకా విడుదల తేదీ ఫైనల్ కాకముందే పోస్ట్ థియాట్రికల్ రైట్స్ విషయంలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుంది. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. చాలా కాలం తర్వాత సూర్య, త్రిష కాంబోలో వస్తున్న సినిమా కావడంతో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్‌పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్ ఆర్ ప్రకాశ్ బాబు, ఎస్‌ఆర్ బాబు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సాయి అభ్యాంకర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# లైగర్ సెంటిమెంట్ రిపీట్ అవుతుందా ఏంటీ..? విజయ్ దేవరకొండ, మమ్మీ యాక్టర్ కాంబోపై అభిమానులు



లైగర్ సినిమా బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫ్లాప్ టాక్ తెచ్చుకోవడంతో విజయ్ దేవర కొండ అభిమానులు తీవ్ర నిరాశలో మునిగిపోయారని తెలిసిందే. అయితే ఆ తర్వాత స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన కింగ్‌డమ్ మూవీ కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయింది. దీంతో విజయ్ దేవరకొండ ఇక తన ఆశలన్నీ రాహల్ సంకీర్త్యన్ డైరెక్షన్‌లో నటిస్తోన్న విది14పైనే పెట్టుకున్నాడు. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రంలో ది మమ్మీ, ది మమ్మీ రిటర్న్స్ లాంటి సినిమాల్లో ఐకానిక్ రోల్స్‌తో ఆకట్టుకున్న సౌతాఫ్రికన్ నటుడు అర్నాల్డ్ వొస్లో కీలక పాత్రలో కనిపించబోతున్నాడని ఇప్పటికే వార్తలు కూడా నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే విజయ్ దేవరకొండ- అర్నాల్డ్ వొస్లో కాంబినేషన్‌పై నెట్టింట మిక్స్‌డ్ రియాక్షన్స్ వస్తున్నాయి. కొంతమంది అభిమానులు ఈ విషయంపై అసంతృప్తితో ఉన్నారన్న టాక్ జోరుగా నడుస్తోంది. ఇంతకీ దీనిక్కారణమేంటనే కదా మీ డౌటు. గతంలో లైగర్ సినిమాలో బాక్సింగ్ లెజెండ్, యాక్టర్ మైక్ టైసన్‌ను తీసుకోగా.. ఈ సినిమా భారీ అంచనాల మధ్య విడుదలైనప్పటికీ బాక్సాఫీస్ వద్ద ఊహించని డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. ఇప్పుడిక మరో పాపులర్ యాక్టర్ అర్నాల్డ్ వోస్లోను విది14లో తీసుకుంటుండటంతో మళ్లీ లైగర్ సెంటిమెంటే రిపీట్ అవుతుందా..? ఏంటీ అని ఆందోళనలో ఉన్నారు ఫ్యాన్స్. ఇప్పటికే వరుస ఫ్లాపులను ఖాతాలో వేసుకున్న విజయ్ దేవరకొండకు మరి రాహుల్ సంకీర్త్యన్ తీసుకున్న నిర్ణయం ఎంతవరకు కలిసొస్తుందనేది చూడాలి. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో వస్తోన్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే ఇతిహాసాలు రాయలేదు.. అవి హీరోల రక్తంలో ఇమిడిపోయాయి.. అంటూ రిలీజ్ చేసిన ప్రీ లుక్ ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది.

# సైక్ సిద్దార్థ.. బ్రేకప్ సాంగ్ రిలీజ్



టాలీవుడ్ నటుడు, నందు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ సైక్ సిద్దార్థ పేరుకు తగ్గట్లే సినిమాలో బూతులకు కొదవే లేదు. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ యామిని భాస్కర్ హీరోయిన్. ఇటీవల రిలీజైన టీజర్ మొత్తం బూతులతోనే నిండిపోయింది. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేశారు. బ్లూ ఎల్లో కలిపితే రెడ్ అవుతాది అంటూ సాగే ఈ పాట వెరైటీగా ఆకట్టుకుంటోంది. సిగరెట్స్ లంగ్స్‌కు అస్సలు మంచిది కాదు.. అయినా అందరూ ఇంటర్వెల్‌లో కాలుస్తారు. ఆల్కహాల్.. లివర్‌కు అస్సలు మంచిది కాదు. అయినా అందరూ బేబీ సినిమా చూసొచ్చి తాగుతారు. అట్లనే లవ్.. హార్ట్‌కు అస్సలు మంచిది కాదు. అయితే మీరందరు లవ్ చేసి(్రని తెలుసు.. నేను కూడా అట్లనే చేశిన.. కానీ, ఆమె నన్ను వదిలేసి వెళ్లిపోయిందిరా అంటూ ఏడుపందుకున్నాడు నందు. ఆ తర్వాత అసలు పాట మొదలైంది.

కలర్స్ సాంగ్

'బ్లూ, ఎల్లో కలిసినాయంటే గ్రీన్ ఒస్తాది.. రెడ్, ఎల్లో కలిసినాయంటే ఆరెంజ్ ఒస్తాది.. బ్లాక్.. నలుపాయే జిందగీ నువ్వెళ్లిపోతే చెలి' అంటూ పాట సాగింది. స్మరణ్ సాయి సంగీతం అందించిన ఈ పాటను జెస్సీ గిఫ్ట్ ఆలపించాడు. పాట వెరైటీగా భలే ఉందని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com